ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారం, డిసెంబర్ 21, 2001

11శా. స. VI స. వాల్యూం -- III నంబరు -- 3

శకసంవత్సరము - 1923, ఆగ్రాయణ -30

***FRIDAY, THE 21th DECEMBER, 2001***

**11 L.A. VI S. VOL-- III No. 3**
**30 - AGRAYAN , 1923 - S.E.**

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
PUBLIC GARDENS
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( ఆరవ సమావేశము : మూడవ రోజు )
## శుక్రవారము, డిసెంబర్ 21, 2001

**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
5. జీరో అవర్
6. అర్జీల సమర్పణ
7. సభా కార్యక్రమము
8. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
9. అనధికార తీర్మానము

ప్రభుత్వ ఆసుపత్రులలో పేదవారి నుండి వినియోగ చార్జీల వసూలుకు సంబంధించిన జీ.వో.ను ఉపసంహరించుట గురించి

10. ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల విషయములు

    1. రాష్ట్రంలో కొత్తగా మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు కల్పించిన సదుపాయముల గురించి
    2. గొర్రెలు, మేకలు, ఇతర పశువులకు మేపకం రుసుము ప్రవేశపెట్టుట గురించి

11. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

    1. రాష్ట్రంలో నీరు-మీరు కార్యక్రమం అమలును గురించి
    2. రాష్ట్రంలో విద్యార్థులకు సాంఘిక సంక్షేమ శాఖ స్కాలర్‌షిప్పుల చెల్లింపు గురించి

------

## సభా కార్య క్రమము

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ( గులాబీ పువ్వును సభలో చూపిస్తూ) పోలీసు వాళ్లు మొదటిసారిగా ఒక మంచి కార్యక్రమం చేపట్టి మమ్ములను చాలా సహృదయంతోటి రిసీవ్ చేసుకున్నారు. వారి అందరికి మేము హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ అందరిని ఇదే రకంగా రిసీవ్ చేసుకోవాలని చెప్పి కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్: ఆనంద పర్చారా,

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డిగారు ఆ రోజ్‌ను అసెంబ్లీలోకి తీసుకురావడానికి మీ పర్మిషన్ తీసుకున్నారా?

MADAM SPEAKER: No, I have not given permission.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, దీనికి పర్మిషన్ తీసుకోవాలా?

MADAM SPEAKER: Yes, you have to take permission from the Speaker. Today, I have received three Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhar Reddy and others regarding non implementation of reservations to S.C., S.T., B.C.'s and women in the Village Secretary posts in Village Secretariat to be set up from 1st January, 2002 in the State.

2. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding applicability of reservation quota to S.Cs, S.Ts and B.Cs besides providing opportunity to eligible village workers, village sevaks and anganvadi workers in the village secretary posts in the village secretariat to be set up from 1-1-2002 in the State and

3. Adjournment Motion given notice of by Sri K.Chandra Sekhar Rao regarding non implementation of reservations to S.C., S.T., B.Cs and women in the village secretary posts in village secretariat to be set up from 1st January, 2002 in the State have been disallowed.

మనం బిఎసిలో ఆల్‌రెడీ ఈ సబ్జెక్టు షార్టు డిస్‌కషన్‌కు పెట్టుకున్నాము. You can discuss.

శ్రీ కె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, ఇది చాలా సీరియస్ మాటర్ అండీ. ప్రభుత్వం ఒక ప్రక్కన దళిత ప్రజలకు, బలహీనవర్గాలకు గొప్ప చేశామని చెప్పుకుంటుంది. It is a matter of very serious concern.

మేడమ్ స్పీకర్: చంద్రశేఖరరావుగారు,

శ్రీ కె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, ఒకప్రక్కన ప్రచారం పెద్ద ఎత్తున చేసుకుంటుంది.

మేడమ్ స్పీకర్: ఆల్‌రెడీ ఈ సబ్జెక్టు షార్టు డిస్‌కషన్‌కు వున్నది.

శ్రీ కె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, దానిలో దళితులకు, బలహీనవర్గాలకు ప్రజలకు రిజర్వేషన్ లేకుండా చేయడం అనేది ప్రభుత్వంయొక్క ద్వందతన్నాన్ని బయట పెడుతావుంది. దళిత, బలహీనవర్గాలకు సంబందించి వాళ్ల హక్కులు కాలరాయబడుతున్నాయి అనే దానికి ఇంతకన్నా నిదర్శనం లేదు. దీనికి న్యాయం చేయవలసిన అవసరం వున్నది. ఈ సబ్జక్టు మీద చర్చించవలసిన అవసరం వున్నది. It is a matter of serious concern.

మేడమ్ స్పీకర్: అందుకనే షార్టు డిస్‌కషన్‌కు బిఎసిలో డిసైడ్ చేశాము.

శ్రీ కె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, డిస్‌కషన్‌కు ఎలౌ చేశారా?

మేడమ్ స్పీకర్: మనం బిఎసిలో అనుకున్నాము. షార్టు డిస్‌కషన్ చేస్తాము.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, దళితులకు ,బలహీన వర్గాలకు సంబంధించి విషయం .

మేడమ్ స్పీకర్: నరసింహయ్యగారు, దయచేసి వినండి, షార్టు డిస్‌కషన్‌కు ఎలౌ చేశాము ఎలాగు డిస్‌కషన్ చేస్తాము.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, నేను తమరిని కోరేది ఏమంటే డిస్‌కషన్‌కు బిఎసిలో నిర్ణయం చేసింది నిజం . కాని అమ్మా, దాంట్లో జరుగుతున్నటువంటి లోపం ఏమంటే దానికి సంబంధించినంతవరకు గ్రామీణ వ్యవస్థలో ఎస్.సి., ఎస్.టి., బిసి. రిజర్వేషన్‌తోటి సిస్టమ్ వెనుక కాబడ్డది. కాని దీంట్లో మాత్రం అదిలేదు. అందుకని ప్రభుత్వానికి ఒక స్పష్టమైన వైఖరి కావాలని మేము అనేది.

మేడమ్ స్పీకర్: షార్టు డిస్‌కషన్ చేయండి, షార్టు డిస్‌కషన్ నేను ఎలా చేస్తాను కదా, కూర్చొండి.

మేడమ్ స్పీకర్: క్వొశ్చన్ నెం . 3568

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, వారు (నరసింహయ్యగారిని ఉద్దేశించి)ఇంతకు ముందు చైర్‌ని సంబోధించేటప్పుడు తల్లీ అని చెప్పి అన్నారు అండీ. చైర్‌ని సంభోధించేటప్పుడు అమ్మా, తల్లీ అనేటటువంటి విషయంలో సర్కాస్మ్ దీంట్లో వచ్చినప్పుడు వుయి షుడ్ నాట్ ఎలౌ.

(అంతరాయం)

మీకు ఏమి పనివుందండీ (నరసింహయ్యగారిని ఉద్దేశించి) క్వొశ్చన్ అవర్ డిస్ట్రబ్ చేయడం తప్ప, బిజినెస్ అడ్వైజరీ కమిటీలో డిస్‌కషన్ చేసిన తరువాత, ఆ కాపీ నిన్న ఇక్కడ సప్లయి చేసిన తరువాత మళ్లీ అదే ఇస్యూపై ఈ రోజు తిరిగి అడ్జెర్నమెంటుమోషన్ తీసుకురావడంలో అర్ధం ఏమిటండీ. నేను అనేది పొలిటికల్‌గా టైము వేస్టు చేయడానికి సభయొక్క సమయాన్ని రోజు హరిస్తున్నారు. కాబట్టి నరసింహయ్యగారు గుర్తుంచుకోవాలి, వారు ఆ రకంగా సర్కాస్టిక్‌గా మట్లాడ వద్దు .

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ప్లీజ్ కూర్చొండి.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, నేను తమరి ద్వారా గౌరవ సభ్యులకు, సభకు ప్రజలందరికి మనవిచేసేది ఏమంటే నా రిక్వెస్టు నేను ఎప్పుడు కూడా సభా మర్యాదలను భంగం చేయాలనో, చైర్‌ను అవమానపర్చాలన్న ఉద్దేశ్యం నాకులేదు.

మేడమ్ స్పీకర్: ఓ.కె.

ఉ.8.40

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### వర్ణాంతర వివాహములను ప్రోత్సహించుటకు పథకములు

ప్ర. నం.11 (3568 )

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి, ఎస్. ఉదయభాను, ఆనం రామనారాయణరెడ్డి, కె. వెంకటరెడ్డి, జి. చిన్నారెడ్డి, కె. ప్రభాకరరెడ్డి . గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖామంత్రిగారూ దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలో కులాంతర వివాహాలను ప్రోత్సహించడానికి ఏవేని పథకాలు ఉన్నాయా?
ఆ) అయితే, అట్టి పథకాలకు నిధులను కేటాయిస్తున్నారా?

**సాంఘిక సంక్షేమ శాఖామంత్రి (శ్రీ జె.ఆర్. పుష్పరాజ్):**

అ) అవునండి. 11.10.1984 తేదీగల సాంఘిక సంక్షేమ (కె) శాఖ ఎం.ఎస్.నెం.149 జి.ఓ. ప్రకారం కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు రూ.10,000 మొత్తాన్ని ప్రోత్సాహకంగా మంజూరుచేయడమయినది.
ఆ) కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాల క్రింద 2001-02 సంవత్సరంలో రూ.31.35 లక్షల మొత్తాన్ని సమకూర్చడమైనది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, కులాంతర వివాహాలు సామాజిక అంటరానితనాన్ని, కులవివక్షతను పారద్రోలేందుకు చక్కటి అవకాశం కల్పించాయి. వీటిని అభివృద్ధి చేయాల్సింది పోనిచ్చి సరైన ప్రోత్సాహకం ఇవ్వటంలేదు. దాదాపు రెండు సంవత్సరాలనుండి ఒక్క నెల్లూరు జిల్లాలోనే ఈ కులాంతర వివాహాలు చేసుకున్నవారి అప్లికేషన్లు 500 నుండి 600 వరకు పెండింగ్‌లో ఉన్నాయి. రూ.10,000 కులాంతర వివాహాలు చేసుకున్నవారికి ఇస్తున్నామన్నారు. నాకు తెలిసినం తవరకు రూ.5000 ఇచ్చే మరొక స్కీమ్ కూడా ఉన్నది. కులాంతర వివాహం చేసుకున్నవారికి భూములు ఇస్తామని చెప్పారు, ఇళ్లు కట్టిస్తామన్నారు, household articles ఇస్తామన్నారు, ప్రభుత్వం ఇప్పుడు బ్యాన్ చేసిన ఉద్యోగాలు కూడా ఇస్తామన్నారు. అటువంటి సదుపాయాల్లో ఇప్పటివరకు ఒక్కటైనా కల్పించిన దాఖలాలు లేవు. ఆర్థిక అసమానతలు తొలగిపోవటం చాలా అవసరం. చాలా అవసరమైన దీనిని ఎందుకు ప్రభుత్వం పట్టించుకోవటంలేదో నాకు అర్థంకావటంలేదు. కులాంతర వివాహాల ద్వారా అంటరానితనం, ఆర్థిక అసమానతలు తొలగించే విషయంలో ప్రోత్సాహకాలను ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏ చర్యా తీసుకోకుండా ప్రకటనలకు మాత్రమే పరిమితమవ్వటం చాలా శోచనీయం. గతంలో అంబేద్కర్ జయంతి, జగ్‌జీవన్‌రామ్ జయంతి రోజులలో ఇటువంటి సామూహిక వివాహాలను చేయటం సాంప్రదాయంగా ఉండేది. ఈమధ్య కాలంలో అది కూడా లేకుండా పోయింది. జస్టిస్ పున్నయ్య కమిషన్ రిపోర్ట్ ఏమైనదో తెలియచెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. వారి రిపోర్ట్‌లో చేసిన సూచనలను అమలుచేస్తున్నారా? జన్మభూమి మాదిరిగా, మాతమ్మల వివాహాల మాదిరిగా దీనిని కూడా ప్రోత్సహించే కార్యక్రమాలేమైనా ప్రభుత్వంవద్ద ఉన్నాయా?

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: సమసమాజ స్థాపన దిశగా ఈనాడు సమాజంలో ఉన్నటువంటి కులవ్యవస్థను నిర్మూలించి సమాజంలో సోషల్ ఇంటిగ్రేషన్, సోషల్ రిఫామ్ తీసుకురావాలనే లక్ష్యంతో కులాంతర వివాహాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించటం జరుగుతోంది. నెల్లూరు జిల్లా విషయాన్నిగురించి వారు ప్రస్తావించారు. నెల్లూరు జిల్లాలో చాలామటుకు అన్ని అప్లికేషన్స్ క్లియర్ చేయటం జరిగింది. ఈరోజు అక్కడ ఇంకా 23 అప్లికేషన్స్ మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లు మాకు సమాచారం ఉన్నది. ఆ 23 అప్లికేషన్స్ కూడా తొందరలోనే క్లియర్‌చేస్తామని ఈ సభాముఖంగా తెలియచేస్తున్నాను. ఈ స్కీమ్ 1994-95 ఆర్థిక సంవత్సరంనుండి అమలులో ఉన్నది. ఆనాటినుండి ఈనాటివరకు కూడా ఇది నిర్విఘ్నంగా కొనసాగుతూనే ఉన్నది, ఎక్కడా కూడా నిలుపుదల చేయటం జరగలేదు. 1994-95లో 79 మందికి, 1995-96లో 124 మందికి, 1996-97లో 519 మందికి, 1997-98లో 775 మందికి, 1998-99లో 1360 మందికి, 1999-2000లో 375 మందికి, 2000-01లో 1800 మందికి, ఈ ఆర్థిక సంవత్సరంలో 692 మందికి ఈరోజువరకు వర్ణాంతర వివాహాల క్రింద జి.ఓ. ప్రకారం ఆర్థిక సహాయం చేయటం

జరిగింది. అక్కడక్కడ కొన్ని జిల్లాల్లో ఈనాటికీ కూడా కొన్ని అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమే. నెల్లూరు జిల్లాకు సంబంధించి 23 అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని తక్షణమే క్లియర్ చేయటం జరుగుతుంది.

గౌరవసభ్యులు ఇంకొక ప్రధానమైన అంశాన్ని ప్రస్తావించటం జరిగింది. వర్ణాంతర వివాహాలకు సంబంధించి జస్టిస్ పున్నయ్య కమిషన్ నివేదికలో ఏమైనా అంశాలు ఉన్నాయా అని అడిగారు. ఈ రాష్ట్రంలో అంటరానితనాన్ని నిర్మూలించి ఎస్.సి., ఎస్.టి.ల మీద జరుగుతున్న దౌర్జన్యాలను అరికట్టే దిశలో జస్టిస్ పున్నయ్య ఏకసభ్య కమిషన్‌ను ఈ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. వారు ఇచ్చిన 42 సిఫారసులను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదిస్తూ జి.ఓ. నంబరు.92 ద్వారా వివిధ శాఖలకు వాటియొక్క అమలు బాధ్యతను అప్పగించటం జరిగింది. "A provision of 1% reservation in educational institutions and public services for the children of inter-caste marriage on the basis of their population in order to welcome casteless society " అని వారి రిపోర్ట్‌లోని 325వ పేజీలో సూచించటం జరిగింది. ఈ విషయం సభ్యులకు తెలియంది కాదు. కులాంతర వివాహాలు చేసుకున్న పిల్లలకు, తల్లి లేదా తండ్రి షెడ్యూల్డ్ కులాలకు చెంది ఉంటే, షెడ్యూల్డ్ కులాలకు కేటాయించిన రిజర్వేషన్ వారికి కూడా వర్తిస్తుంది. దానికి అదనంగా జస్టిస్ పున్నయ్యగారు 1% రిజర్వేషన్‌ను సిఫారసు చేయటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని జి.ఎ.డి.కి పరిశీలనార్థం పంపటం జరిగింది. కాన్‌స్టిట్యూషనల్ ప్రొవిజన్స్, ఓవరాల్ రిజర్వేషన్ పాలసీ, లీగల్ ప్రాబ్లమ్స్ మొదలైనవన్నీ క్షుణ్ణంగా పరిశీలించమని దీనిని జి.ఎ.డి.కి పంపటం జరిగింది. ఈస్ట్ ''గోదావరి జిల్లాకు సంబంధించిన అవకతవకలు మాదృష్టికి వచ్చాయా'' అని గౌరవసభ్యులు అడిగారు. ''ఈనాడు'' పేపర్‌ద్వారా బోగస్ ఇంటర్‌కాస్ట్ మ్యారేజస్ చూపించి డబ్బులు తీసుకున్నట్లు మాకు తెలియగానే ఈస్ట్ గోదావరినుండి మేము రిపోర్ట్ తెప్పించుకున్నాము. జిల్లా కలెక్టర్ నివేదిక మరియు కమిషనర్, సోషల్ వెల్ఫేర్ నివేదికల ఆధారంగా శంఖవరం మండలంలో 57 కేసులలో 47 బోగస్, 10 జెన్యూన్ అని, ప్రత్తిపాడు మండలంలో 60 కేసుల్లో 57 బోగస్, 3 జెన్యూన్ అని, మొత్తం 117 కేసులు పరిశీలించగా అందులో 104 బోగస్ అని తేలటం జరిగింది. గ్రాస్ ఇర్రెగ్యులారిటీస్ అక్కడ ఉన్న సాంఘిక సంక్షేమశాఖ అధికారులు చేయటం జరిగింది. అక్కడ ఉన్న డెప్యూటి డైరెక్టర్, సోషల్ వెల్ఫేర్, ఎ.ఎస్.డబ్ల్యు.ఓ, సూపరింటెండెంట్, జూనియర్ అసిస్టెంట్, వాచ్‌మెన్‌లు అందరూ కుమ్మక్కై ఇటువంటి బోగస్ సర్టిఫికెట్స్ సృష్టించి లబ్ధిపొందారు. కరప్షన్ చేశారు కాబట్టి, ఇర్రెగ్యులారిటీస్ చేశారు కాబట్టి ఈ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి వారందరినీ సస్పెండ్ చేయటం జరిగిందని ఈ సభ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, ప్రశ్నలో రాష్ట్రంలో వర్ణాంతర వివాహాలను ప్రోత్సాహించటానికి ఏమైనా పథకాలు ఉన్నాయా అని అడిగాము. ఇచ్చిన జవాబులో కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు రూ.10,000 సొమ్మును ప్రభుత్వంపరంగా మంజూరుచేయటం జరుగుతోందని చెప్పారు. మంత్రివర్యులు సమాధానం చెబుతున్నప్పుడు కూడా వర్ణాంతర వివాహాల క్రింద రూ.10,000 ఇస్తున్నామని చెప్పారు. కులాంతర వివాహాలు, వర్ణాంతర వివాహాలు రెండూ ఒకటేనా అని అడుగుతున్నాను.
ఉ.8.50

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్: మేడమ్ స్పీకర్, భార్యాభర్తలిద్దరిలో ఒకరు ఎస్.సి. ఇంకొకరు ఫార్వర్డ్ క్యాస్ట్ అయినా, లేక బి.సి. లేదా ఎస్.టి. అయినా దీనిని కులాంతర వివాహంగా పరిగణించడం జరుగుతుంది. అదేమాదిరిగాదీనిని విస్తృతపరచి భార్యాభర్తలిరువురు ఎస్.సి.కి చెందినప్పటికీ వేర్వేరు సబ్-క్యాస్ట్‌కు చెందిన వారైతే దానిని కూడా కులాంతర విహహంగా పరిగణించి ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతున్నది.

డా. జి. చిన్నారెడ్డి: మేడమ్ స్పీకర్, నేను వేసినప్రశ్న ఇంటర్‌కాస్ట్ మ్యారేజెస్‌కు సంబంధించినది. తెలుగులో అనువాదం చేసినప్పుడు దానిని వర్ణాంతర వివాహం అన్నారు. వర్ణాంతర వివాహం అంటే నలుపు, తెలుపు వర్ణాలకు చెందిన వ్యక్తులు చేసుకునే వివాహం అవుతుంది. మరి దీనిని కులాంతర వివాహంగా పరిగణిస్తున్నారా?

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: మేడమ్ స్పీకర్, నేను కులాంతర వివాహాలగురించే ప్రస్తావిస్తున్నాను.

డా. ఎమ్. తిప్పేస్వామి: మేడమ్ స్పీకర్, మినిష్టర్‌గారు మాట్లాడుతూ ఇంటర్‌కాస్ట్ మ్యారేజస్ చేసుకున్నవారికి ప్రోత్సాహకాలు ఇస్తున్నామని చెప్పారు. కాని గత రెండు, మూడు సంవత్సరాలుగా ఈ వివాహాలు చేసుకుంటున్నవారికి ఆర్థిక సహాయం అందటంలేదు. గత మూడేళ్లుగా ఈ పద్దు క్రింద ఎంత బడ్జెట్ కేటాయించారో చెప్పవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే ఎస్.సి. సంక్షేమం కోసం విడుదలచేసే బడ్జెట్ రానురాను తగ్గిపోతున్నది. కాబట్టి గత రెండు, మూడేళ్లుగా కులాంతర వివాహాలు చేసుకునేవారికి ఆర్థిక సహాయం అందించేందుకు ఎంత బడ్జెట్ కేటాయించారు, ఎంత అందచేశారో చెప్పవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాజయ్య: అధ్యక్షా, కులాంతర వివాహాలకు ప్రోత్సాహం అందించే ఈ పథకానికి సరైన నిధులు కేటాయించటంలేదు. అందువల్ల చాలా జిల్లాల్లో ఈ అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని పరిష్కరించటంలో స్థానిక అధికారులు వైఫల్యం చెందుతున్నారు. ఇప్పటికైనా కులాంతర వివాహాలు చేసుకునేవారికి అందించే ఆర్థిక ప్రోత్సాహకాన్ని త్వరితగతిన అందించవలసిన అవసరం ఉన్నది. దీనికి సంబంధించిన అప్లికేషన్లు ఏయే జిల్లాల్లో ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? ఎంతమందికి ఇప్పటివరకు సహాయం అందించటం జరిగింది? దానికోసం ఎంత డబ్బు ఖర్చుచేశారు? ఈ విషయాలను తెలియచేయవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.జస్టిస్ పున్నయ్య కమీషన్ దళితులకు సంబంధించి వారి అభివృద్ధికి సంబంధించిన ఎన్నో సిఫార్సులతో కూడిన నివేదికను ప్రభుత్వానికిఅందచేయడం జరిగింది. అందులో 42 సిఫార్సులను మాత్రమే చేశారని ప్రభుత్వం చెబుతున్నది. వాటిలో ఈ కులాంతర వివాహాలకు సంబంధించిన సిఫార్సు ఏదైనా ఉన్నదా?

శ్రీ అయ్యాజీ వేమ మానేపల్లి : మేడమ్ స్పీకర్, మంత్రిగారు మాట్లాడుతూ ప్రత్తిపాడు, శంఖవరం మండలాల్లో కులాంతర వివాహాలను చేసుకునేవారికి ఇచ్చే ప్రోత్సాహకాల పంపిణీలో దుర్వినియోగం జరిగిందని మంత్రిగారు చెప్పారు. ఆవిధంగా దుర్వినియోగానికి పాల్పడిన అధికారుల మీద ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియచేయవలసినదిగా కోరుతున్నాను. వారిపైన ఏమైనా క్రిమినల్ చర్యలు తీసుకున్నారా?

డా. పి. శంకరరావు: అధ్యక్షా, గత మూడు సంవత్సరాలనుండి ఈ కులాంతర వివాహాలు చేసుకున్నవారిలో మహిళలు ఎంతమంది, పురుషులు ఎంతమంది ఉన్నారో జిల్లాలవారీగా సంఖ్యను చెబితే బాగుంటుందని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: కులాంతర వివాహాలకు అందించే ప్రోత్సాహకం విషయమై ఎంత బడ్జెట్ కేటాయించటం జరిగిందని గౌరవసభ్యులు అడగటం జరిగింది. దీనికి 1994-95లో రూ.7,90,000, 1995-96లో రూ.12,40,000, 1996-97లో రూ.51,90,000, 1997-98లో రూ.77,54,000, 1998-99లో రూ.1,36,00,000, 1999-2000లో రూ.37,75,000, 2000-01లో రూ.1,99,35,000, అదేమాదిరిగా ఈ సంవత్సరం రూ.3,14,00,000 ఈ పద్దు క్రింద కేటాయించటం జరిగింది. ఈ పద్దు క్రింద చెల్లించవలసిన అప్లికేషన్లు రాష్ట్ర వ్యాప్తంగా 537 ఉన్నాయి. శ్రీకాకుళం 5, విజయనగరం 39, విశాఖపట్నం 97, ఈస్ట్‌గోదావరి 92.

మేడమ్ స్పీకర్: జిల్లాలవారీ వివరాలు గౌరవసభ్యులకు విడిగా అందచేయండి.

## రాష్ట్రంలోని బౌద్ధ ప్రదేశాల అభివృద్ధి

ప్ర. నం.12 (3230)

సర్వశ్రీ డి. ఉమామహేశ్వరరావు, గద్దె బాబూరావు గౌరవనీయులైన పర్యాటకశాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయమును తెలిపెదరా?

అ) విశాఖపట్నం జిల్లాలోని తోట్లకొండ, బావికొండ వద్ద ఉన్న బౌద్ధ స్థలాలను అభివృద్ధి చేయడం కోసం రూ.100 కోట్ల మేరకు పర్యాటక రంగంలో ప్రైవేటు పెట్టుబడులను రాష్ట్ర ప్రభుత్వం ఆకర్షించగలదను విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, సదరు బౌద్ధ స్థలాలను ఎప్పుడు అభివృద్ధి చేయడం జరుగుతుంది?
ఇ) రాష్ట్రంలోని బౌద్ధ స్థలాలను అభివృద్ధిచేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదా?
ఈ) అయితే, ఈ విషయం ఏ దశలో ఉంది?

**పర్యాటకశాఖామంత్రి (శ్రీ టి. శ్రీనివాసయాదవ్):**

అ) లేదండి.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) అవునండి.
ఈ) రాష్ట్రంలో ఉన్న 140 బౌద్ధ ప్రదేశాలలో ప్రాముఖ్యత కలిగిన 22 ప్రదేశాలను గుర్తించి వాటి అభివృద్ధి కోసం ప్రణాళికను రూపొందించాల్సిందిగా టాటా కన్సల్టెన్సీని కోరడమైనది. నివేదిక అందిన వెంటనే తదుపరి చర్యలు తీసుకుంటాము.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు: మేడమ్ స్పీకర్, రాష్ట్రంలోని 140 బౌద్ధ ప్రదేశాలలో 22 ప్రదేశాలను గుర్తించి వాటిని అభివృద్ధిచేస్తామని మంత్రిగారు తెలియచేశారు. ఆ 22 ప్రదేశాలు ఏవేవో తెలియచేయవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా విశాఖపట్నంలోని తొట్లకొండ, బావికొండ బౌద్ధప్రదేశాలను, మా కృష్ణా జిల్లాలోని నందిగామ మండలం రామిరెడ్డిపల్లి, ఘంటసాల, భట్టిప్రోలు ప్రాంతాలు పర్యాటక ఆకర్షణగల ప్రదేశాలుగా ఉన్నాయి. వాటిని అభివృద్ధిచేయటానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా? పర్యాటక ప్రాంతాలను అభివృద్ధిచేయటానికి ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించటానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో శాలిగుండం, విజయనగరం జిల్లాలోని రణస్థలంలు పర్యాటక ఆకర్షక ప్రాంతాలుగా ఉన్నాయి. అదేవిధంగా విశాఖపట్టణంలోని తొట్లకొండ, బావికొండ ప్రాంతాలను కూడా పర్యాటక ప్రాంతాలుగా గుర్తించటం జరిగింది. ముఖ్యమంత్రిగారు అక్కడ రూ.1.50 కోట్ల ఖర్చుతో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధిచేయటానికి నిర్ణయించి ఇనాగురేషన్ కూడా చేయటం జరిగింది. ఆ ప్రాంతాలు పూర్వకాలంనుండీ ఉన్నాయి. అక్కడ చక్కటి రహదార్లు కూడా ఉన్నాయి. ఆ ప్రాంతాలను రూ.1.50 కోట్లతో అభివృద్ధిచేయటానికి సంబంధించిన ఫ్యూచర్ ప్లాన్స్ తెలియచేస్తూ అన్ని వివరాలతో కూడిన ఒక సావెనీరు/బ్రోచర్ కూడా విడుదలచేయటం జరిగింది. ఆ ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పరచడానికి ఏమైనా డబ్బు రిలీజ్ చేయడం జరిగిందా? రిలీజ్ చేసినట్లైతే ఇంతవరకు ఎంత డబ్బు రిలీజ్ చేశారు?

ఎంత ఖర్చు చేశారు? తొట్లకొండ, బావికొండ ప్రాంతాలను అభివృద్ధిచేయటానికి ఏమిచర్యలు తీసుకున్నారు? ప్రయివేట్ పెట్టుబడుల ద్వారా నైనా ఆ ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకుంటారా తెలుపవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా ఈ శాలిగుండం, రణస్థలం ప్రాంతాల గురించి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

ఉ 9.00

డా. జి. ఉమః అధ్యక్షా, గుంటూరు జిల్లా, అమరావతిలో బుద్ద సూప్తం వుంది. టూరిజం డిపార్టుమెంటు వారు ఐడెంటిఫై చేసినటువంటి 22 సైట్స్‌లో ఈ బుద్ధ స్థూపం కూడా వుందా? లేదా? దయచేసి గౌరవ మంత్రివర్యులు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

SRI YOUNIS SULTAN: Rs.100 crores has been allotted for the development of Buddhist sites. I request the Hon'ble Minister to include Nelakondapalli area in Khammam District.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్‌ః అధ్యక్షా, రాష్ట్రంలో నాగార్జునకొండ, దండిపురం, అమరావతి, భట్టిప్రోలు, కుంటుపల్లి, జగ్గయ్యపేట, ఘంటశాల, గుమ్మడిలూరు, శాలిపుంగం, శంకరం, రామతీర్థం, కొండాపూర్, నేలకొండపల్లి, పానిగిరి, గాజులబండ, చండవరం, వర్ధమాను, తోట్లకొండ, బావికొండ, దువ్వాట, అర్ధారు మొదలైన 22 టూరిజం ప్లేసెస్‌ను ఐడెంటిఫై చేయడం జరిగింది. వంద కోట్లతో వీటిని ప్లాన్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రైవేటు ఇన్వెస్టర్స్‌ను ఇన్వైట్ చేయడం జరిగింది. తోట్లకొండ, బావికొండ ప్రదేశాలలో బుద్ధిస్ట్ థీమ్, రోప్‌వే నిర్మాణం, ల్యాండ్‌స్కేప్ తదితర కార్యక్ర మాలు చేపట్టడం జరిగింది. వీటికి సంబంధించి సుమారు వంద కోట్ల ఖర్చు చేసి ల్యాండ్ స్కేపింగ్, రోడ్లు డెవలప్ చేసుకుని ముందుకుని వెళ్లడం జరుగుతుంది. ఇవే గాకుండా రాష్ట్రంలో వున్న ఇతర పర్యాటక ప్రదేశాలను అన్ని విధాలుగా భవిష్యత్తులో అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో మన ఆంధ్ర రాష్ట్రంలో వున్న వారినే గాకుండా, ఇతర రాష్ట్రాలలో, ప్రపంచ దేశాలలో వున్న ఇన్వెస్టర్స్‌ను ఇన్వైట్ చేసి ముందుకెళ్లడానికి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. తప్పకుండా ఈ 22 టూరిజం ప్రదేశాలను భవిష్యత్తులో అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: Question No.13 (2448) is postponed at the request of the Member. Question No.14 (3551-I) is postponed at the request of the Member.

## స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో అవినీతి

ప్ర.నెం.15(3531)

DR.Y.S.RAJASEKHAR REDDY, SRI P.SHANKAR RAO, SRI K.R.SURESH REDDY, SRI T.JEEVAN REDDY AND K.VENKAT REDDY,

Will the Minister for Revenue be pleased to state:

a) Whether it is a fact that rampant corruption is going on in Stamps and Registration Department;
b) Whether it is also a fact that the C.B.C.I.D. have conducted raids in the Sub-Registrar Offices of East and West Godavari Districts; and
c) If so, the officials involved and action taken thereon?

**MINISTER FOR REVENUE, (SRI P.ASHOK GAJAPATHI RAJU):**

a) No Madam.
b) No Madam.

c) Does not arise.

డా.పి. శంకరరావుః అధ్యక్షా, స్పెసిఫిక్‌గా ఆ డిపార్టుమెంటులో మాల్‌ప్రాక్టీసెస్, అవకతవకలు జరుగుతున్నట్లు పేపర్లలో వచ్చిన సంగతి మీకు తెలుసు . అక్కడ డిఐజి స్థాయిలో పని చేస్తున్న తిరుమల్ రాజన్ అనే అధికారి 16 మందిని ఇర్రెగ్యులర్‌గా ట్రాన్స్‌ఫర్ చేసి, ప్రమోషన్స్ ఇచ్చి అవకతవకలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు సంపాదించారనే విషయం నవంబర్ 25రోజున పేపర్లలో వస్తే, దానిపై జాయింట్ కమీషనర్ ఆఫ్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ద్వారా ఇంక్వైరీ వేశారు. ఆ తర్వాత ఇంక్వైరీ రిపోర్టును స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.సి. మిశ్రాకు సబ్‌మిట్ చేయడం జరిగింది. ముందు సదరు అధికారిని అక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేసి ఇంక్వైరీ చేయాలని కూడా పేపర్లలో వచ్చింది. ఈ విషయంపై తగు చర్యలు తీసుకుంటామని చెబుతూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ గారు ప్రభాత వార్త కు ఇంటర్వ్యూ కూడా ఇచ్చారు. అయితే ఇక్కడ మంత్రిగారు హౌస్‌ను మిస్‌లీడ్ చేసే విధంగా సమాధానం చెబుతున్నారు. Whether it is a fact that rampant corruption is going on in Stamps and Registration Department అంటే 'నో' అని చెబుతున్నారు. అదే విధంగా Whether it is also a fact that the C.B.C.I.D. have conducted raids in the Sub-Registrar Offices of East and West Godavari Districts; అంటే 'నో' అని అంటున్నారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ప్రభుత్వానికి రానీయకుండా కొంతమంది అవినీతి అధికారులు కొల్లగొడుతుంటే, అటువంటి వారికి ప్రభుత్వం అండదండలు ఇచ్చి రక్షించడం, హౌస్‌ను మిస్‌లీడ్ చేయడానికి ప్రయత్నించడం చాలా అన్యాయం . ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ ట్రాన్స్‌పరెన్సీ, ట్రాన్స్‌పరెన్సీ అంటుంటారు, ఎక్కడ ట్రాన్స్‌పరెన్సీ వుందో ప్రజలకు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఈవిధంగా కరప్ట్ ఆఫీసర్స్‌ను ప్రొటెక్ట్ చేయడం చాలా అన్యాయం . బీద ప్రజల మీద అనవసరమైన ట్యాక్సులు వేసి ఆ భారాన్ని వారి మీద మోపడం చాలా అన్యాయం . ప్రభుత్వానికి, రాష్ట్రానికి రావలసిన డబ్బును రానీయకుండా కాజేస్తున్న అధికారుల మీద చర్యలు తీసుకోకుండా 'డజ్ నాట్ అరైజ్' అనే విధంగా మాట్లాడడం చాలా అన్యాయమని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజుః అధ్యక్షా, స్పెసిఫిక్‌గా చెప్పమన్నారు, కాని జనరల్‌గా పేపర్ల గురించి మాట్లాడారు గౌరవ సభ్యులు. నేను మొదట కొన్ని డీటెయిల్స్ ఇస్తాను. ఎసిబి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మరియు లోకాయుక్త ట్రాప్ చేసిన కేసులు 13 వున్నాయి. డిస్‌ప్రపోర్షనేట్ ఇన్‌కమ్ కేసు ఒకటి వుంది. గవర్నమెంటు చేసిన సర్‌ప్రైజ్ చెక్స్ 47 కేసులు వచ్చాయి. లోకాయుక్త వద్ద రెండు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు వద్ద ఒకటి మొత్తం 64 కేసులు వచ్చాయి. The Hon'ble Member has talked about some DIG, Eleru. He has already been transferred and the enquiry is going on. ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు ఆఫీసర్స్‌ను వినియోగించుకుంటూనే ప్రజలకు కూడా please do not deal with middlemen. Deal only with Registering officers అని విజ్ఞప్తి చేయడం జరిగింది. అదే విధంగా మార్కెట్ వాల్యూస్‌లో ఎనామలీస్ వుంటే సరిచేయడానికి జిల్లాల్లో కమిటీలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇంతకు ముందు ప్రీ రిజిస్ట్రేషన్ ఇన్‌స్పెక్షన్స్ వుండడం వల్ల అక్కడ ఎక్కువ కరప్షన్ వుండేది. అందువల్ల we have dispensed with preinspections.
సిటిజన్ ఛార్టర్స్‌ను ఏర్పాటు చేసి టైమ్ ఫ్రేమ్ పెట్టి దాన్ని కూడా అమలు చేస్తున్నాం . రాష్ట్రంలో 387 రిజిస్టరింగ్ ఆఫీసులకు గాను అందులో 239 ఆఫీసులను కంప్యూటరీకరించాం . It has helped in reducing this malice and we have also kept a website and efforts are going on to put on the market values by February, 2002. అది అయిపోతే then, it will become more transparent. The idea is to root out corruption completely. The Question is whether it is a fact that rampant corruption is going on in Stamps and Registrations Department అంటే నేను 'నో' అన్నాను. ఎక్కడా కూడా కరప్షన్ లేదంటే చిన్న పిల్లలు కూడా నమ్మని పరిస్థితులున్నాయి. మన దేశానికి ఆ పరిస్థితిని తీసుకొచ్చిన రాజకీయాల గురించి నేను మాట్లాడను గాని this disease has to be stamped out and rooted out of this country and our State.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు చెప్పింది నాకు అర్థం కావడం లేదు. కరప్షన్ చేస్తున్నట్లుగా వారి మీదే ఛార్జెస్ వున్నాయని భావిస్తున్నారు. వారి పైన ఎవ్వరికీ ఆ అభిప్రాయం లేదు. కాని వారు ఎందుకు అవినీతి అధికారులను సమర్థిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. దయచేసి మిస్అండర్‌స్టాడింగ్ చేసుకోవద్దని కోరుతూ వారిని ఒక క్వశ్చన్ అడుగుతున్నాను.

ఉ. 9.10

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కాని అక్కడున్న మంత్రులు కాని ఎవరైనా ప్రాపర్టీ కొని ఉంటే, దానికి సంబంధించి స్టాంప్ డ్యూటీ ఎంత కట్టారు? అంతే డబ్బు రిజిస్ట్రేషన్ అధికారులకు చెల్లించారా, లేదా? ఆ విషయం స్పష్టంగా గుండె మీద చేయి వేసుకొని చెప్పాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో కరప్షన్ అనేది మీ గవర్నమెంట్సులోనే కాకుండా అన్ని గవర్నమెంట్సులో మొదటగా చెప్పవలసి వస్తే కరప్షన్ ప్రధానమైనది, పబ్లిక్‌గా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌లోనే కరప్షన్ అతి ఎక్కువగా ఉంది. అక్కడ దానిని లోఫీజ్ అంటారు. అది చెల్లిస్తున్న విషయం వాస్తవమా, కాదా? మీ అనుభవానికి వచ్చిందా, లేదా? దీనికి స్పష్టమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి.అశోక్‌గజపతి రాజుః అధ్యక్షా, నా జీవితంలో నేను ప్రాపర్టీస్ ఎక్కువగా అమ్మాను. ఎమ్.ఎల్.ఎ. కాలనీలో ఒకటే ప్రాపర్టీ కొన్నాను. అప్పుడు ఎమ్.ఎల్.ఎగా ఉన్నాను. అప్పుడు నాదగ్గర అయితే వారు బ్రైబ్ తీసుకోలేదు. That much I can assure the Hon'ble Member. I do not say that he might have paid a bribe. Who am I to say that? అసలు ఈ విధమైనది ఎందుకు వచ్చింది? దీనికి గల కారణమేమిటి? మౌలికంగా all of us are honest as long as there is no opportunity to be dishonest. Once the opportunity comes your way, if you are honest, your character comes out. If you are dishonest also, your character comes out. So, let us keep that aside for the moment. Our effort should be to see that the system should not lend itself to dishonesty. ఆ దిశలో మేమందరం ప్రయాణం చేస్తున్నాము. దానికి అందరి సహకారం కావాలి. It needs two hands to clap. I am aware of it and we want to see that it will not happen.

MADAM SPEAKER: Question No.16 (3260) is postponed at the request of the Member.

## ఋతుపవనాల వైఫల్యం దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటలు

ప్రశ్న నెం. 17(3443)

శ్రీ నోముల నరసింహయ్య, శ్రీ సున్నం రాజయ్య గౌరవనీయులైన వ్యవసాయ శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా?

అ. రాష్ట్రంలో 2001 జూన్, జూలై మాసాలలో రుతుపవనాల వైఫల్యం దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సహించడానికి ప్రతిపాదించిన చర్యలు తీసుకున్న చర్యలు ఏమిటి?

ఆ. 2001-02 సంవత్సరంలో వాతావరణ వైఫల్యం కారణంగా ప్రజల కష్టాలకు ఉపశమనం కలిగించడానికి కేంద్ర ప్రభుత్వం నుండి కోరిన, అందిన సహాయం ఎంత?

**వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు )**

అ. ఖరీఫ్ సీజనులో కంటింజెన్సీ ప్రణాళికను అమలు చేయడం జరిగింది. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలోను అధికంగా వర్షాలు పడినపుడు కష్టాలకు గురైన రైతులకు విత్తనాలను అంటే వరి మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, జొన్న, మినుము, శనగ మొదలైన వాటిని సరఫరా చేయడానికై రూ.19.25కోట్ల మేరకు 50 శాతం విత్తన సబ్సిడీని అందించడం ద్వారా స్వల్పకాలిక పంటలను ప్రోత్సహించడానికై ఒక ప్రత్యామ్నాయ పంటల కార్యక్రమాన్ని ప్రతిపాదించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని 2001 అక్టోబర్ చివరి వరకు కొనసాగించడం జరిగింది.

ఆ. కరువు పరిస్థితిని సమీక్షించిన తరువాత రాష్ట్రంలో కరువు సహాయక చర్యలను చేపట్టడం కోసం రు.849.98 కోట్ల మేరకు ఆర్థిక సహాయాన్ని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక మెమురాండమ్‌ను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. కేంద్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం ఇంకా అందవలసి ఉంది. అయితే ఈ సంవత్సరంలో ప్రజల కష్టాలకు ఉపశమనం కలిగించడానికి లాభసాటైన ఉపాధిని కల్పించడం కోసం భారత ప్రభుత్వం రు.8.50 లక్షల టన్నుల బియ్యాన్ని పనికి ఆహార పథకం క్రింద కేటాయించింది.

శ్రీ నోముల నర్సింహయ్యఃఅధ్యక్షా, మంత్రిగారి సమాధానం అస్పష్టంగా ప్రజలను నమ్మించేట్టుగా ఉంది. వారు జొన్న, మినుము, శెనగ ఇతరత్రా సరఫరా చేశామన్నారు. రు.19.25కోట్లు యాభై శాతం సబ్సిడీ మీద అంటున్నారు. పూర్తిగా కరువు వచ్చిన రాయలసీమలోని నాలుగు జిల్లాలు, నల్గొండలో ఒక పార్ట్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాలలో తీవ్రమైన ఎద్దడి ఏర్పడింది. పంటలు వేసుకునే పరిస్థితి లేదు. దీని కోసం మీరు ఈ జిల్లాలలో కరువు వచ్చినప్పుడు వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పుడు పండే పంట మినుము, మంచి శెనగ కాని , నీటికి సంబంధించిన జొన్న , మొక్కజొన్న స్పెసిఫిక్‌గా ఎంత ఇచ్చారంటే, మొత్తం కలిపి చెబుతున్నారు. దొరవారివి వంద అరకలు, నాది ఒక అరక మొత్తం కలిపి 101 అరకలతో వ్యవసాయం చేశామన్నట్టు చెబుతున్నారు. అలా చెబితే ఎలాగండీ? ఈ కరువుకు సంబంధించి వర్షాభావ పరిస్థితులకు గురైన జిల్లాలకు సంబంధించిన విషయం అడిగాను. ఐఆర్ 64 గురించి చెబుతున్నారు. రైతు సగం డబ్బులు పే చేసి తీసుకున్న తరువాత మేము నారు పోద్దామనేసరికి, ఐఆర్ 64 వంగడాలు పోస్తే ఖరీదు చేయమని ఒక ప్రకటన చేశారు. ప్రభుత్వం డబ్బులు ఎందుకు ఇచ్చినట్టు? ఈ రకంగా రైతులను మీరు మోసం చేసినట్టా, కాదా? ఈ రైతుకు ఏమైనా సబ్సిడైజ్ చేసి వారిని ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నారా, లేదా?

బి ప్రశ్నకు సంబంధించి కేంద్రం నుండి ఆర్థిక సహాయం ఏమి రాలేదంటున్నారు. గత సంవత్సరం, ఈ సంవత్సరం క్రాప్ ఇన్‌స్యూరెన్స్ రాలేదు. పంటలకు సంబంధించి నష్టపరిహారం ఇంతవరకు రాలేదు. దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు గొడవ చేస్తే దొంగలు దొరుకుతారా? చెప్పండి. టైమ్‌లో యాక్షన్ తీసుకోకపోతే ఎలా? తొమ్మిది వందల మంది చనిపోయి ఉంటే ఇంత నిర్లక్ష్యం అయితే ఎలా? దీని గురించి స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావుః అధ్యక్షా, రాష్ట్రంలో కాంటింజెన్సీ ప్లాన్ క్రింద 1, 27,379.84 క్వింటాల్ వివిధ పంటలకు విత్తనాలను సరఫరా చేయడం జరిగింది. అందులో సన్‌ఫ్లవర్9,925.36, మొయిజ్ 589.10, బ్లాక్ గ్రామ్ 11,283.25, వెట్ గ్రామ్ 709.62, గ్రీన్ గ్రామ్ 1042.86, పాడీ 75,959.28, జోవార్ 922.65, జింజిలీ 12.50, సాఫ్లవర్ 50.02, రాగి 45.79, బెంగాల్ గ్రామ్ 20,842.50, హార్స్ గ్రామ్ 669.90 క్వింటాల్స్ సరఫరా చేయడం జరిగింది. ఇందులో అన్ని ప్రాంతాలలో కూడా ముఖ్యంగా వర్షాభావం వల్ల దెబ్బతిన్న అన్ని జిల్లాలకు సరఫరా చేయడం జరిగింది. ఈ సమాచారాన్ని గౌరవ సభ్యులకు తెలియచేస్తాము. అన్ని జిల్లాలకు వివిధ పంటలకు చెందిన విత్తనాలను సరఫరా చేయడం జరిగింది. క్రాప్ ఇన్‌స్యూరెన్సుకు సంబంధించినం తవరకు క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్సు చేయాలి. ఆ డేటాను తీసుకొని దానిని కన్సాలిడేట్ చేసి పంపించిన తరువాత గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి క్రాప్ ఇన్‌స్యూరెన్సుకు కావలసిన రిలీజెస్ వస్తాయి.

శ్రీ నోముల నర్సింహయ్యః ఐఆర్ 64కు సంబంధించి ఖరీదు చేయడానికి రేపు పండించిన తరువాత ఇబ్బంది అవుతుందని ఆపారు. మీరు ప్రభుత్వం నుండి సబ్సిడీ ఇచ్చారు. దానికి సంబంధించిన ధాన్యం విత్తనాలు రైతుల వద్ద మిగిలి ఉన్నాయి. దీనిని ఏ విధంగా కంపెన్సేట్ చేయబోతున్నారు? మీరు ఇచ్చిన మినుములు, నల్గొండ, రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలలో వచ్చినట్లుగా లేదు. వేరుశెనగకు సంబంధించి కూడా కరెక్ట్‌గా చెప్పండి. ఐఆర్ 64కు సంబంధించి మీరు వేయవద్దని చెప్పిన తరువాత రైతు అప్పు పెట్టుకున్నాడు. ప్రభుత్వ సబ్సిడీ పోయింది. రైతు డబ్బు పోయింది. మీరు దీనిని ఏ విధంగా కంపెన్సేట్ చేయబోతున్నారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్యః అధ్యక్షా, ఈ సంవత్సరం జూన్, జూలైలో రాష్ట్రంలో 22 జిల్లాలలో వర్షాభావ పరిస్థితులు వచ్చాయి. అసలే రైతు వర్షాలు లేక విత్తనాలు వేసిన మొలవక అంతంత మాత్రంగా ఉన్న రైతుకు మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టుగా ఉంది . ప్రభుత్వం ఇస్తున్న విత్తనాలు సకాలంలో అందక అనేక జిల్లాలలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈనాడు రైతులకు విత్తనాలు సకాలంలో అందడం లేదు. అక్కడున్న అధికారులు కాని, ప్రభుత్వం కాని ఇవ్వడం లేదు. ఇప్పుడు చెప్పిన మినుము, మొక్కజొన్న, హైబ్రిడ్ జొన్న, వేరుశెనగ,సన్‌ఫ్లవర్ ఏఏ జిల్లాలలో ఎన్ని కేటాయించారు?
ఉ . 9 . 20

రైతాంగాన్ని ఆదుకునే చర్యలు ఏమిటి? స్పష్టంగా మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను .

SMT. R. SOBHA: Madam, half of the Meteorological Department is helping the farmers in announcing the failure of monsoon in advance, so that they can plan to adopt contingency plan in going for alternaive crops. I would like to know the information on this from the Hon'ble Minister.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు ః-మేడమ్ స్పీకర్, తెలంగాణా జిల్లాల గురించి గౌరవసభ్యులు అడిగారు . బ్లాకు గ్రామ్, గ్రీన్‌గ్రామ్ రంగారెడ్డి జిల్లాలో 8 50, నిజామాబాదు జిల్లాలో 91.20, మెదక్‌లో 8 . 28, నల్లగొండలో 138.32, వరంగల్లులో 364 .96, ఖమ్మంలో 865.20, కరింనగర్ లో 124. 44, అదిలాబాదులో, 96 .90 క్వింటాళ్లు విత్తనాలు సరఫరా చేయడం జరిగింది . ఎక్కడ అయితే రైతులు ఫలానా విత్తనాలు కావాలని ఇన్‌ఫర్‌మేషన్ ఇస్తే వెంటనే యుద్ధప్రాతిపదికపై వాటిని సరఫరా చేయడం జరిగింది . అట్లాగే, మొత్తం రాష్ట్రంలో సన్‌ఫ్లవర్ సీడ్స్9928 క్వింటాళ్లు సరఫరా చేయడం జరిగింది . అందులో 84 .66 క్వింటాళ్ల విషయంలో మాత్రం కంప్లయింట్సు వచ్చాయి . దాంట్లో 64 క్వింటాళ్లు ఆల్‌రెడి రిప్లేస్ చేయడం జరిగింది . మిగిలిన దానికి ఎమౌంటు రూపంలో కాంపెన్‌సేట్ చేయబోతున్నాము . మేజ్ విషయంలో 584 క్వింటాళ్లు ఇస్తే, కేవలం 15 .70 క్వింటాళ్లు కంప్లయింట్సు వచ్చాయి . అందులో కుడా చాలా కొద్ది ప్రాంతంలో నష్టం వచ్చింది . ఈ సంవత్సరం మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేసేది ఏమిటంటె, కంపారెటివ్‌గా బెటర్ క్వాలిటి సీడ్సును అందచేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది . ఐఆర్ .64 విషయంలో అడిగారు . మామూలుగా క్రాప్స్ పీరియడ్ 5 మంత్స్ వుంటుంది . ఐఆర్ 64 షార్టు డ్యూరేషన్ వుంది. మొట్టమొదట వర్షాభావ పరిస్థితులవల్ల , సీజన్ షార్టు కావడం వల్ల రైతులు అడిగిన దానికి, షార్టు డ్యూరేషన్ క్రాప్స్ సీడ్స్ ఇచ్చిన సందర్భంగా 1244 క్వింటాళ్లు ఇచ్చాము . మార్కెట్‌లో ఎదుర్కోవలసి వుంటుంది . అయితే, దానిని డిస్‌కరేజ్ చేయాలని ప్రయత్నిస్తున్నాము . అంతేకాని, ఒక టాప్‌లో నీరును ఒకేసారి ఆపినట్లుగా వెంటనే దీనిని ఆపడానికి సాధ్యం కాదు . రైతులు ఒక అవగాహన చేసుకోవాలి . ఆ క్రాప్ అంత దిగుబడి ఇచ్చే ప్రత్యామ్నాయ క్రాప్స్‌లోకి వెళ్లాల్సి వుంటుంది . ఙ్ఞుఙ్బుటటౌర్ఝు ఙజీర్ఝు. రైతులకు సంబంధించిన ఏ పంటలు అయినాసరె ఇబ్బంధి లేండా సరఫరా చేయడం జరుగుతుంది . మార్కెట్‌కు సంబంధించి ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధను తీసుకుని అన్ని విధాలుగా తగిన చర్యలు తీసుకుంటున్నారు .

శ్రీ నోముల నర్సింహయ్య ః వారు చెప్పింది సరిగా లేదు . మేము అడిగింది ఒకటి వారు చెప్పింది మరొకటి ....

శ్రీ పి . వేణుగోపాల్‌రెడ్డి ః ఐఆర్ .64 వల్ల నూకలు వస్తున్నాయని, షార్టు డ్యూరేషన్‌లో ఆల్టర్‌నేటివ్ చూపాలి . ఐఆర్ 64 మాత్రమే హయ్యెస్టు యీల్డ్ వస్తుంది . దానికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలి . కరింనగర్ జిల్లాలో సీడ్స్ ఇచ్చారు . ఆ సీడ్స్ మొలక రాలేదు . రైతులు నష్టపోయారు . దాని గురించి ఎంక్వయిరి జరుగుతున్నది . ఎంక్వయిరి పూర్తి చేసి నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాను .

డా . డి . శివరామ్ ః మేము డెల్టా ప్రాంతం వారము కాదు . మెట్ట ప్రాంతంలో వున్నాము . తెలంగాణాకంటె ఇంకా వెనికబడిన ప్రాంతాల నుంచి వచ్చాము. దయచేసి, కొన్ని స్పెసిఫిక్ కంప్లయింట్సు ఇస్తున్నాము . మా ప్రాంతంలో డెమేజ్ సీడ్ ఎ.పి . సీడ్స్ కార్పొరేషన్ ద్వారా సప్లయి చేయడం జరిగింది . ఇక్కడ ఇచ్చిన సీడ్స్ సిస్టమ్ కాకుండా కొన్ని ప్రభుత్వ ం యొక్క నిబంధనలు వల్ల వీటికి సరైన కాంపెన్‌సేషన్ రావడం చాలా కష్టంగా వుంది . డామేజ్ సీడ్ సప్లయి చేసింది . పంట గచ్చకాయలంత కూడా రాలేదు . పూర్తిగా పంట 500 ఎకరాలలో పోయింది . రెండు నెలలు అయింది . ఇంతవరకు కాంపెన్‌సేషన్ ఇవ్వలేదు .

శ్రీ జి . రామకృష్ణారెడ్డి ః మంత్రిగారు రైతులకు విత్తనాలు సరఫరా చేసిన విషయం చెప్తా రు . సంతోషం – కాని, సన్‌ఫ్లవర్ సీడ్ బాగాలేదు . వర్షాభావం వల్ల తీసుకున్నాము అన్నారు . మేజ్ గురించి చెప్పారు . కాని, స్వయంగా నేను సన్‌ఫ్లవర్ విత్తనాలు తీసుకుని వేశాను . చేనులోకి పోతే తెలుస్తుంది . మంచివిత్తనాలు, కల్తీ విత్తనాలు రెండూ కలిపిని విషయం క్లియర్‌గా కనిపిస్తున్నది . ఎంక్వయిరి చేస్తే తెలుస్తుంది . సన్‌ఫ్లవర్‌లో వచ్చిన డుప్లికేట్ సీడ్‌ను అరికట్టడానికి ప్రత్యామ్నాయ విత్తనాలను తీసుకోవాలి . సన్‌ఫ్లవర్‌లో వచ్చింది, మేజ్‌లో వచ్చింది అని చెప్పారు . దయచేసి, పాడి విషయం చెప్పండి?

మేడమ్ స్పీకర్ ః దీనిపై ఎస్ఎన్ క్యూ . వుంది ....

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు ః అధ్యక్షా, తమద్వారా గౌరవ సభ్యులకు తెలియపర్చేది ఏమిటంటె, కరీంనగర్‌లో కిందటి సంవత్సరం సీడ్‌కు సంబంధించి గత సమావేశాలలో స్వయంగా చెప్పడం జరిగింది . రెండవది – సీడ్ ఏక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇంకా సవరణలు చేయనటువంటి పరిస్థితుల్లో మన రాష్ట్రంలో రైతుల ప్రయోజనాలను కాపాడాలని, విత్తనాలను రిప్లేస్ చేయడానికి, ఆ విత్తనాలు వెయ్యడానికి అయిన కాస్టులో కూడా కొంత కాంపెన్‌సేట్ చేయడం జరుగుతున్నది. ఐ.డి . క్రాప్స్ అయితే, 250 రూపాయలు ఎకరానికి, ప్రత్తి పంటకు రు . 350 కొంత ఖర్చు కూడా కలిపి ఇచ్చేటట్లుకా కాంపెన్‌సేషన్ చేయడం జరుగుతున్నది . ఈల్డింగు తక్కువ వస్తే నార్మల్ ఈల్డింగుకు తక్కువ కాకుండా ఇవ్వడం జరుగుతుంది . అందుకు డిస్ట్రిక్టు లెవెల్ కమిటి దానిని ఎగ్జామిన్ చేసి, నిర్ణయించిన ప్రకారం ఇవ్వాలి . ఆ విషయం మొట్టమొదటిసారి మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగు వల్ల ప్రభుత్వానికి కొంత అధికారం వచ్చింది . లేకుంటె, కన్‌స్యూమర్ ఫోరమ్‌కు వెళ్లి అక్కడ న్యాయం పొందేవారు . రాష్ట్రంలో 228 కోట్లుతో వరంగల్లులో ఎక్సెల్ కంపెని ప్రత్తి రైతులకు సరఫరా చేసిన దానికి సంబంధించి స్పెసిఫిక్ కంప్లయింటు వుంటె తగిన చర్య తీసుకుంటాము .

## కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాల స్థాపన

ప్ర . నెం . 18 (3640)

సర్వశ్రీ ఎన్ .కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎం .వి . మైసూరారెడ్డి, శ్రీమతి జి . కుతూహలమ్మ, శ్రీమతి గల్లా అరుణకుమారి గౌరవనీయులైన పశుసంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధిశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ)	మెస్సర్స్ జె..కె . ట్రస్టు  గ్రామ వికాస యోజనచే అమలు చేయవలసిన పశుగణ సంతతి అభివృద్ధి కార్యక్రమం క్రింద చిత్తూరు, అనంతపురం జిల్లాలలో ఒక ప్రయివేటు ప్రాజెక్టుకు కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం రు . 11.00  కోట్లు కేటాయించిన విషయం వాస్తవమేనా:

ఆ)	అయితే ఆ ఒప్పందంలోని  నియమనిబంధనలు ఏమిటి?

ఇ)	మెస్సర్స్ జె..కె . ట్రస్టు గ్రామ వికాస్ యోజనకు ప్రభుత్వం చెల్లించిన అడ్వాన్సు మొత్తం ఎంత?

**పశుసంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి:  ( శ్రీ ఎస్ .క్రిష్టప్ప)**

అ) అవునండి.  చిత్తూరు, అనంతపురం జిల్లాలలో 150 కేంద్రాలను ఏర్పాటు చేయడనికి రు  10.92 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది .

ఆ)	ముఖ్యమయిన నియమ నిబంధనలను సభా సమక్షంలో ఉంచడమయింది . (అనుబంధము–1)

ఇ)	బ్యాంకు పూచీ క్రింద మెస్సర్సు జె . కె.. ట్రస్టుకు అడ్వాన్సుగా రు . 3 .82 కోట్లను చెల్లించడమయింది .

శ్రీ ఎన్ . కిరణ్ కుమార్‌రెడ్డి :  మేడమ్ స్పీకర్, ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ ప్రొగ్రామ్ ఈ రాష్ట్రంలో రెండు  ప్రొగ్రామ్స్ ఉన్నాయి .  జె.కె . ట్రస్టు (ప్రైవేటు ) కు 150 సెంటర్సుకు  150 సెంటర్సుకు రు .  10 . 92 కోట్లు ఇచ్చారని చెప్పారు .  ఒక సెంటరుకు 5 సంవత్సరాలలో 850 ప్రిగ్నెన్సి కేసులకు  రు. 7 లక్షల 28  వేలు ఇస్తున్నారు .  మీరు ఈ ప్రొగ్రామ్‌ను గోపాల మిత్ర అనే ప్రొగ్రామ్‌తో  ఎప్పుడు అయినా కంపేర్  చేశారా?  మన గవర్నమెంటులోనే– ఈ రాష్ట్రంలో  924 సెంటర్సులలో జరుగుతున్నాయి .  మీకు కాస్టు ఎఫెక్టివ్‌నెస్ ఎంత వస్తుంది?  గోపాల మిత్ర ప్రొగ్రామ్ తో మీరు కంపేర్ చేశారా?  మినిష్టరు గారికి ఒక విషయం  తెలుపుతాను .   గోపాల మిత్ర ప్రొగ్రామ్‌కు 850  ప్రిగెన్సిస్‌కు ట్రయినింగు, స్టయిఫండుకు రు . 7,400 కోట్లు అయితే, ఇక్విప్‌మెంటుకు 46,200 కోట్లు  అయితే  30 పర్సెంటు సక్సెస్ రేటులో 60  వేలు  అయితే కేవలం లక్షా 15 వేలు మాత్రమే  850 ప్రిగ్నెన్సి లు ఒక సెంటరుకు ఖర్చు  అవుతుంది  మన ప్రొగ్రాములో .  మీరు, జె.కె . ట్రస్టుకు ఒక్కొక్క సెంటరుకు రు.7 లక్షల 28 వేలు ఎందుకు ఇస్తున్నారు?  అంటె, 150 సెంటర్సుకు మీరు ఎక్సెస్ పేమెంటు కాలిక్యులేట్ చేస్తే, దగ్గర దగ్గర రు.9 కోట్ల 18 లక్షల రూపాయలు మీరు  ఇచ్చేటట్లు అవుతుంది .   వాటిలో  వ్యత్యాసం ఏమైనా వుందా?  ఈ రెండు ప్రొగ్రాముల ఏమ్  ఒక్కటే .  డిఫరెన్సు ఆఫ్ పేమెంటు ఎందుకు వుంది?   అధ్యక్షా, తిరుపతికి పోవాలంటె, టు టైర్ ట్రయిన్‌లో పోవచ్చు, మూడు మార్గాలు వుండవచ్చు .  త్రి టైర్‌కు రు .  300 వుండవచ్చు , దానిలో పోవొచ్చు .  ఎ.సి . సెకండ్ క్లాసులో పోవచ్చు . అప్పుడు రెండు వేలు అవుతుంది .  మీరు ఏది గవర్నమెంటు నుంచి  సెలెక్టు చేశారు?
ఉ.9.30

( కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం)

నన్ను పూర్తి చెయ్యనివ్వండి.

మేడమ్ స్పీకర్: ప్రశ్న అడిగితే బాగుంటుంది.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్  రెడ్డి: ప్రశ్నే అడుగుతున్నాను. రు. 300 పెట్టి త్రీ టైర్‌లో వెడతారా గవర్నమెంట్‌కు సేవ్ చెయ్యాలంటే లేక రు. 3000 పెట్టి విమానంలో పోతారా? మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది.

శ్రీ నిమ్మల క్రిష్టప్పః గోపాలమిత్ర స్కీము ప్రారంభించకముందే, పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఏ విధంగా ఈ ప్రోగ్రాం అమలు చేస్తే బాగుంటుంది, పశు జాతిని ఏ విధంగా అభివృద్ధి చెయ్యాలి, పాల ఉత్పత్తులను ఎట్లా పెంచాలి అనే ఆలోచనతో చిత్తూరు, అనంతపూర్ జిల్లాలలో గోపాలమిత్ర రాకముందే ప్రారంభించడం జరిగింది. గోపాల మిత్ర ఆలస్యంగా ప్రారంభమయింది. కంపేర్ చెయ్యడానికి అవకాశం లేదు. అయితే ఆ రోజున టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేసుకున్నాము. జె.కె. ట్రస్ట్ ఏర్పాటు చెయ్యకముందే ఏర్పాటు చేసిన టెక్నికల్ కమిటీ రిపోర్టు ఆధారంగా, అదే రకంగా మధ్యప్రదేశ్‌లో ఆ ప్రభుత్వం ఇదే జె.కె. ట్రస్ట్‌కు అగ్రిమెంట్ ఇచ్చిన దానిని ఆధారంగా చేసుకుని, రెండిటినీ కలిపి, ఏ విధంగా నిర్ణయించాలో, అదే విధంగా నిర్ణయించడం జరిగింది తప్ప అదనంగా ఆయన ఇచ్చిన కాకిలెక్కలు కరెక్ట్ కాదు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః అధ్యక్షా, నేను ప్రొటెస్ట్ తెలుపుతున్నాను. కాకిలెక్కలు అంటున్నారు. వారిని క్లారిఫై చెయ్యమనండి. నేను తప్పు ఫిగర్స్ ఇస్తున్నాను అనేదానికి చెప్పమనండి. గవర్నమెంట్‌కు ఎంత ఖర్చవుతోంది? 924 సెంటర్స్ నడుస్తున్నాయి. రు.9 కోట్లు ఎక్సెస్ ఇచ్చి, కాకి లెక్కలు అంటే ఎట్లా? మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ బావిలో దూకితే వీరూ దూకుతారా? వారు ఇస్తున్నారు అంటే ఇవ్వనివ్వండి. మనం ఎందుకు చెయ్యాలి? మన గవర్నమెంట్‌లోనే 924 సెంటర్స్ నడుస్తుంటే అంత వ్యత్యాసం ఎందుకు ఉండాలి? నా ఫిగర్స్ తప్పయితే క్లారిఫై చెయ్యమనండి. కాకిలెక్కలు అంటే ఎట్లా? వారిని సరిగ్గా చెప్పమనండి.

శ్రీ నిమ్మల క్రిష్టప్పః మేడమ్, నేను స్పష్టంగా చెప్పాను. మనం కూడా టెక్నికల్ కమిటీ వేసుకున్నాము. దాని ఆధారంగానే ఇచ్చాము తప్ప కాకుండా కాదు. గోపాలమిత్ర కూడా ఉంది. రీసెంట్‌గా దానిని ఇంప్లిమెంట్ చేస్తున్నాము. ఎన్ని ప్రెగ్నెన్సీలు వస్తాయో, ఎంత ఇవ్వాలో అనేది నిర్ణయించాము. గోపాలమిత్రకు నియమ నిబంధనలు పెట్టలేదు. ఎందుకంటే అది క్రొత్త స్కీము. కానీ జె.కె. ట్రస్ట్‌కు చాలా నియమ నిబంధనలు ఏర్పాటు చేసుకున్నాము. ఒకసారి రు. 134 కోట్లు ఖర్చు చెయ్యాలని 5 సంవత్సరాలలో గోపాల మిత్రకు స్కీము తయారు చేశాము. రెండు కోట్లు పాప్యులేషన్‌లో ఫీడబుల్ పాప్యులేషన్ 92 లక్షలు ఉంటే మనకి గల 64 లక్షల యానిమల్స్‌కు రు. 134 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశాము. దాని ప్రకారంగా కూడా లెక్క వేసుకుంటే తేడా ఉండదని మనవి చేస్తున్నాను.

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః స్పెసిఫిక్ ఆన్సర్ రాలేదు. ఒకటే రకమైన ప్రోగ్రాం.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి ః మేడమ్, పశువులకు కృత్రిమ గర్భధారణ గురించి పోయిన సెషన్‌లో కూడా గోపాలమిత్ర గురించి మంత్రిగారు చెప్పారు. అది కేంద్ర ప్రభుత్వ స్కీము. దానిని ఇక్కడ అమలు చేస్తున్నారు. అక్కడ కూడా టెక్నికల్ కమిటీ ఎవాల్యుయేట్ చేసి ఉంటారు. ఖర్చును ఫిక్స్ చేశారు. మెంబర్ ప్రశ్న ఖచ్చితంగా అడిగారు. జె.కె ట్రస్ట్ వారు చేసే దానికి ఎంత ఖర్చవుతుంది, అదే గోపాల మిత్రలో ఎంత ఖర్చవుతుంది అని అడిగారు. ఆయన కాలిక్యులేట్ చేశారు. గోపాల మిత్రలో అయ్యే ఖర్చు, జె.కె ట్రస్ట్‌లో అయ్యే దానితో కంపేర్ చేస్తే, జె.కె ట్రస్ట్ ప్రోగ్రాంలో ఒక ప్రెగ్నెన్సీకి రు. 856 రు. అవుతుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి గోపాలమిత్ర స్కీములో అయితే రు. 135 అవుతుంది. తేడా చాలా ఎక్కువగా ఉంది అని మంత్రిగారు ఒప్పుకోకుండానే, ఒప్పుకున్నారు. జె.కె ట్రస్ట్ ముందు వచ్చింది, గోపాల మిత్ర తరువాత వచ్చింది. టెక్నికల్‌గానే ఎవాల్వ్ చేశామన్నారు. టెక్నికల్ కమిటీ తప్పు చేసిందా? తప్పు చేస్తే, అదనంగా చెల్లించిన రు. 856 కోట్లు జె.కె ట్రస్ట్ నుండి వెనక్కి తీసుకుంటారా? ముందే అయిన ప్రోగ్రాం అంటే అధికారుల మీద చర్య తీసుకుంటారా? టెక్నికల్ కమిటీ అందుకు పూరి బాధ్యత

వహించాలి. ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించింది. ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతోంది కనుక రికవరీ చేస్తారా? లేక టెక్నికల్ కమిటీ మీద చర్య తీసుకుంటారా?

శ్రీ నిమ్మల క్రిష్టప్పః అధ్యక్షా, మనం ఇస్తున్న రు. 856 కోట్లు జె.కె ట్రస్ట్‌కు చెల్లిస్తున్న దానిలో కేవలం ఎ.ఐ ప్రోగ్రాంకు 60 శాతం మాత్రమే ఖర్చు చెయ్యాలనే నిబంధన ఉంది. దాని ప్రకారంగా రు. 500 కోట్లు మాత్రమే ఎ.ఐ సెంటర్స్‌కు ఖర్చు చేస్తున్నారు. మిగతా 40 శాతం వేరే యాక్టివిటీస్‌కు ఖర్చు చేయడం జరుగుతోంది.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః మంత్రిగారు మిస్‌లీడ్ చేస్తున్నారు. జి.వొ ఉంది.

శ్రీ నిమ్మల క్రిష్టప్పః 60 శాతం మాత్రమే ఎ.ఐకు. మిగతాది ఇతర యాక్టివిటీస్‌కు ఖర్చు చేస్తున్నాము. మనకు ఇచ్చిన అగ్రిమెంట్‌లోనే ఉంది. బహుశా వారికి ఇచ్చిన దానిలో లేకపోవచ్చు. ఆ రకంగా చూస్తే రు. 514 కోట్లు మాత్రమే ఎ.ఐకు ఖర్చు చెయ్యడం జరుగుతోంది.

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః మంత్రిగారు పూర్తిగా సభను మిస్‌లీడ్ చేస్తున్నారు. జి.వొ ఉంది. కండిషన్స్ టేబుల్ మీద పెట్టారు. వాటిలో 60 శాతం అని చెప్పలేదు. చెప్పకుండా, ఇప్పుడు క్రొత్త విషయాన్ని బయట పెడుతున్నారు. 60 శాతం అన్నా కానీ గోపాలమిత్ర కంటే జె.కె ట్రస్ట్‌కు ఒక్కొక్క ప్రెగ్నెన్సీకి ఎక్కువ ఇస్తున్నారు. ఈ డబ్బు రికవరీ చేస్తారా? ఈ ట్రస్ట్ అసలు ఎవరిది? ఎందుకు వారికి ఇవ్వవలసి వచ్చింది? ప్రభుత్వమే వారిని అడిగిందా? లేక వారే ప్రభుత్వాన్ని అప్రోచ్ అయ్యారా? ట్రస్ట్ ఎవరిదో చెప్పండి. ప్రజాధనం. ఖచ్చితంగా వారు డైరెక్ట్‌గా ఒప్పుకోవడం లేదు కానీ ఇన్‌డైరెక్ట్‌గా ఒప్పుకుంటున్నారు. జె.కె ట్రస్ట్‌కు ఇచ్చింది రికవరీ చేస్తారా? ఎవాల్యుయేట్ చేసిన టెక్నికల్ కమిటీ మీద ఏం చర్య తీసుకుంటారు? 60 శాతం ఖర్చు చెయ్యాలని మీరు ఇచ్చిన దానిలో ఎక్కడ ఉందో చెప్పమనండి. జి.ఓ. ఇక్కడే ఉంది, కండిషన్స్ టేబుల్ మీద పెట్టారు. 60 శాతం అన్నా కూడా గోపాలమిత్ర కంటే ఎక్కువే.

శ్రీ నిమ్మల క్రిష్టప్పః అగ్రిమెంటులో కొన్ని ముఖ్యమైన విషయాలు మాత్రమే ఉంచడం జరిగిందని చెప్పాను. పూర్తి అగ్రిమెంట్‌లో 60 శాతం మాత్రమే ఎ.ఐ ప్రోగ్రాంకు ఖర్చు చేసే నిబంధన ఉంది. సభ్యులకు ఇచ్చిన దానిలో అది లేకపోవచ్చు.

(అంతరాయం)

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః పూర్తి అగ్రిమెంట్‌ను పెట్టాలి కదా?

శ్రీ నిమ్మల క్రిష్టప్పః ముందే చెప్పాను. కొన్ని ముఖ్యమైన విషయాలు మాత్రమే పెట్టాము అన్నాను. అన్నీ పెట్టాము అని అనలేదు. వాటిలో ఇది లేకపోవచ్చు. కానీ రు. 856 లక్షలలో 60 శాతం మాత్రమే ఎ.ఐకు ఖర్చు చెయ్యాలని మిగతాది అదనపు సేవలకు ఖర్చు చెయ్యాలని ఉంది.

ఉ. 9.40

రెండవది – గోపాలమిత్ర ఇది మీరు కాలిక్యులేట్ చేసుకోండి. తేడా ఉండదు. కావాలంటే గంటసేపు వచ్చి కూర్చోండి. పెట్టుబడి ఖర్చులు జీతాలు అన్నీ లెక్కలు చెబుతాము. తేడా ఉంటే అప్పుడు మీరు చెప్పిన దానికి కట్టుబడి ఉంటాను అని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి:– క్వశ్చన్ చూడండి మేడమ్.

మేడమ్ స్పీకర్:– మైసూరా రెడ్డి గారూ మంత్రి గారు ఆన్సర్ చెప్పారు కదండీ.

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి:– పర్టిక్యులర్‌గా ఫైనాన్స్‌కు సంబంధించి ప్రశ్న ఉంది. It specifically says that "whether it is a fact that the Government has allocated Rs.11.00 crores for the establishment of artificial insemination centres to a private project in Chittoor and Ananthapur Districts, under Cattle Breeding Improvement Programme to be implemented by M/s. JK Trust Gram Vikas Yojana." ఆ క్లాజు పెట్టకుండా మిగతా క్లాజులు పెట్టుకున్నారు అంటే మీరు పర్పస్‌ఫుల్‌గా సభను తప్పుదారి పట్టిస్తున్నారు. ప్రజా ధనం దుర్వినియోగం జరిగింది. జె.కే ట్రస్టు కు మీకు ఏమిటి సంబంధం? మీరు సమాధానం చెప్పలేదు. జే.కె ట్రస్టు ప్రభుత్వం దగ్గరకు వచ్చిందా? ప్రభుత్వం జె. కె. ట్రస్టు దగ్గరకు వెళ్లిందా? ఈ జెకె ట్రస్టు ఎవరిది? సైమల్టేనియస్‌గా రెండు ప్రోగ్రామ్స్ జరుగుతుంటే దాదాపు ఎన్ని రోజులుగా ఈ ప్రోగ్రామ్ జరుగుతున్నది? గోపాల మిత్ర ప్రోగ్రామ్ ఒకవేళ వెనుక వచ్చి ఉండవచ్చు. ఎందుకు ఎవాల్యుయేట్ చేయలేక పోతున్నారు? దీనిని ఎవాల్యుయేట్ చేసి ప్రభుత్వ ధనం దుర్వినియోగం జరుగుతుంటే ఎందుకు చెక్ చేయలేకపోతున్నారు? దానికి సమాధానం చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– ఇప్పుడే నాకు డిపార్టుమెంట్ ఇన్‌ఫర్మేషన్ అధ్యక్షా. మామూలు ప్రెగ్నెన్సీ అయితే గవర్నమెంట్ అయితే రు.465 లు అవుతుంది. రు.135 లు కరక్టు కాదు. అదే విధంగా వారికి రు.865 లు ఇచ్చినా 60 శాతం ఏఐ కి, 40 శాతం ఎక్స్‌టెన్షన్ వర్క్‌కి ఏ విధంగా లెక్క వేసుకున్నా రు.514 లు అవుతుంది.

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి:– రు.100 లు ఎక్కువ అవుతుంది కదా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– వినండి. వినకపోతే ఎట్లా? మైండ్‌లో ముందుగానే అనుకుని ఇట్లా అని చెబితే ఎట్లా? చెప్పేది విన్న తరువాత కదా మాట్లాడవలసింది.

అదే మాదిరిగా ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్‌కు రు.514 లు పడుతుంది. దానికంటే ఎక్కువ పోయినప్పుడు దానిలో సగం ఇస్తారు. ఆ విధంగా రు.428 లు వస్తుంది. ఓవరాల్‌గా ఆ సెంటర్‌లో ప్రాక్టీస్ చూసుకుంటే మనం చేసేది పెద్ద డిఫరెన్స్ లేదు. రెండూ ఒక్కటే కాస్ట్ అవుతాయి. అది వాస్తవం అని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– ఎప్పుడు ముఖ్యమంత్రి గారు మా మైండ్ సెట్స్ పనికి రావు అనే పద్ధతిలో మాట్లాడతారు. మేము ఏది మాట్లాడినా ప్రీడిటర్‌మిన్ మైండ్‌తో వచ్చాము అంటారు. మాకు అర్థం కాని విషయాలు చెప్పవలసిన అవసరం ముఖ్యమంత్రి గారికి ఉంది. ప్రభుత్వానికి ఉంది. మా సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఇప్పటికి కూడా జవాబు రావడం లేదు. అసలు జెకె ట్రస్టు ఎవరిది? జెకె ట్రస్టు మీ దగ్గరకు వచ్చిందా? మీరు జెకె ట్రస్టు దగ్గరకు వెళ్లారా? అసలు మొత్తం వ్యవహారం ట్రాన్స్‌పరెంట్‌గా జరిగిందా? మీరు టెండర్స్ పిలిచారా, లేదా? ఈ రోజుకైనా కూడా మీరు వరల్డ్ బ్యాంక్ నార్మ్స్‌తో ఏదో ఒక విధంగా ప్రైవేటైజేషన్ అనే కార్యక్రమం చెప్పి దోచుకు తినే కార్యక్రమాలు చేసి మీరు ఈ ప్రైవేటు సంస్థలతో భాగం

పంచుకుంటున్నారు తప్ప మరొకటి కాదు. మామూలుగా ప్రభుత్వం చేసే ఈ కార్యక్రమంలో ఈ పని చేయడానికి రు. 1.92 కోట్లు అవుతుంది. మీరు రు.9.00 కోట్లు అధికంగా పే చేశారు. రు.11.00 కోట్లలో రు.1.92 కోట్లుపోతే రు.9.00 కోట్లు అడిషనల్‌గా పే చేశారు అన్నది నిర్వివాదాంశం. నేను అడుగుతున్నాను. మీరు వెటర్నరీ డాక్టర్లను పెట్టండి. వెటర్నరీ హాస్పిటల్స్ ఖాళీగా ఉంటున్నాయి. మీరు వెటర్నరీ ఉద్యోగస్థులను ఎంప్లాయ్ చేసుకోరు. రిటైర్డ్ పర్సన్స్‌ను టెంపరరీగా తీసుకుంటారు. టోటల్‌గా గవర్నమెంట్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. Madam Speaker, there is a saying which tells that " call the dog mad before you kill it." మొత్తం ప్రభుత్వ వ్యవస్థను నిర్వీర్యం చేసే కార్యక్రమంలో భాగం తప్ప మరొకటి కాదు. ఏ లెక్కన చూసినా దీనికి ఎక్కువ పే చేస్తున్నారు. దీనికి కారణం ఏమిటి? మాట్లాడితే టెక్నికల్ కమిటీ అంటారు. ఆ టెక్నికల్ కమిటీ ఇచ్చిన రిపోర్టు తప్పయితే ఎందుకు చర్య తీసుకోరు? కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేసి ఇచ్చిన పథకం. గోపాలమిత్ర పథకానికి దానికి వ్యత్యాసం ఉంటే ఇంత పెద్ద ఎత్తున దోపిడీలు జరుగుతుంటే ఎవరెవరు భాగస్తులో తేల్చవలసిన అవసరం ఈ సభకైతే తప్పకుండా ఉందని సవినయంగా మనవి చేస్తున్నా ను.

శ్రీ ఎన్. క్రిష్టప్ప:- జెకె ట్రస్టు వారు అంతకు ముందు మధ్యప్రదేశ్‌లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

(అంతరాయం)

చెప్పేది వినండి. పూర్తి అయిన తరువాత మాట్లాడండి. మధ్యలో ఎందుకు మాట్లాడతారు? నేను చెప్పేది వినండి. ఒకసారి ముఖ్యమంత్రి గారు బిలాస్‌పూర్ జిల్లాలో గోపాల్‌నగర్ అన్న విలేజ్‌కు వెళ్లారు. వారు చేస్తున్న కార్యక్రమాల పట్ల ఆసక్తి కలిగి మన రాష్ట్రంలో ముందు కొన్ని ప్రాం తాలలో ప్రారంభించి రైతుల స్పందన గురించి తెలుసుకున్న తరువాత మళ్లీ రెండు జిల్లాల్లో అప్పచెబుదామన్న విషయాన్ని ఆలోచన చేశారు. మొట్టమొదటిగా కుప్పంలో 1980 లో 10 సెంటర్స్ ప్రారంభించారు. 10 సెంటర్స్ ప్రారంభించిన తరువాత రైతులలో విశేషమైన స్పందన వచ్చింది. ఎప్పుడైతే రైతులలో స్పందన వచ్చిందో తరువాత ఈ కార్యక్రమం బాగా నిర్వహిస్తున్నారనే అభిప్రాయానికి ముఖ్యమంత్రి గారు వచ్చి రెండు జిల్లాల్లో బ్యాక్‌వర్డ్ డిస్ట్రిక్ట్ అయిన రాయలసీమ, చిత్తూరులలో 150 సెంటర్స్‌లో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది అని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకు వస్తున్నాను. ప్రప్రథమంగా 10 సెంటర్స్ ప్రారంభించి తెలుసుకున్న తరువాత ఈ కార్యక్రమం చేశాము. అంతే తప్ప వేరే విధంగా ఆలోచన చేయలేదని తెలయజేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి:- మేడమ్ స్పీకర్, అడ్వాన్స్ ఇచ్చిన రు.3.82 కోట్లు గురించి చెప్పడం లేదు. అడ్వాన్స్ రు.3.82 కోట్లు జెకె ట్రస్ట్‌కు పే చేశారు. మళ్లీ రు. 514 అంటున్నారు. ఇంకో 50 సెంటర్స్ ఓపెన్ చేయడానికి ఆదిలాబాదులో ఏర్పాటు చేశారు. మీకు పక్షపాతం లేకుండా ఉంటే గోపాలమిత్ర బాగా జరుగుతుంటే 924 సెంటర్స్ ఓపెన్ చేసిన తరువాత మళ్లీ ఫైవ్ ఇయర్ ప్రోగ్రామ్ క్రింద 3200 సెంటర్స్ 3 సంవత్సరాలలో చేస్తామని మంచి ప్రోగ్రామ్ గవర్నమెంట్ తీసుకున్న తరువాత మళ్లీ ఎందుకు జెకె ట్రస్టుకు ఇస్తున్నారు? వారికి ఎక్కువ డబ్బు ఇవ్వడానికి మీకు ఏమి ఇంటరెస్టు? 50 సెంటర్స్ ఆదిలాబాదులో స్టార్ట్ చేస్తున్నారు. రు.9.00 కోట్లు ఎక్సెస్ పే చేశారు. ముఖ్యమంత్రి గారిని వారు మిస్‌లీడ్ చేస్తున్నారు. మీకు ఫిగర్స్ గోపాలమిత్ర ఎంత వస్తుంది? ఎంత ఖర్చు అవుతుంది? మీరు ఎంత ఇస్తున్నారు? దయచేసి కనుక్కుని చూడండి. I do not like the Chief Minister to mislead the House.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఇక్కడ సెక్రటరీ గారు ఉన్నారు. అది ఇంటరాక్ట్ అయి చెబుతున్నాను. దయచేసి దీనిని కూడా ఎవరెవరో దోచుకున్నారని రాజకీయం చేయవద్దు.

(అంతరాయం)

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- అన్నీ రాజకీయాలు అంటే ఎట్లా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– మైసూరా రెడ్డి గారూ వినండి. మీరు చెప్పినప్పుడు మేము విన్నాము. మీ లీడర్‌గారు మాట్లాడితే విన్నాము. దయచేసి కూర్చోవాలి.

(అంతరాయం)

ఎస్ వుయ్ విల్ ప్రూవ్ ఇట్. కూర్చోండి దయచేసి. అన్నిటికీ మాట్లాడతారు. ఏదైనా సమాధానం కావాలంటే చెప్పవచ్చు. ప్రతి దానికి దేశంలో ఉండే కంపెనీలు అన్నీ మావే అన్నట్లు, దానిని దోచుకు తింటున్నారు అంటే – ఆ కక్కుర్తి టిడిపి కి పట్టలేదు. అది ఏమైనా ఉంటే మీకే ఉంది. అందుకే మమ్మలను ఇక్కడ కూర్చోబెట్టారు. మిమ్ములను అక్కడ కూర్చోబెట్టారు. గవర్నమెంట్ గోపాలమిత్ర ఉంది రు.465 లు ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్‌కు పడుతుంది. అదే విధంగా వీరికి ఇచ్చే దానిలో ........

(అంతరాయం)

అదే చెబుతున్నాను. అదే మాదిరిగా వీరికి ఇచ్చే దానిలో రు.850 లు ఇస్తే 60 శాతం ఏఐకి ఇస్తారు. ఎక్స్‌టెన్షన్ వర్క్‌కి 40 శాతం ఇస్తే 60 శాతం ఆర్టిఫిషియల్ ఇన్సిమినేషన్‌కు ఇస్తున్నారు. ఇప్పుడు దాని వల్ల రు.515 లు ఒక్క ఏఐకి పడుతుంది. అదే కాకుండా ఇందులో 80 శాతం దాని కంటే ఎక్కువ అచీవ్ చేస్తే ఆటోమ్యాటిక్‌గా దానిలో సగం వస్తుంది. ఆ విధంగా ఇంకా ఎక్కువ తగ్గవచ్చు. ఆ విధంగా ఆలోచన చేస్తే 80 కి మించితే రు.428 లు వస్తుంది. మనది రు.465 లు అవుతుంది. ఓవరాల్‌గా తీసుకుంటే దానికి దీనికి కాస్ట్ డిఫరెన్సు లేదు. రెండూ సమానం అవుతాయి. దయచేసి అర్థం చేసుకోండి. ఈరోజు గోపాల మిత్ర 950 ఓపెన్ చేశాము. 3500 సెంటర్స్ కావాలంటే ఇంకా పెద్ద ఎత్తున పోవలసిన అవసరం ఉంది. ఈ రోజు ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ క్రింద రాష్ట్రంలో ఎక్కడైతే బ్యాక్‌వర్డ్ ఏరియాస్ ఉన్నాయో అక్కడ దీనిని పెద్ద ఎత్తున తీసుకు పోవాలి. గవర్నమెంటాఫ్ ఇండియా ఒక స్కీమ్ ఇచ్చింది. ఆ విధంగా 3500 సెంటర్స్ పోవాలి. 939 మాత్రం యాజ్ ఆన్ టుడే దానిలో గోపాలమిత్ర పోయాము. ఈ సిమిలర్ ప్రాజెక్టులు మీరు ఆలోచిస్తే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ కంటే ఇక్కడ ఇంకా తక్కువ వచ్చింది. మధ్యప్రదేశ్‌లో 700 సెంటర్స్ పెట్టుకుంటే మనం మినిమమ్ 850 పెట్టుకుని ఆ విధంగా ఆల్ స్టాండర్డ్స్ మధ్యప్రదేశ్‌లో ఏదైతే ఇచ్చారో దాని కంటే స్ట్రింజెంట్‌గా పెట్టుకున్నాము.

ఉ. 9.50

ఇంకా గట్టిగా పెట్టి జెకె ట్రస్ట్‌కు యిచ్చాము తప్ప మరొకటి కాదు. సిమిలర్ ఆర్గనైజేషన్స్ దేశంలో చాలా వున్నాయి. భారతీయ ఆగ్రో ఇండస్ట్రీస్ ఫౌండేషన్ కర్నాటకలో, మహారాష్ట్రలో ఆపరేట్ చేస్తోంది. యంపిలో యుపిలో యింకా చాలా రాష్ట్రాల్లో ఆపరేట్ చేస్తోంది. పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం తీసుకున్నప్పుడు ప్రైవేట్‌గా కొన్ని యిచ్చిన మాట వాస్తవం . రెండూ కంపేర్ చేస్తే డిఫరెన్స్ లేదు. సిమిలర్ ఆర్గనైజేషన్స్ దేశంలో పని చేస్తున్నాయని తెలియజేస్తున్నాను.

డా. యం . వి. మైసూరారెడ్డి: ప్రతి విషయం రాజకీయం చేస్తున్నామంటారేమిటండీ?మేము ప్రశ్న వేశాము. నిర్వచనం చెప్పమనండి. ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయినప్పుడు, సద్వినియోగం కానప్పుడు అడిగే హక్కు మాకు నూటికి నూరు పాళ్లు వుంది. మా హక్కులను తాము పరిరక్షిస్తారనే సంపూర్ణ విశ్వాసం మాకు వుంది. మమ్ములను త్రెట్ చేస్తూ గెశ్చర్స్‌తో మాట్లాడితే మాకు భయం వేస్తోంది ఎక్కడ కొట్టేస్తారో అని. వారు సమాధానం యివ్వాలి . మేము ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులమే గాని మహారాష్ట్ర, కర్నాటక, మధ్యప్రదేశ్ శాసనసభ్యులం కాదు. వారు ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి. మాకు ఆ గౌరవం వుంది. మేము ప్రశ్న అడిగాము. మేము ఎమోషన్‌తో యిరిటేట్ కావడం లేదు. జెకె, గోపాల్ మిత్ర ప్రోగ్రామ్స్ జరుగుతున్నాయి. 'గోపాల్ మిత్ర ' అనే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రోగ్రామ్ జరుగుతున్నప్పుడు జెకె ట్రస్ట్‌కు ఎందుకు యిచ్చారు? మంచి ప్రోగ్రామ్ అని మంత్రిగారు సమాధానం చెప్పారు. టెక్నికల్ కమిటీ విషయంలో తప్పుదారి పట్టించినందుకు ఏమి చర్య తీసుకుంటారు అని

అడిగితే సమాధానం రాలేదు. మరొక విషయం ఏమంటే ఇచ్చిన ప్రోగ్రామ్‌కు సంబంధించి డబ్బు ఎక్కువ వుందని ఒప్పుకోకుండానే ఒప్పుకున్నారు. అదిలాబాదులో ప్రైవేట్ ట్రస్ట్‌కు ఎందుకు ఎక్స్‌ట్రా యిచ్చారని అడిగితే ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పకుండా మమ్మల్ని బెదిరిస్తూ బుకాయించడం చాలా తప్పు. అధ్యక్షా, మా హక్కులను మీరు రక్షించాలి. ఏ మాట మాట్లాడినా 'రాజకీయం' చేస్తున్నాము అని చెప్పడం ఏమిటి? రాజకీయాల్లో వుంటూ రాజకీయం చేయకుండా గాంధీ మహాత్ముడిలా వున్నానని ఆయనకు ఆయనే అనుకుంటే మేము ఏమీ చేయలేము.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీరూ విన్నారు. మైసూరారెడ్డిగారు అడిగారు. కిరణ్‌కుమార్ రెడ్డిగారు, ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ' ఇది ఎవరి ట్రస్ట్? ఎవరు డబ్బు తిన్నారు? ఎవరు బొక్కారు ' అంటూ మాట్లాడడం మీరు కూడా విన్నారు. ఆ రకంగా మాట్లాడినప్పుడు జవాబు చెప్పే అధికారం మాకు వుంది.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

ఒక విషయం గుర్తు పెట్టుకోండి. రికార్డ్స్ వెరిఫై చేసుకోండి. వారు మాట్లాడిన తరువాతే సమాధానం చెప్పాము. సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నాము. వారు ఆరోపణలు చేసినప్పుడు వాస్తవాలు చెప్పవలసిన అవసరం వుంది కాబట్టి చెప్పాను తప్ప మరొకటి కాదు. మనం ఆల్ ఇండియా లెవెల్‌లో ఎందుకు కంపేర్ చేశామంటే 3500 సెంటర్స్‌లో స్టాఫ్ తక్కువగా వున్నారు. 3500 సెంటర్స్‌లో కావలసినంతమంది వెటనరీ డాక్టర్స్ యిప్పటికే లేరు. రెండూ కంపేర్ చేసుకుంటే ఈక్వల్‌గా అవుతోంది. ఆ విధంగా కాంపిటీషన్ కూడా వుంటుంది. అదే రిపోర్టు వచ్చినప్పుడు ఆ రకంగా వారికి కూడా యిస్తే బాగుంటుందని ఎంకరేజ్ చేస్తున్నాము. మరలా ఎగ్జామిన్ చేస్తాము. ఏమాత్రం ఎక్కువ వున్నా ఎంకరేజ్ చేసే పరిస్థితి లేదు. దానికంటే బెటరే తప్ప మరొకటి కాదు.

డా. యం .వి. మైసూరారెడ్డి: హౌస్ కమిటీ లేదా ఆల్ పార్టీ కమిటీ వేయండి. మీ చిత్తశుద్ధిని నిరూపించుకోండి. రెండు ప్రోగ్రామ్స్‌లో తప్పొప్పులను గురించి ఎంక్వయిరీ చేయించండి. If the Government is not at fault, if it is transparent, let them constitute a House Committee.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వానికి జవాబు చెప్పడం చేతగాకపోతే ప్రతి విషయంలో మేము రాజకీయం చేస్తున్నామని చెప్పడం జరుగుతోంది. ' రాజకీయం చేయడం' అనే పదానికి నిర్వచనం ఏమిటో ముఖ్యమంత్రిగారు చెప్పాలి. అధ్యక్షా,'' మోసగించడం, దోపిడీ చేయడం మాకు చేతకాదు. మీరు చేశారు కాబట్టే ఆపక్కన కూర్చున్నారు '' అని ముఖ్యమంత్రి మమ్మల్ని అంటున్నారు. ఎవరెవరి చరిత్రలు ఏమిటో అందరికీ తెలుసు. దాని గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఆయన ఎక్కడి నుండి మొదలు పెట్టి ఎక్కడికి వచ్చాడో, మేము ఎక్కడ మొదలుపెట్టి ఎక్కడ వున్నామో ప్రపంచానికి తెలుసు. తొందర ఎందుకు? ఇప్పటికీ ఎక్స్‌టెన్షన్ వర్క్, ఎక్స్‌టెన్షన్ వర్క్ అని అంటున్నారు. 40 శాతం ఎక్స్‌టెన్షన్ వర్క్ అని వారు చెబుతున్నారు. ఆ ఎక్స్‌టెన్షన్ వర్క్ ఏమిటి? దీనికి సంబంధించిన టెండర్స్ పిలిచారా? జెకె ట్రస్ట్ మీ దగ్గరకు వచ్చిందా? మీరు జెకె ట్రస్ట్ దగ్గరకు వెళ్లారా? వారికి మీకు వున్న అండర్‌స్టాండింగ్ ఏమిటి? వాటికి జవాబు లేదు. There is absolute no transparency. ఈ ప్రభుత్వం తొమ్మిది కోట్ల రూపాయలు అధికంగా చెల్లించినట్లుగా కళ్లకు కట్టినట్లుగా తేటతెల్లం అవుతోంది. అన్ని విషయాలు బయటకు రావాలంటే హౌస్ కమిటీ వేయడానికి ఒప్పుకోండి. మెజారిటీ సభ్యులు వారి పార్టీ వారే వుంటారు. హౌస్ కమిటీకి ఒప్పుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఎక్స్‌టెన్షన్ వర్క్ అన్నప్పుడు ఇన్‌ఫెర్టిలిటీ కేసెస్ , ఫస్ట్ ఎయిడ్ కేసెస్, డివార్మింగ్ కేసెస్, వేక్సినేషన్ కేసెస్ అన్నీ వున్నాయి. గోపాలమిత్ర కాన్సెప్ట్‌లో ఆ ఏరియాకు సంబంధించిన వారికి మోటర్ బైక్ యిచ్చి, ప్రతి యానిమల్‌ను చెక్ చేయడం, అక్కడి వారికి కనీస ఎడ్యుకేషన్ యివ్వడం మొదలైన చేయవలసిన పనులన్నీ కరెక్టుగా చేస్తున్నారు. యానిమల్స్‌కు ఎఐ కోసం ఫోన్స్ వచ్చినప్పుడు యిమీడియేట్‌గా పోవడం, పర్‌ఫెక్ట్‌గా రూట్ పెట్టుకొని నాలుగైదు విలేజెస్‌కు కంటిన్యుయస్‌గా తిరుగుతూ రైతులను ఎడ్యుకేట్ చేసే పరిస్థితికి వచ్చారు. జెకె ట్రస్ట్‌కు 23,543 కేసులకు గాను ఒక కోటి 45 లక్షల 26 వేల 404 రూపాయలు పే చేశారు. ఇది వాస్తవం అని చెబుతూ వుంటే, మొత్తం జరిగిందంతా అన్యాయం కాబట్టి హౌస్ కమిటీ వేయండి అని అడుగుతున్నారు. దీనికంటే ఎక్కువ ఖర్చు హౌస్ కమిటీకి అవుతుంది. వారు లేనిపోని అపోహలు క్రియేట్ చేస్తున్నారు. ఇది కంటిన్యుయస్ ప్రోగ్రామ్. కావాలంటే వారు వెరిఫై చేసుకోవచ్చు. అన్నిటికి హౌస్ కమిటీ వేయడం, లేనిపోని అనుమానాలు క్రియేట్ చేయడం సబబు కాదు.

డా. యం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, ఆన్సర్‌లో రు. 3 కోట్లు అడ్వాన్స్ అని చెప్పారు. ఇప్పుడు ఒక కోటి రూపాయలని అంటున్నారు. రు. 3 కోట్లు అడ్వాన్స్ యిచ్చినట్లు ఆన్సర్‌లో వుంది. ప్రభుత్వం శాసనసభకు యిచ్చిన సమాధానంలో రు. 3 కోట్లు అడ్వాన్స్ యిచ్చినట్లుగా ఒప్పుకొని, ఇప్పుడు కోటి రూపాయలు అని చెప్పడం అనేది ఖచ్చితంగా ఈ సభను తప్పుదారి పట్టించడమే అవుతుంది. హౌస్‌కమిటీ వేయమనండి, ఒక్క సిట్టింగ్‌లో తేల్చేస్తాము.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: నేను యాక్చ్యువల్ పేమెంట్ గురించి చెప్పాను. వారు ప్రతి ఒక్కటి ట్విస్ట్ చేస్తే ఏమీ చేయలేము. 23,543 కేసులకు ఒక కోటి 26 వేల 404 రూపాయలు పే చేశారు. అడ్వాన్స్ రు. 2 కోట్లు యిచ్చారు. అది కూడా కొంత ఖర్చు చేసుకుంటారు. అగ్రిమెంట్స్ అన్నీ వున్నాయి. అధ్యక్షా, అడ్వాన్స్ పేమెంట్ కాదు. అడ్వాన్స్ అడ్వాన్సే. పేమెంట్ గురించి చెప్పాను. మైసూరారెడ్డిగారు తన తెలివితేటలతో వక్రీకరించి అది వేరు, ఇది వేరు అని మాట్లాడడం సరి కాదు. అడ్వాన్సు ఏదయితే యిచ్చారో అది ఎప్పటికప్పుడు , ప్రతి సంవత్సరం ప్రోగ్రెస్ ఆఫ్ వర్క్ ప్రకారం అడ్జస్ట్ చేస్తారు. అది అగ్రిమెంట్. అగ్రిమెంట్ క్లియర్‌గా వుంది. మీరు అడిగారు కాబట్టి సెక్రటేరియట్ నుండి సమాచారం తెప్పించి యిప్పటికిప్పుడు చెప్పాము. మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. మంత్రిగారిని వారి ఛాంబర్‌లో కలిస్తే అన్ని ఫ్యాక్ట్స్ చెబుతారు.

( ఇంటరప్షన్స్ )

మేడమ్ స్పీకర్: ఇప్పటికే అరగంటకు పైగా దీని మీద డిస్కషన్ జరిగింది. I had given ample time for the Members. Kindly understand. చంద్రశేఖర్‌గారూ, దయచేసి అర్థం చేసుకోండి.

శ్రీ కె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, అధికారులు ఎంత అవస్థ పడుతూ యిన్‌ఫర్మేషన్ యిస్తున్నారో, సభలో స్పష్టంగా కనబడుతోంది. హౌస్‌కు యిచ్చిన రిప్లయ్‌లో రు. 3 కోట్లు అడ్వాన్స్ యిచ్చినట్లుగా సబ్‌మిట్ చేశారు. ఇది చాలా మంచి ప్రోగ్రామ్. సక్రమంగా నిర్వహించవలసిన అవసరం వుంది. ప్రభుత్వం పంతానికి పోకుండా ఒక కమిటీ వేస్తే వారికి స్టడీ చేయడానికి ఈజీగా వుంటుంది. This is a very good programme. ఈ పథకం ఎంత బాగా అమలు జరుగుతే అంత మంచిది. Why should the Government feel reluctant to constitute a House Committee? Let it be examined by a House Committee. It improves the dignity of the House.

ఉ.10.00

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు : చంద్రశేఖర్‌రావుగారు చెప్పినట్లుగా, హౌస్ కమిటీ కాదు కాని ఏడెనిమిది మంది ఎం. ఎల్. ఏ. లతో ఒక స్టడీ కమిటీ వేయండి. మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో నూ, ఇతర రాష్ట్రాల్లోనూ ఈ ప్రోగ్రామ్ చేశారు. కాబట్టి ఆ

రాష్ట్రాలకు వెళ్లి అక్కడ చూసి వచ్చి చెప్పండి ఏ రాష్ట్రంలో బాగా జరుగుతున్నదో చెప్పండి. దానిని తప్పకుండా ఇంప్లిమెంట్ చేస్తాం, దానికేమి అభ్యంతరం లేదు. హౌస్ కమిటీ వేసి, లేనిపోని సమస్యలు సృష్టించకోవడం తప్ప మరొకటి కాదు. కాబట్టి ఒక స్టడీ కమిటీ వేయండి, రికమెండేషన్స్‌ను ఇవ్వమనండి, the Government is prepared to implement it. I can call it a Study Committee. వేరే రాష్ట్రాల్లో కూడ గోపాల మిత్ర పథకం అమలు చేస్తున్నారు. వేరే ఆర్గనైజేషన్స్ కూడ చేస్తున్నాయి. కాబట్టి వీటన్నింటిని అనలైజ్ చేసుకొని, వారిని రికమండేషన్స్‌ను ఇవ్వమనండి.

శ్రీ నోముల నరసింహయ్య : ముఖ్యమంత్రిగారు ఎం.ఎల్.ఏ.లతో ఒక కమిటీ వేయమంటున్నారు. కాకపోతే హౌస్ కమిటీ అని అనడం లేదు. పేరులో మాత్రమే తేడా ఉంది. నేను తమరి ద్వారా మనవి చేసేదేమిటంటే, హౌస్ కమిటీ వేయడం వల్ల మీరు పదే పదే చెప్పే ట్రాన్స్‌పరెన్సీ బయటపడుతుంది, మీకు మంచి పేరు రావడానికి వీలు ఉంటుంది. దీంట్లో లోపాలు ఏమైనా ఉంటే రెక్టిఫై చేసుకోవడానికి హౌస్ కమిటీని వేయమని డిమాండ్ చేస్తున్నాం . వాస్తవాలు బయటకు వస్తాయి.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : ముఖ్యమంత్రిగారు శాసనసభ్యులతో ఒక కమిటీ వేయమంటున్నారు. మేము ఏమో శాసనసభ్యులతో కమిటీ వేయమంటున్నాం నాకు తెలిసి శాసనసభ్యులతో ఈ అసెంబ్లీలో వేయబడే కమిటీని హౌస్ కమిటీ అంటారు. ఆయన వేరే అనుకొంటున్నారామో నాకు తెలియదు. అధ్యక్షా, హౌస్ కమిటీ వేయవలసిన అవసరరం నూటికి నూరు పాళ్లు ఉంది. ఇప్పటికీ కూడ ఈ ఇన్‌సెమినేషన్ కార్యక్రమం ట్రాన్స్‌పరెంట్‌గా జరిగిందా అనే విషయం వెల్లడి కావడం లేదు. ఇప్పటికీ కూడ టెండర్లు పిలిచారా అంటే దానికి జవాబు లేదు. ఇప్పటికీ కూడ ఎంత అమౌంట్ అడ్వాన్స్‌గా ఇవ్వడం జరిగింది అంటే దానికి కూడ జవాబు లేదు. ఇప్పటికీ కూడ మీరు జె.కె. ట్రస్ట్ వారి దగ్గరకు వెళ్లారా, లేకపోతే జె.కే .ట్రస్టు వారే మీ దగ్గరకు వచ్చారా, వచ్చేటప్పుడు వారేమైనా సూట్‌కేసులు తీసుకొని వచ్చారా లేదా అంటే దానికీ కూడ జవాబు లేదు. కాబట్టి ఇవన్నీ తెలియవలసిన అవసరం ఉంది, ప్రపంచానికి చెప్పవలసిన అవసరం ఉంది . కాబట్టి ఎట్టి పరిస్థితిలోనూ హౌస్ కమిటీని వేయండి, మీ నీతి నిజాయితీలను నిరూపించుకోండి అధ్యక్షా . మీకు మంచి అవకాశం వచ్చింది, మీరు అవినీతిపరులు కాదని నిరూపించుకోవడానికి అవకాశం వచ్చింది, కానీయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, వారికి ఇచ్చిన సమాధానంలోనే ఉంది ఎంత అడ్వాన్స్ ఇచ్చిందీ. పశు సంవర్ధక శాఖ డైరక్టరు అవసరం కాగల మౌళిక సదుపాయాల కోసం మొదటి సంవత్సరంలో ప్రతి కేంద్రానికి రూ.2,54,800 ల మొత్తాన్ని ఇవ్వడం జరిగింది. ఆ రోజున లెక్కలన్నీ క్యాలిక్యులేట్ చేసుకొని ఏవరేజ్‌గా అడ్వాన్స్ క్రింద ఎంత అవసరమో అంత ఇచ్చారు. అప్పుడు ఇచ్చిన అమౌంట్‌ను ఇప్పుడు అడ్జస్ట్ చేసుకుంటున్నారు. దీనిని మధ్యప్రదేశ్‌లో కూడ చేశారు. అక్కడ బాగా సక్సెస్ అయింది. డిపార్టుమెంట్ పరంగా కాకుండా నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ క్రింద చేస్తే బాగుంటుందని చెప్పి వారితో నెగోషియేట్ చేయడం జరిగింది. ఆ విధంగా ఇవ్వడం జరిగింది. అందుకనే హౌస్ కమిటీ అని కాకుండా ఒక స్టడీ కమిటీగా వేయండి, సభ్యుల్ని అన్ని రాష్ట్రాలకు వెళ్లి స్టడీ చేయమనండి, ఆ రాష్ట్రాల్లో ఏమి చేస్తున్నారు , ఆంధ్ర రాష్ట్రంలో ఏమి చేస్తున్నారో చూడమనండి, ఏ రాష్ట్రంలో ఏ విధంగా చేస్తున్నారో చెప్పమనండి బాగా చేస్తున్న రాష్ట్రాన్ని చూసి మేము కూడ నేర్చుకొంటాం, అవసరమయితే జె.కె. ట్రస్ట్ తో తిరిగి నెగోషియేట్ చేసి తగ్గించవలసి వస్తే తగ్గించుకొని ముందుకు పోతామని మీకు తెలియచేసుకొంటూ, ఎట్టి పరిస్థితుల్లోనూ హౌస్ కమిటీ పేరు చెప్పి , ఈ ప్రోగ్రామ్‌ను స్టాప్ చేయడం మంచిది కాది. వేరే రాష్ట్రాల్లో స్టడీ చేసి రండి, సజెస్ట్ చేయండి, ఎక్కడ బాగుందో చెప్పమనండి వీ ఆర్ రెడీ టు ఇంప్లిమెంట్ ఇట్.

శ్రీ డి. శ్రీనివాస్ : ఒక నిమిషం అధ్యక్షా ........

మేడమ్ స్పీకర్ : ఇప్పటికే 45 నిమిషాలైంది ఒక ప్రశ్నకు. ఇట్లా అయితే ఎట్లాగండీ?

శ్రీ డి. శ్రీనివాస్ : అన్ని పార్టీల వాళ్లు కోరారు . ఇక్కడ చాల క్లియర్‌గా కనపడుతున్నది. There is some thing wrong somewhere, which the Government is also indirectly accepting it. స్టడీ కమిటీ వేయమంటున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎట్లా ఉందో చూసి స్టడీ చేయమంటున్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లడానికి మాకేమి అభ్యంతరం లేదు. మేము ఏమంటున్నామంటే ముందుగా ఈ రాష్ట్రంలో ఈ పథకం అమలు లో జరిగిన అవకతవకలు జరిగినట్లుగా చాల క్లియర్‌గా కనపడుతున్నాయి కాబట్టి వాటిని వెలికి తీయమంటున్నాం . We are not disputing with the programme. It is a very good programme. దీని అడ్వాంటేజ్‌ను అధికారులు తీసుకొంటున్నారా, లేక ఎక్కడ పొరపాట్లు జరుగుతున్నవీ తెలుసుకొని, ఆ పొరపాట్లను బయటపెట్టడానికి హౌస్ కమిటీని వేస్తే, అవకతవకలు బయటకు వచ్చిన తరువాత వేరే రాష్ట్రాలకు వెళ్లేది లేనిదీ చూద్దాం . అధ్యక్షా, వేరే రాష్ట్రాలకు మనం వెళ్లవలసిన అసరం లేదు. ఆ విషయం తరువాత చూద్దాం . మా భయమేమిటంటే, వేరే రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అధికారులు తరచుగా ఇక్కడకు వచ్చి స్టడీ చేసి వెళ్లుతున్నారని ముఖ్యమంత్రిగారు చెపుతూ ఉంటారు, అయితే వాళ్లు ఇక్కడ స్టడీ చేసి వెళ్లిన తరువాత ఆ రాష్ట్రాలు కూడ నాశనం అయిపోతాయోమోనని భయంగా ఉంది. అధ్యక్షా, స్టడీ కమిటీ అంటే ఏమిటి, హౌస్ కమిటీ అంటే ఏమిటో దయచేసి చెప్పమనండి. Kindly agree for a House Committee. What is wrong in accepting for a House Committee?

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, my good friend Mr.N.Kiran Kumar Reddy had brought to the notice of the House about the mismanagement, corruption and favouritism. These three issues have been highlighted. The Chief Minister has also given answer. We demand for a House Committee, which has more powers so that we can go to the root of the problem. What powers does a Study Group will possess? We want to work under you, Madam. Let a House Committee be formed. If the Government desires then we will go to other States also. It is only a difference of nomenclature – a Study Group or a House Committee. If he agrees for a Study Group, let him agree for a House Committee so that facts will come out and we can also give concrete proposals also.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : నేను చాల స్పష్టంగా చెప్పాను. మధ్యప్రదేశ్‌లోనూ, ఇతర రాష్ట్రాల్లోనూ వారి యొక్క అనుభవాలను చూసిన తరువాత పిలిపించాం, డిస్కస్ చేశాం . వాళ్ల కంటే బెటర్ కండీషన్స్‌తో మనం ఇవ్వడం జరిగింది. వేరే రాష్ట్రాల్లో కూడ భారతి ఆగ్రో ఇండస్ట్రీస్ వాళ్లు ఇంప్లిమెంట్ చేస్తున్నారు. కాబట్టి ఆ రాష్ట్రాల కంటె కూడ ఏ విధంగా మన రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలు చేయాలి అని అనలైజ్ చేయడం కోసమే స్టడీ కమిటీ అని అన్నాను. హౌస్ కమిటీని వేసి, ఏ రెండు, మూడేళ్లో కాకుండా వెంటనే అన్ని రాష్ట్రాలకు పోయి స్టడీ చేసి రిపోర్టు ఇవ్వమనండి. ఎక్కడ బాగో జరుగుతున్నదో చెపితే దానిని ఇంప్లిమెంట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాం తప్ప ఇంకొకటి కాదు. అయితే స్టడీ కమిటీ అనాలా లేక హౌస్ కమిటీ అనాలా ఏ పేరు అయినా పెట్టుకోండి. బయటకు వెళ్లి వచ్చి ఇమ్మీడియట్‌గా రిపోర్టు ఇవ్వమనండి. గతంలో కూడ కాంగ్రెస్ పార్టీ వాళ్లు , ఓవైసీ వాళ్లు , మేము హై టెక్ సిటీని తీసుకొని రాబోతుంటే ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకొని రావద్దని అడ్డం పడ్డారు. అయినా కూడ మేము ముందుకు పోయాం . ఈ రోజు హైటెక్ సిటీ వచ్చింది. అదే విధంగా ఐ.ఎస్.బి. కి అడ్డం పడ్డారు. అయితే అది కావాలని చెప్పి మేము ముందుకు పోయాం . ఫలితాలు వచ్చాయి. ఈ రోజున కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చూస్తూ ఉంటే, ఈ రాష్ట్రంలో ఏ అభివృద్ధి జరిగినా చూసి ఓర్వలేకుండా ఉన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం మేము సిద్ధంగా ఉన్నాం . అందుకే మీరు వేరే రాష్ట్రాలకు వెళ్లి చూసి రండి, మన కన్నా మెరుగ్గా అమలు చేస్తూ ఉంటే, దానిని ఇంప్లిమెంట్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని మరొక్కసారి తెలియచేసుకొంటున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, అంత ఆవేశం పడవలసిన పని లేదు, అంత ఆవేదన పడవలసిన పని లేదు. మేము ఏమి మాట్లాడినా మేము అభివృద్ధి నిరోధక శక్తులుగా ఆయనకు కనపడుతున్నాం. అధ్యక్షా, మేమల్లా అడుగుతున్నది ఈ రాష్ట్రంలో గోపాలమిత్ర ప్రోగ్రామ్ జరుగుతున్నది. కనీసం 9 కోట్ల రూ.లు అక్రమంగా చెల్లించబడింది అంటుంటే,

ముఖ్యమంత్రిగారు అంటారు, లేదూ, లేదూ మీరు మధ్యప్రదేశ్ వెళ్లి చూసి రండి అంటున్నారు. అయ్యా, ఇక్కడ ఇల్లు తగలుబడుతున్నది అంటే, లేదూ, లేదూ, ప్రక్క రాష్ట్రాలు చూసి రండి అంటున్నారు. ఇక్కడ తగలిబడిపోతున్న కార్యక్రమాన్ని కొంచెం గమనించండి ముఖ్యమంత్రిగారూ. ఇక్కడ తగలుబడుతున్న దానిని నీళ్లతో చల్లార్చవలసిన పని ఉంది. దానిని అర్థం చేసుకోండి. స్టడీ టీమ్ కాదు కావలసింది, స్టడీ టీమ్ అంటే వారేదో కాగితాల మీద ఇస్తే, దానిని మా ముందు పెట్టడం కాదు, we want to go into the depth. దీనికి ఏమి ఎక్కువ సమయం పట్టదు. ఒక నెల రోజుల టైమ్ పెట్టండి, ఒక టౌమ్-బౌండ్ హౌస్ కమిటీని వేయండి.

ఉ.10.10

ఖచ్చితంగా దీనికి సంబంధించిన రూట్‌లోకి పోదాం. గంట, గంటన్నర సేపు డిస్‌కషను అయినా చెప్పడం లేదు. జె కె ట్రస్టు వాళ్లు మీ వద్దకు వచ్చారా? వచ్చినపుడు సూట్‌కేసులు తెచ్చారా లేక మీరే వాళ్ల వద్దకు పోయారా? దానికి జవాబు రాలేదు.

MADAM SPEAKER: I will not allow.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :-కాబట్టి దయచేసి సవినయంగా కోరుతున్నాను, మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు పూర్తిగా సచ్చీలుడు, ఆయన అవినీతికి ఆమడ దూరంలో ఉంటాడని అనుకుందాం. అది ఋజువు చేసుకోడానికి మంచి అవకాశం వచ్చింది. హౌస్ కమిటీ వేయించండి. తెలుస్తుంది. ఎవరెవరు ఎంత తిన్నారో తెలుస్తుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, మిగిలిన మెంబర్సు నందరినీ చూశాము. నేను చెప్పాక ఇతర మెంబర్సు ఎట్లా మాట్లాడేరు? ప్రతి పక్షనాయకులు ఎట్లా మాట్లాడుతున్నారో చూస్తున్నారా? జెకె ట్రస్టు ఎవరిది? అది నాదో లేక ఏ మినిస్టరుదో అన్నట్లు మాట్లాడుతున్నాడు. జెకె ట్రస్టు ఒక మంచి ఉద్దేశంతో సింగాని అనే ఆయన దానిని ఎస్టాబ్లిష్ చేశారు. వారికి వేరే ఇండస్ట్రీస్ కూడా ఉన్నాయి. ఆయన ఒక ఇన్‌స్పిరేషనుతో జెకె ట్రస్టు పెట్టి నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషనుగా ఎస్టాబ్లిష్ చేసి, మధ్యప్రదేశ్‌లో ఒక మంచి ఉదాత్తమైన ఉద్దేశంతో, తన డబ్బుతో ఒక ఫ్యాన్సీ కింద ఈ దేశంలో పాల ఉత్పత్తి పెంచాలని చేశాడు. నేను ఒకసారి ఢిల్లీకి మీటింగుకి వెళ్లాను. ఆయన నా టేబుల్ వద్ద కూర్చున్నాడు. నా వద్దకు వచ్చి మధ్యప్రదేశ్‌లో ఈ మాదిరిగా చేశాము. చాలా బాగా చేశాము. మీకు కూడా ఇంట్రెస్టు ఉంటే చేద్దామంటే, నేను ఆయన ఫ్యాక్టరీ చూశాను. చూశాక మధ్య ప్రదేశ్‌లో చేశారంటే, నేను ఆ కలెక్టరుతో మాట్లాడి, మన వాళ్లకు ఎంట్రస్టు చేసి, నెగోషియేట్ చేయమన్నాం. నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ ద్వారా ఒక మంచి పని చేస్తున్నామని వాస్తవాలు చెప్పాను. చెబితే, జెకె ట్రస్టు వాళ్లు ఎంతిచ్చారు అంటే ఎట్లా? నేను కోరేది మంచి ఉద్దేశంతో చేశాము. ఈ రాష్ట్రంలో ఆవులు, గేదెలు చాలా ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ ఉపయోగించుకోలేకపోతున్నాము. డెయిరీ బాగా అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. ఆ విధంగా ప్రైవేటు వాళ్లతో కాంపిటీషను పెట్టి 'గోపాలమిత్ర' స్టార్టు చేశాము. ఆ విధంగా గవర్నమెంటాఫ్ ఇండియా ఇచ్చిన డబ్బులతో బాటు మన డబ్బు కూడా ఖర్చు చేసి, పెద్ద ఎత్తున ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషనుకు పోవాలని, 3500 సెంటర్సు స్టార్టు చేయాలనుకున్నాము. అందరూ కూర్చుని, ఎనలైజు చేయండి. వేరే రాష్ట్రాలలో చూడండి. ఒక క్రెడిబిలిటీ అనేది వ్యక్తికి ఉంటుంది. అందరూ మాట్లాడేరు ఫిగర్సుతో. ప్రతిపక్షనాయకులు మాట్లాడేరు. మైసూరారెడ్డి గారు మాట్లాడేరు. రూ.3 కోట్ల 82 లక్షలు ఎడ్వాన్సు ఇచ్చారని అన్నారు. పేమెంటు ఇచ్చిన ఫిగరు 23,803 కేసులకు గాను రూ.1,48,26,404 పే చేశారంటే రూ. 9 కోట్లు పే చేశారు, కొంపలంటుకుపోయాయి, ఎక్కడికో పొమ్మంటున్నారు, మేమెందుకు పోతాము, కిక్‌బ్యాక్స్ రూ.9 కోట్లు వచ్చాయి అంటూ మాట్లాడితే ఎట్లా? వాస్తవాలు ఆలోచించకుండా మాట్లాడవద్దండి. దయచేసి మీరు కూడా ఆలోచించండి. హౌస్ కమిటీ వేయండి. మీరు వేరే రాష్ట్రాలకు

పోయిరండి.  అవి కూడా చూడండి.  ఇంకా మంచి సజెషన్సు వుంటే ఇవ్వండి. తప్పకుండా ప్రభుత్వం ఇంప్లిమెంటు చేయడానికి సిద్ధంగా ఉన్నాం.  ఇంకా మంచి వాళ్లు వుంటే తీసుకురండి.  వారికి కూడా ఇస్తాం.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, హౌస్ కమిటీకి ఒప్పుకున్నారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను చెప్పడానికి ఏమీ లేదు.  అందరు మెంబర్సుకూ ఆమోదయోగ్యంగా ఉంది  ఒక్క రాజశేఖరరెడ్డి గారికి తప్ప.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– ముఖ్య మంత్రి గారు హౌస్ కమిటీకి ఒప్పుకున్నారా లేదా అని అడిగాను.

మేడమ్ స్పీకర్ :– అదర్ స్టేట్స్ చూడటానికి, అక్కడ చూసి ఆ తర్వాత ఈ స్టేట్‌లో చూడండి అని చెప్పి హౌస్ కమిటీ వేయండి అన్నారు. అంతేనా ముఖ్యమంత్రి గారూ?

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, దయచేసి మీరు రికార్డ్సు చూడండి.  ముఖ్యమంత్రి గారు హౌస్ కమిటీ అన్నారు. ఒప్పుకున్నారు.  క్లారిఫికేషను అడిగితే మీరు ఏదో చెబుతున్నారు.

మేడమ్ స్పీకర్ :– నేను చెప్పడం ఏమిటండీ?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :–  హౌస్ కమిటీ విషయంలో టెక్నికల్‌గా పోతున్నామే తప్ప ఇంకేం లేదు.  పర్పస్ ఒకటే. వేరే రాష్ట్రాలలో చూడండి.  వాళ్లు ఎట్లా చేశారో చూసి రికమెండేషన్సు ఇవ్వమన్నాం.  దానికి ఒప్పుకున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, let the House be adjourned just for five minutes. రికార్డ్సు చెక్ చేయండి. ఆయన 5 నిముషాల క్రితం హౌస్ కమిటీకి ఒప్పుకున్నట్లు రికార్డుల్లో ఉంటే ఒప్పుకున్నట్లే.  రాసి ఉంటే ఒప్పుకున్నట్లే. ఈ హౌసులో ఇప్పుడు జరిగింది అధ్యక్షా.  ఆయన గారు జెకె ట్రస్టు నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషను అని సెలవిస్తే మేము దానికి ఒప్పుకోవాలా?  చాలా ఆర్గనైజేషన్సు ఉంటాయి.  బుక్సులో ప్రాఫిట్సు లేనివి చాలా ఉంటాయి.  There is nothing new in it.  ఆయన చెప్పిందల్లా ఒప్పుకుని చెవుల్లో పువ్వులు పెట్టుకోవాలా?  పొద్దున్న  పోలీసులు పువ్వులిచ్చారు చెవిలో పెట్టుకోమని.

MADAM SPEAKER: Will the Chief Minister clarify anything?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :– నేను క్లారిఫై చేయాల్సింది ఏం లేదు.  రికార్డు చూసి చేసుకోవచ్చు. హౌస్ కమిటీ అని టెక్నికల్‌గా పోవద్దు.  ఏ కమిటీ కావాలంటే  దానికి ఒప్పుకున్నాను.  జెకె ట్రస్టు నాన్ ప్రాఫిటబుల్ ఆర్గనైజేషను అని మా వాళ్లు చెబితే చెప్పాను. మీరు చెప్పింది నమ్మాలా అంటున్నారు.  మీరు ఏ నిర్ణయం తీసుకున్నా దానికి ఎబైడ్ అయి వుంటాము.

MADAM SPEAKER :I would like to call all the Floor Leaders to my Chamber to sort out the issue.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :– ఎవరినీ ఇబ్బంది పెట్టాలని కాదు. నేను హౌస్ కమిటీకి ఒప్పుకున్నాను. టెక్నికల్‌గా ఎందుకు పోతారండి? ఏ కమిటీ అయినా సరే. వేరే రాష్ట్రాలలో కూడా చూసి రమ్మన్నాం. అది కండిషను పెట్టాను. హౌస్ కమిటీ అయినా ఏ కమిటీ అయినా బాధ లేదు. ఇక్కడేం జరగలేదు. అనవసరంగా మాట్లాడటం మంచిది కాదు.

శ్రీ వై. రామకృష్ణుడు :– అధ్యక్షా, కమిటీలు వేసేటప్పుడు, వేయించుకునేటప్పుడు ఉన్న ఉత్సాహం ఫంక్షను చేసేటప్పుడు ఉండటం లేదు. ఇప్పుడు వేసిన కమిటీలు చాలా ఉన్నాయి. మనకు రెగ్యులర్ కమిటీలు కూడా ఉన్నాయి. కొన్ని సబ్జెక్టు కమిటీలు ఉన్నాయి. సెలక్టు కమిటీలు ఉన్నాయి. అన్నీ వేసేటప్పుడు చాలా ఉత్సాహంగా వేయాలంటున్నారు. ఫంక్షనింగులో అది కనపడటం లేదు. దీని వల్ల లెజిస్లేచర్ అంటే రాంగ్ ఇన్‌ఫర్మేషను పోతుంది. అందుచేత గౌరవ అధ్యక్షులు అందరు ఛైర్‌మెన్‌ని పిలిపించి, టైంబౌండ్ ప్రోగ్రాం పెట్టి, రిపోర్టు సబ్మిట్ చేసి, ఆ రికమెండేషన్సును హౌసులో పెడితే బాగుంటుంది.

MADAM SPEAKER: I will let you know. Please resume your seat.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :–ఈ హౌస్ కమిటీకి 30 రోజులు టైము పెడితే బాగుంటుంది అధ్యక్షా. మనకు సమాచారం వస్తుంది. మధ్యప్రదేశ్‌లో వాళ్లు పెట్టిన యూనిట్‌ను కూడా చూస్తే, జెకె ట్రస్టు ఏ ఉద్దేశంతో పెట్టారో ఒక అవగాహన వస్తుంది. అది కూడా చూడమనండి.

మేడమ్ స్పీకర్ :– శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి గారు ఏదైతే చెప్పారో, దాన్ని గురించి. మన దగ్గరున్న అందరు కమిటీ చైర్‌మెన్‌ని గత సమావేశాలలో పిలిచి చెప్పడం జరిగింది. అంతకు ముందు ఒకటి రెండు మీటింగ్సు పెట్టిన వాళ్లు ఇప్పుడు బాగానే ఇంప్రూవ్ చేసి, బాగానే తిరుగుతున్నారు. అయితే ఫైనాన్షియల్ కమిట్‌మెంట్సు ఉంటే ప్రాబ్లెం వచ్చినపుడు వెంటనే శాంక్షను చేయాలని కూడా తెలియజేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :– ఈ అసెంబ్లీకి సంబంధించినంతవరకూ మెంబర్సు టిఏ, డిఏలకు, ఫ్లైట్స్‌లో వెళ్లడానికి అన్నింటికి పర్మిట్ చేశాము. నా వర్రీ అంతా ప్రతిపక్షనాయకులు హౌస్ కమిటీ వేయండి అంటారు. తీరా కమిటీకి పిలిస్తే, మొన్న చూశాము. రూల్సు కమిటీ పెడితే ప్రధాన ప్రతిపక్షం ఎవరూ రాలేదు. ఇటువంటి సిస్టంలో ఫంక్షనింగ్ చేస్తే అవి సరిగా జరగడం లేదు. I request all the Chairmen and Members of the Committees to ensure proper functioning of the Committees.

ఉ 10 . 20

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అయామ్ సారీ . 12 వ తేదీ ఒక రూల్స్ కమిటీకి రాలేదని చెప్పడానికి ఆయన ప్రయత్నం చేశారు . ఇంతకుముందు రెండుసార్లు మీటింగ్‌లు ఎందుకు పోస్ట్‌పోన్ అయింది, ఎవరి ఇబ్బంది వలన పోస్ట్‌పోన్ అయిందో చెబితే, 12వ తేదీ నేను ఎందుకు రాలేదో చెబుతాను . ఛాన్స్ దొరికితే ఏదోవిధంగా బురద చల్లాలనే ప్రయత్నం తప్ప అంతకంటే ఏమీలేదు .

మేడమ్ స్పీకర్ : 4వ తేదీ జరగాల్సిన రూల్స్ కమిటీ పోస్ట్‌పోన్ అయింది . 3వ తేదీన నోముల నర్సింహయ్యగారు ఏదో ప్రాబ్లం ఉందని చెప్పడం వలన 12వ తేదీ మీటింగ్ పెట్టాలని సెక్రటరీకి ఇనస్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది . లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మంత్రిగారితోనూ, అపోజిషన్ లీడర్‌తోనూ మాట్లాడి మీటింగ్ పెట్టినట్లు ఆయన చెప్పారు . చెప్పిన తరువాత కొన్ని సమయాలలో రాలేకపోవడం జరుగుతుంది . ఇకముందు మీటింగ్స్ పెట్టుకున్నప్పుడు లెజిస్లేచర్ కమిటీలకు సభ్యులందరూ హాజరు కావాలని కోరుతున్నాను .

శ్రీ టి జీవన్ రెడ్డి : మేడమ్ స్పీకర్, రూల్స్ ని అధ్యయనం చేయడానికి సబ్‌కమిటీ వేశారు . దానికి కృష్ణారావుగారు ఛైర్మన్‌గా వున్నారు . దయచేసి వెరిఫై చేయించండి . Particularly from Congress Party side, either the Leader or myself have attended to that Committee meeting. 12వ తేది మీటింగ్ గురించి మాకు కమ్యూనికేట్ చేయలేదు . ప్రెస్ ద్వారా తెల్లవారి చూచి నేను షాక్ అయ్యాను . 8వ తేది నా కానిస్టిట్యుయెన్సీకి వెళ్లాను . ప్రెస్‌ద్వారా మరుసటిరోజు కాంగ్రెస్‌పార్టీ సభ్యులు హాజరు కాలేదని చెప్పారు . దీనిని మీరు వెరిఫై చేయండి .

SRI PONNALA LAKSHMAIAH: He should withdraw his statement.

శ్రీ కాగిత వెంకటరావు : మేడమ్ స్పీకర్, రూల్స్ కమిటీకి పాలకపక్ష సభ్యులను, ప్రతిపక్ష సభ్యులను పిలవడం జరిగింది . అయితే ఆరోజు కమిటీకి సభ్యులు రాకపోవడం వలన పోస్ట్‌పోన్ చేయడం జరిగింది . అయితే సబ్‌కమిటీలో వున్న కృష్ణారావుగారిని, జీవన్ రెడ్డిగారిని, ఇంద్రసేనా రెడ్డిగారిని, కాగిత వెంకట రావును పిలవలేదు . కమిటీని పిలిచారు . అది క్లారిఫై చేస్తున్నాను .

MADAM SPEAKER: There was a communication gap. Please resume your seat.

SRI T. JEEVAN REDDY: I am also Member of the Committee.

మేడమ్ స్పీకర్ : జీవన్ రెడ్డిగారూ, వినండి You are also a Member of the Committee. అందుకనే సబ్‌కమిటీలో వున్నారు . మీకు సమాచారం రాలేదని చెప్పారు . దీనిని పరిశీలిస్తాను .

## ప్రాథమిక విద్య సార్వత్రీకరణ

ప్ర. నెం . 19 (3255)

శ్రీమతి ఎస్ హైమవతీ దేవి, సర్వశ్రీ యన్ స్వామిదాస్, బి సత్యానంద రావు, కె కోటేశ్వర రావు, గద్దె బాబూరావు, డి శివరాం, జి నగేష్, శ్రీమతి జి . మరియకుమారి . గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ . రాష్ట్రప్రభుత్వం ఎలిమెంటరీ విద్యను సార్వత్రీకరణ చేయాలని కృతనిశ్చయంతో ఉన్నందున 2001 –2002 రాబోవు విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలో కొత్తగా 7,351 ప్రాథమిక పాఠశాలలను ప్రారంభిస్తున్న విషయం వాస్తవమేనా ?

ఆ . అట్టి పాఠశాలలను విద్యాసౌకర్యాలు లేనటువంటి ప్రాంతాలలో ప్రారంభించడం జరుగుతున్నదన్న విషయం కూడా నిజమేనా ?

ఇ . అయితే, ప్రాథమిక పాఠశాలలను ఉన్నత ప్రాథమిక పాఠశాలల స్థాయికి పెంచాలన్న ఏదేని ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉన్నదా ?

ఈ . అయితే, ఆ వివరాలు ఏమిటి ?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ మండవ వెంకటేశ్వర రావు):**

అ. అవునండీ

ఆ.	అవునండీ

ఇ.	అవునండీ

ఈ.	2001-2002 సంవత్సరంలో 4352 ప్రాథమిక పాఠశాలలను ఉన్నత ప్రాథమిక పాఠశాలల స్థాయికి పెంచడమయింది .

శ్రీమతి ఎస్ హైమవతీ దేవి : అధ్యక్షా, 100 శాతం అక్షరాస్యత సాధించడం కోసం రాష్ట్రప్రభుత్వం తీసుకున్న ఏర్పాట్లను 4352 ప్రైమరీ స్కూల్స్‌ను అప్‌గ్రేడేషన్ చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను . ఈ అప్‌గ్రేడేషన్ స్కూల్స్‌లో సబ్జక్టువైజు టీచర్లను వేయడానికి చర్యలు తీసుకుంటారా ? ఎంతమందిని సెపరేట్ చేస్తున్నారు . ప్రైమరీ లెవెల్లో డ్రాపవుట్స్ శాతం ఎంత ? ఈ శాతాన్ని తగ్గించడానికి ఏమయినా చర్యలు తీసుకుంటున్నారా ? ట్రైబల్, బ్యాక్‌వర్డ్ ఏరియాలలో ప్రైమరీ స్కూల్స్ పెరిగినందున వీటిపై సూపర్‌విజన్ తగ్గినమాట వాస్తవమేనా ? దీనిని పెంచడానికి, విద్యాభివృద్ధికి ఎంటువంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను .

శ్రీ మండవ వెంకటేశ్వర రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగినట్లుగా అప్‌గ్రేడేషన్‌లో ప్రతి పాఠశాలకు 4 గురు టీచర్లను తీసుకోవడం జరుగుతోంది . లెక్కలు, సైన్సు, ఫస్ట్ సెకండ్ లాంగ్వేజి పండిట్స్ గ్రేడ్ II లలో ఒక్కొక్క సబ్జక్టుకు 4352 మంది చొప్పున తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది . గౌరవసభ్యులు అడిగినట్లుగా స్కూల్స్ సంఖ్య పెరిగినప్పటికీ అక్కడ ఉన్న ఎం . ఇ వో ద్వారా సూపర్‌విజన్ చేయించడం జరుగుతుంది . ప్రతి కిలోమీటరుకు ఒక ప్రైమరీ స్కూలు, ప్రతి మూడు కిలోమీటర్లకు అప్పర్ ప్రైమరీ స్కూలు ఉండేట్లుగా చర్యలు తీసుకుంటున్నాము . సూపర్‌విజన్ కూడా పకడ్‌బందీగా జరిగేట్లు చర్యలు తీసుకోవడం జరిగింది .

## బద్వేలు నియోజక వర్గంలో చెరువులకు మరమ్మతులు

ప్ర. సెం . 20 (3551-జి)

శ్రీమతి కె విజయమ్మ గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ.	కడపజిల్లా, బద్వేలు నియోజకవర్గంలో 34 వాటర్‌ట్యాంకులకు మరమ్మతులు చేపట్టడానికి నాబార్డు నుండి నిధులు ఇంకా విడుదల కాని విషయం నిజమేనా ?

ఆ.	అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి) :**

అ .	లేదండీ

ఆ .	లోయర్ సాగిలేరు బ్రీచ్ మరమ్మతుకు నాబార్డు ద్వారా రు 8 కోట్ల 8 లక్షలు మంజూరు కావడం జరిగింది . అయితే బ్రీచ్‌లలో అంతర్భాగంగా వున్న 34 ట్యాంకుల నిర్మాణం, మరమ్మతులకు ఎలాంటి నిధులు విడుదల చేయలేదు .

శ్రీమతి కె విజయమ్మ : అధ్యక్షా, బద్వేలు నియోజకవర్గంలోని లోయరు సాగిలేరు ప్రాజెక్టు లెఫ్ట్, రైటు కాలువల ద్వారా నేరుగా 34 ట్యాంకులకు నీరు వస్తుంది . గత కొద్ది సంవత్సరాలుగా వీటికి ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు . ఈ

ట్యాంకుల క్రింద 10,921 ఎకరాలు సాగులో వుంది . ప్రస్తుతం ఇవి చాలా అధ్వాన్నస్థితిలో వున్నాయి . ఇందులో 10 ట్యాంకులు బలహీనం అయి, చాలా ప్రమాదకర పరిస్థితిలో వున్నాయి . 1996, 2001 వరదల సమయంలో ఈ ట్యాంకులు బ్రీచ్ కావడం వలన అక్కడ గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించవలసి వచ్చింది . ఈ సంవత్సరం అయినా, ట్యాంకుల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, 1996 లో కురిసిన భారీవర్షాల వలన ఈ ప్రాజెక్టు బ్రీచ్ అయింది . ప్రాజెక్టు రైట్‌కెనాల్ మరమ్మతులను చేపట్టడానికి రు 8 కోట్ల 8లక్షలు విడుదల చేయడం జరిగింది . ఈ పనులు మార్చి 2002 వరకు పూర్తి అవుతాయి . దీనికి ఉన్న కుడి, ఎడమ కాల్వల ద్వారా నేరుగా 44 ట్యాంకులకు సాగునీరు అందిస్తున్నాము. వీటిలో 13 ట్యాంకులకు మరమ్మతు చేపట్టాలని ప్రభుత్వం ఆలోచించి రు 1 కోటి 85 లక్షల ఎస్టిమేట్ తయారుచేసింది . ఈ 13 చెరువుల మరమ్మతులు మాత్రం ప్రభుత్వం వెంటనే చేపట్టేవిధంగా అనుమతిస్తుందని తెలియజేస్తున్నాను .

## అమరచింత నియోజక వర్గంలోని కోయిల్‌సాగర్ రిజర్వాయర్ క్రింద సాగుకాని భూములు

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 20–ఎ (3808 –ఎక్స్)

శ్రీ కె దయాకర రెడ్డి గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. అమరచింత నియోజకవర్గంలో ఉన్న కొయిల్‌సాగరు రిజర్వాయరు క్రిందగల 4 మండలాలలోని భూములను గత 15– 16 సంవత్సరాల నుండి సాగు చేయని విషయం వాస్తవమేనా ?

ఆ. అయితే, అందుకు గల కారణాలు ఏమిటి ?

ఇ . ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం వద్దఏదేని ప్రతిపాదన ఉందా ?

**శ్రీ కడియం శ్రీహరి**

అ. ఆయకట్టులో కొంతభాగాన్ని మాత్రమే కొన్ని సంవత్సరాల నుండి సాగు చేయడం లేదు .

ఆ . ఆ సంవత్సరాలలో నీటి ప్రవాహాలు తక్కువగా ఉండడమే అందుకు కారణం .

ఇ . జూరాల ప్రాజెక్టు తీరప్రాంతం నుండి కృష్ణానది జలాలను ఎత్తిపోతల ద్వారా మిగిలిన ఆయకట్టుకు సాగునీరును అందించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది .

ఉ.10.30

శ్రీ **కె.దయాకర రెడ్డి :** మేడమ్ స్పీకర్, నా నియోజక వర్గంలోని 4 మండలాలకు సాగునీరు అందించే ప్రాజక్ట్ ఇది. 1956లో బచావత్ ట్రిబ్యునల్ అవార్డ్ ప్రకారం 3.9 టి.ఎం.సి.ల అలొకేటెడ్ వాటర్‌తో ప్రారంభించబడిన ప్రాజక్ట్ ఇది. 17 సార్లు మాత్రమే వాటర్ వచ్చింది. అందులో 10 సార్లు ఫుల్ వాటర్ ఖరీఫ్ తరువాత వచ్చింది. రైతులు పంట సాగు చేయలేకపోయారు. 7 సార్లు సగం వాటర్ వచ్చి రబీ సీజన్‌లో కొంతమేరకే నీరు అందించగలిగింది. బచావత్ అవార్డ్ ప్రకారం అలొకేటెడ్ వాటర్ వున్నప్పటికీ కూడా ఆ ప్రాంత ప్రజలందరికీ గత 4, 5 సంవత్సరాలుగా వలస పోయే పరిస్థితి ఏర్పడింది. అక్కడ వున్న రైతాంగమంతా బీడీ కార్మికులు. వారి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు, ప్రక్క రాష్ట్రాలకు తరలిపోతున్నారు. దీనిని

ఆపాలంటే  కృష్ణా నది నుంచి నీరు తెప్పించుకోవడం తప్ప మరొక మార్గం లేదు.  మండవ వెంకటేశ్వర రావుగారు మంత్రిగా వుండగా, గత సంవత్సరం ఇదే సభలో నెల రోజుల లోపల దీనిని సర్వే చేయించే పరిశీలనలో వుంది, నీటిని ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుందని స్పష్టమైన హామీని ఇవ్వడం జరిగింది.   అయితే రోజు వరకు సర్వే చేయించడానికి ఒక్క ఆఫీసర్ కూడా అక్కడకు రాలేదు.  వరల్డ్ బ్యాంక్ ఛైర్మన్‌గారు కూడా అక్కడకు వచ్చి పరిస్థితిని గమనించారు.  ముఖ్యమంత్రిగారు కూడా అక్కడకు వచ్చి పరిస్థితిని గమనించి వెళ్లారు.

కాని ఇప్పటివరకు ఎటువంటి చర్యలూ చేపట్టలేదు.  డిపార్ట్‌మెంట్ వారు కూడా ఎటువంటి సర్వే చేయలేదు.  అక్కడ వుండే ప్రజానీకం వలసలకు పోతున్నారు.  తినడానికి తిండి లేక చేయడానికి పనిలేక అల్లాడుతున్నారు.  అక్కడ పశువులను కబేళాలకు తరలిస్తున్నారు.  అక్కడ సంతలో చూస్తే, ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా పశువులు కబేళాలకు తరలించబడుతున్నాయి. సర్వే ఎప్పటిలోగా పూర్తి చేయిస్తారు, సర్వే డివిజన్‌ను ఎప్పటిలోగా వేస్తారు?

శ్రీ కడియం శ్రీహరి :  అధ్యక్షా, పెద్ద వాగు పైన 1955లో కోయిల్‌సాగర్ ప్రాజక్ట్ నిర్మాణం జరిగింది.  పెద్దవాగుపైన సబ్‌సీక్వెంట్‌గా లిఫ్ట్ ఇరిగేషన్, చెక్ డామ్స్ రావడంవల్ల రిజర్వాయర్‌కు ఇన్‌ఫ్లోస్ తగ్గాయి.  మొత్తం మీద 11,700 ఎకరాలకు సాగునీరు అందించే విధంగా అది రూపొందించబడింది.  అయితే ఈ కెనాల్స్ యొక్క రీ మోడలింగ్, మాడర్‌నైజేషన్ కోసం నాబార్డ్ నుంచి రు.3.20 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.  టెయిల్ ఎండ్స్‌కు వాటర్ ఇంకా రావడంలేదని గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవం, రిజర్వాయర్ కూడా నిండడం లేదు.  అందుకే జూరాల ఫోర్ షోర్ నుంచి కృష్ణా నదికి లింక్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది.  గతంలో మంత్రిగారు హామీ ఇచ్చినట్లుగా వెంటనే సర్వే పనులు చేయిస్తాము.  ఒక సబ్ డివిజన్‌ను కూడా వెంటనే ఏర్పాటు చేయించి సర్వే పనులను పూర్తి చేయిస్తాము.

శ్రీ కె.దయాకర రెడ్డి :  మంత్రిగారు ఈ సభలో హామీ ఇచ్చి ఒక సంవత్సరం దాటిపోయింది, అది ఇంప్లిమెంట్ కాలేదు. ఆ ప్రాంత రైతాంగమంతా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.  ముఖ్యమంత్రిగారు వెంటనే రెస్పాండ్ కావలసిందిగా కోరుతున్నాను.

శ్రీ  కడియం శ్రీహరి :  వెంటనే ఒక సబ్ డివిజన్‌ను ఏర్పాటు చేసి సర్వే పనులను పూర్తి చేయిస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## ఖరీఫ్ కాలంలో రైతులకు సబ్సిడీ విత్తనాల సరఫరా

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 20-బి (3808-టి)

డా. ఎం.వి. మైసూరా రెడ్డి గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) ఖరీఫ్ సీజనులో కరువు పరిస్థితులను దృష్టిలో వుంచుకొని ప్రత్యామ్నాయ పంటలను వేయడానికి రైతులకు ప్రభుత్వం విత్తనాలను (వరి, పొద్దుతిరుగుడు, జొన్న) సరఫరా చేసిన మాట వాస్తవమేనా?

(ఆ) అట్టి విత్తనాలలో కొన్ని మొలకెత్తలేదని, మొలకెత్తినా అవి సం తృప్తికరమైన దిగుబడిని ఇవ్వలేదన్న మాట కూడా వాస్తవమేనా?

(ఇ) అయితే ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వర రావు :

(అ) అవునండి

(ఆ) అవునండి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా కన్‌సైన్‌మెంట్ ప్రాతిపదికపై ప్రైవేటు కంపెనీలు సరఫరా చేసిన మొక్కజొన్న, పొద్దు తిరుగుడు విత్తనాల విషయంలో కొన్ని ఫిర్యాదులు అందాయి. ఎ.పి.ఎస్.ఎస్.డి.సి. సరఫరా చేసిన వరి, శనగ విత్తనాల విషయంలోనూ కొన్ని ఫిర్యాదులు అందాయి.

(ఇ) 1. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న విత్తనాలు మొలకెత్తడానికి సంబంధించి అందిన ఫిర్యాదుల విషయంలో రైతుల వద్దనున్న విత్తనాలను మార్చి తిరిగి మంచి విత్తనాలు ఇవ్వడానికి తక్షణమే చర్యలు తీసుకోవడం జరిగింది. ఇతర పంటలు వేసిన రైతులకు ఎం.ఒ.యు. ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరుగుతుంది.

2. శనగ విత్తనాల విషయంలో ఎ.పి.ఎస్.ఎస్.డి.సి. వాటిని వెంటనే మార్చివేసింది. వరి విత్తనాల విషయంలో పంట పూత పూయడానికి ముందు దశకు వచ్చి వుంది. జిల్లా కమిటీ దీనిని తనిఖీ చేసింది. తరువాత మరోమారు తిరిగి తనిఖీ చేయవలసి వుంటుందని కమిటీ భావించింది. తదుపరి తనిఖీ కమిటీ ఇంకా చేయవలసి వుంది. కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : స్పీకర్ మేడమ్, మంత్రిగారే ఒప్పుకున్నారు. మొన్న కరువు వచ్చింది. కరువు వచ్చిన తరువాత ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి విత్తనాలను సబ్సిడీ క్రింద సప్లయ్ చేసాయ. మన ప్రభుత్వం వారే ఎ.పి.సీడ్స్ కార్పొరేషన్ ద్వారా సప్లయ్ చేసారు. వర్షం పడింది, కొన్ని చోట్ల విత్తుకుంటే జర్మినేషన్ కాలేదు, కొన్ని చోట్ల పొద్దు తిరుగుడు పంట ముందే వచ్చింది. ఒక పువ్వు పూయడానికి బదులు మూడు పూవులు పూసింది. ఒక రైతు వరిపంట వేసుకుంటే మూడు రకాల వరి వంగడాలు వచ్చాయట. ఆయన అన్నం వండుకుంటే, ఎక్కువ సేపు ఉడికిస్తే, ముద్ద అయిపోయింది, తక్కువ సేపు ఉడికిస్తే సరిగా ఉడకడం లేదు. ఆ బియ్యాన్ని ఏమి చేసుకోవాలి? కొనుక్కోడానికి ఎవరూ ముందుకు రావడం లేదు.

మొక్క జొన్న పంట, మిగిలిన పంటలకూ అదే పరిస్థితి వుంది. మంత్రిగారు సమాధానం చెబుతూ రిప్లేస్‌మెంట్‌కు విత్తనాలు ఇచ్చారని అన్నారు. కరువు వచ్చిందని ప్రత్యామ్నాయ పంటకు విత్తనాలు ఇచ్చిన తరువాత, వర్షం పడింది, విత్తనాలను వారు విత్తుకున్నారు, అవి చెడిపోయిన తరువాత రైతులకు మీరు రిప్లేస్ చేస్తే, వారు వాటిని ఏమి చేసుకోవాలి? విత్తనాలను వేసుకోవడానికి అవకాశమే లేదు. అటువంటి విత్తనాలను రిప్లేస్ చేసినందువల్ల ఉపయోగం లేదు. కొందరు విత్తనాలను విత్తుకున్న తరువాత మెయిజ్‌లో కాని, వరిలో కాని, నాలుగైదు నెలలకు పంటకు రావడానికి బదులు ఒక్క మాసానికే పంట వచ్చింది. కాబట్టి దిగుబడి వస్తుందనే నమ్మకం లేదు. దాని మీద కమిటీ విచారణ చేసింది.

అసలు నెల రోజుల లోపలే ఆ విత్తనాలు పంటకు ఎందుకు వచ్చాయి? అంటే నకిలీ విత్తనాలను ఇచ్చినట్లే కదా? నకిలీ విత్తనాలను ఇచ్చినపుడు రైతులకు పంట నష్టపోయినందుకు, భూమి దుక్కి దున్నుకున్నందుకు – వీటన్నిటికీ పూర్తిగా నష్టపరిహారాన్ని ఆ కంపెనీ నుంచి రాబడతారా? మీరు ఎం.ఒ.యు. ప్రకారం నష్టపరిహారం ఇస్తామని అంటున్నారు. ఏ రకంగా ఇస్తారు? ఎం .ఒ.యు. ప్రకారం ఇచ్చే నష్టపరిహారం ఏ మాత్రం చాలదు. పూర్తిగా నష్టపరిహారాన్ని కంపెనీ నుంచి వసూలు చేయాలి. తరువాత, రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న అటువంటి మల్టీ నేషనల్ కంపెనీలను మీరు బ్లాక్‌లిస్ట్‌లో పెడతారా? సీడ్స్‌ను ఎ.పి. సీడ్స్ కార్పొరేషన్ ద్వారా ఇచ్చారు. అంటే ఎవరో ఒక అధికారి వాటిని సర్టిఫై చేసే వుంటారు. ప్రభుత్వం కొన్న సీడ్స్‌లో

నకిలీ విత్తనాలు వచ్చాయంటే, అందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటారా, రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లిస్తారా?

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు ః అధ్యక్షా, మీద్వారా గౌరవ సభ్యులకు తెలియపరిచేది, కొన్ని సీడ్స్‌ను ఎ.పి.ఎస్.ఎస్.డి.సి. వారు కన్‌సైన్‌మెంట్ బేసిస్ మీద రైతులకు ఇస్తారు. వారికి కావలసిన సీడ్‌ను వారే చూజ్ చేసుకుంటారు. చూజ్ చేసుకున్న తరువాత అందులో 50% సబ్సిడీ కాస్ట్‌లో స్టేట్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వమే పే చేస్తుంది. కొన్ని రకాల సీడ్స్ మాత్రమే స్టేట్ సీడ్స్ డవలవ్‌మెంట్ కార్పొరేషన్ సరఫరా చేసింది. గతానికి భిన్నంగా ఈ సంవత్సరం 9,925.36 క్వింటాల్స్ సన్‌ఫ్లవర్ సీడ్స్ సప్లయ్ చేస్తే 84.60 క్వింటాల్స్‌కు సంబంధించి మాత్రమే కంప్లయింట్స్ వచ్చాయి. అంటే 0.9% మాత్రమే. అట్లాగే మెయిజ్ విషయానికి సంబంధించి 0.3%, పాడీ సీడ్స్ విషయంలో 0.445% వున్నాయి. అట్లాగే శనగల విషయంలో కేవలం 0.01% కంప్లయింట్స్ వచ్చాయి.
ఉ. 10.40

గత సంవత్సరంకన్నా ఈ సంవత్సరం మంచి క్వాలిటి విత్తనాలు సరఫరా చేశాము. రెండవది, సీడ్ ఆక్ట్‌లో తగిన ప్రొవిజన్ లేకుంటే, ప్రభుత్వం ముందు చూపుతో ఆ విధంగా చేయడం జరిగింది. దాని వల్ల ఇప్పుడు 64 క్వింటాళ్ల పొద్దుతిరుగుడు, అది కూడా ఎక్కువే. ఒక్క కడప జిల్లాలో 84 క్వింటాళ్ల పొద్దుతిరుగుడు విత్తనాల మీద కంప్లయింట్ వచ్చింది. అదేవిధంగా, వరి విత్తనం మీద 80 మంది రైతులకు సంబంధించి 340 క్వింటాళ్లు కంప్లయింట్ వచ్చింది. బెంగాల్‌గ్రామ్‌కి సంబంధించి ప్రకాశం జిల్లాలో 7గురు రైతులకు సంబంధించి 1.75 క్వింటాళ్లకు మాత్రమే కంప్లయింట్ వచ్చి ంది.అనంతపురం జిల్లాలో పొద్దుతిరుగుడుకు సంబంధించి ముగ్గురు రైతులద్వారా 0.16 క్వింటాళ్లు కంప్లయింట్ వచ్చింది. మెదక్ జిల్లాలో వరి మీద 0.90 క్వింటాళ్లు, మొక్కజొన్నకు సంబంధించి 0.40 క్వింటాళ్లు, విజయనగరం జిల్లాలో మొక్కజొన్నకు సంబంధించి 15.30 క్వింటాళ్లు ఈ విధంగా అతి తక్కువ కంప్లయింట్స్ వచ్చాయి. వాటిలో జర్మినేషన్‌కి సంబంధించి ఆల్‌రెడి రీప్లేస్ చేశాము.

గౌరవసభ్యులు చెప్పినట్లు, అప్పటికే కొంత మంది రైతులు వేరే పంటలు వేసుకున్నవారికి క్యాష్‌గా కాంపెన్‌సేషన్ ఇవ్వడం జరుగుతుంది. యంవొయు ప్రకారంగా జర్మినేషన్‌లో తప్పు జరిగితే సీడ్ రీప్లేస్‌మెంట్ ప్లస్ ఐడి క్రాప్‌కి రు.250 ఎకరానికి, పత్తి విషయంలో రు.350 ఎకరానికి , కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ కొంత పెట్టి ఉంటారు కాబట్టి దానిని కాంపెన్‌సేట్ చేయడం జరుగుతుంది. కొన్ని పంటలు మొదలు చెప్పినవి ఈల్డ్‌లో తప్పు ఇచ్చినవి పోకుండా క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్ చేసి దాని ప్రకారంగా ఎంత తక్కువ పంట దిగుబడి తగ్గిందో దాని ప్రకారంగా తప్పకుం డా డిస్ట్రిక్ట్ కమిటితో ఎసెస్‌మెంట్ చేయించి నష్టపరిహారం ఇప్పించి తీరుతాము. ఏ రైతుకూ అన్యాయం చేయనివ్వము. అధికారుల లోటుపాట్లు ఉన్నట్లయితే, తప్పకుండా చర్య తీసుకుంటాము. సీడ్ సర్టిఫికేట్‌కి సంబంధించి ఏమయినా స్పెసిఫిక్ కంప్లయింట్ ఉంటే, తప్పకుండా విచారించి తగిన చర్యలు తీసుకుంటాము.

డా.యం.వి. మైసూరారెడ్డిః జర్మినేషన్ కానిదానికి పంట నష్టపరిహారం ఎకరానికి ఇస్తామన్నారు. సీడ్స్‌నుండి పంట కొంత పండిన తరువాత ఎంత ఈల్డ్ తక్కువయితే అంత నష్టపరిహారం ఇస్తారా? ఇన్సూరెన్స్ ఇస్తారా? కన్‌సైన్‌మెంట్ బేసిస్ అన్నారు. సీడ్స్ కార్పొరేషన్‌వారు రైతుల దగ్గర డబ్బులు తీసుకుంటున్నారు, సీడ్స్ సప్లయి చేస్తున్నారు. అక్కడ వచ్చిన తరువాత ఈ కంపెనీవారు డిపోలో అన్ని స్టాక్స్ పెడుతున్నారు. రైతులకు ఏ కంపెనీవి కావాలంటే అవి సప్లయి చేస్తారు. ఎటువంటి కంపెనీలలో తప్పు జరిగినా అవి మల్టీనేషనల్ కంపెనీలు, పెద్ద పెద్ద కంపెనీలు అయినా ఆ కంపెనీ విత్తనాలలో తప్పు ఉంటే, కన్‌సైన్‌మెంట్ బేసిస్ అయినాకానీ, ఆ కంపెనీలను బ్లాక్‌లిస్ట్‌లో పెడతారా? ఇన్ని లక్షల క్వింటాళ్ల విత్తనాలను సప్లయి చేసినా ఇన్ని కంప్లయింట్స్ మాత్రమే వచ్చాయని మంత్రిగారు అంటున్నారు. ఎంత మాత్రం వచ్చినా, రైతు తనకు ఉన్న రెండు ఎకరాల్లో విత్తనం వేసుకుంటే ఆ రెండు ఎకరాల్లో పంట పోతే అతనికి ఎంత నష్టం జరుగుతుందో ఆలోచన చేయాలి. ఇంత ఎక్కువ మొత్తంలో సీడ్స్ సప్లయి చేసినప్పుడు

ఒక్క ప్యాకెట్‌గాని జర్మినేషన్ జరగనప్పుడు ఆ కంపెనీ మీద ఏమి చర్యలు తీసుకుంటారు? ఆ కంపెనీ వారు క్వాలిటి సరిగ్గా మెయిన్‌టైన్ చేయడం లేదని ఆ కంపెనీని బ్లాక్‌లిస్ట్‌లో వేస్తారా?

నేను ఒక దగ్గర చూశాను. కడప జిల్లాలో ఒక వరివంగడం పేరు చెబుతున్నారు. కడప జిల్లాలో కె.సి కెనాల్ రైతులు నీరు ఇప్పుడే వస్తుంది. ఈ పంట ఇలా అయ్యిందని ఒక్క మాసానికే ఇలా వచ్చిందని రిప్రజెంట్ చేశారు. ఒక్క మాసానికే అది పూత పూసింది. ఏ మాత్రం ఇంక జీవం రాదు. అటువంటి పరిస్థితిలో వారికి పూర్తి నష్టపరిహారం కట్టిస్తారా? ఊరికే క్రాపింగ్ ఎక్స్‌పరిమెంట్ అంటే క్రిందటి నాలుగు సంవత్సరాల్లో 20 మూటలు పండాయని అంటే 20 మూటలు ఇస్తామంటే ఎలా? ఈ కంపెనీని నిజంగా బ్లాక్‌లిస్ట్ చేస్తారా చెప్పమనండి.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు : మన రాష్ట్రంలో 216 సీడ్ కంపెనీలు యంవోయులోని నిబంధనల ప్రకారంగా నడచుకోవడానికి అంగీకరించారు. దానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే డిస్ట్రిక్ట్ కమిటి, స్టేట్ లెవెల్‌లో ఉన్న అప్పీలేట్ కమిటి వారి నిర్ణయాన్ని శిరసావహించకపోతే లైసెన్స్ క్యాన్సిల్ చేయడమో, బ్లాక్‌లిస్ట్‌లో వేయడమో మొదలగు చర్యలు తీసుకుంటాము. ఎం.ఓ.యు.లోని కండీషన్స్ మరియు టర్మ్స్‌కి కట్టుబడి ఉన్నంతవరకూ చర్యలు తీసుకోవలసిన అవసరం లేదు. రెండవది కాంపెన్‌సేషన్‌కి సంబధించినంతవరకూ ఆ పరిసర ప్రాంతాల్లోని ఈల్డ్‌ని దృష్టిలో పట్టుకొని ఈ పర్టిక్యులర్ ఈల్డ్ తగ్గిందని కంప్లయింట్ చేస్తారు. దానియొక్క ఈల్డ్‌ను చూసుకొని ఆ డిఫరెన్స్‌ని కాంపెన్‌సేట్ చేయించడం జరుగుతుంది. కొన్ని చోట్ల అక్కడున్న నీటి వనరులు, తెగులవల్ల పంట బాగా దెబ్బ తింటే అంటే అది కంప్లయింట్ కాదు, వేరేగా చూసినట్టయితే బ్యాంక్‌లో లోన్ తీసుకుంటే, నేషనల్ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ స్కీమ్ క్రింద వరి పంట కూడా కవర్ అయింది కాబట్టి ఇన్సూరెన్స్ ఆ స్కీమ్ ద్వారా వస్తుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

డా.యం.వి. మైసూరారెడ్డి: కంపెనీవారు నకిలి విత్తనాలు సప్లయి చేసినప్పుడు ఇన్సూరెన్స్‌దానికి లింక్ ఎందుకు చేస్తారు. ఆ కంపెనీ ద్వారా నష్టపరిహారం ఇప్పించమనండి. ప్రకృతి విపత్తులలో పంట నష్టపోతే ఇన్సూరెన్స్ వస్తుందంటే అర్థం చేసుకున్నాము. దానికి సరేనని అన్నాము. కంపెనీ పంపిణీ చేసిన నకిలీ విత్తనానికి పంట రానప్పుడు క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్ చేసి ఇన్సూరెన్స్ వస్తుందని కాదు.కంపెనీ ఎం.ఓ.యు.లో ఉంది కదా, పూర్తి నష్టపరిహారం చెల్లించే ఏర్పాటు చేయమనండి.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: ఏ రైతు కంప్లయింట్ ఇచ్చారో అతని పంటకు సంబంధించి ఈల్డ్ తేడా వస్తే ఆ కంపెనీచేత ఇప్పిస్తామన్నాము. వారు వేరే కాలువ క్రింద విషయం గురించి చెప్పారు. అయితే దీనికి సంబంధించిఅయితే కంపెనీ నుండి ఇప్పిస్తాము.

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ అవర్ ఈజ్ ఓవర్, నౌ జీరో అవర్, రెడ్యానాయక్‌గారూ మాట్లాడండి.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు

## (అనుబంధము-2)

# జీరో అవర్

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః విద్యుచ్ఛక్తి శాఖామంత్రిగారికి సంబంధించింది. ట్రాన్స్‌కోవారు ఈ రైతుల దగ్గర నుండి కరెంటు బిల్లులు కట్టలేదని నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. రైతుల బావులవద్ద ఉన్న కరెంటు మోటార్లను, ఆ మోటారు చిప్పలను తీసుకుపోతున్నారు. ఇంట్లో టి.వి ఉంటే టి.వి, ఏదయినా వస్తువులు ఉంటే వాటిని తీసుకువెళుతున్నారు. రైతుల వద్ద నిర్బంధ వసూలు చేయడమే కాకుండా, వారు అవమానానికి గురయ్యే విధంగా ప్రవర్తిస్తున్నారు. ఎవరయినా కరెంటు బిల్లు కట్టకపోతే గ్రామ గ్రామానికే కరెంట్ బంద్ పెట్టిసి వారం, పది రోజులు కరెంటు సరఫరా చేయకుండా గ్రామంలోని ప్రజలను, రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. అదేవిధంగా ఎవరయినా కరెంటు బిల్లులు సక్రమంగా ఇవ్వలేదంటే, సంవత్సరానికి వెయ్యి రూపాయలు ఉన్న చోట్ల రెండువేలు, మూడువేలు ఇస్తామంటే, ఇది కట్టిన తరువాత పిటీషన్ పెట్టుకోమని రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీనికితోడు మంచినీటి సరఫరాకు కరెంటు సప్లయి చేయడం లేదు. గ్రామాలలో మంచినీటి ఇబ్బంది ఏర్పడుతోంది. అసలే కరువు కోరలలో చిక్కుకున్న రైతుకు ఇదొకటి. ముల్గే నక్క మీద తాటికాయ పడ్డట్లుగా, కరువులో అధిక మాసం అన్నట్లు ఈ కరెంటు డిపార్ట్‌మెంట్ గ్రామ గ్రామాలమీద పడి కరెంట్ బంద్ వారం వరకూ పెడుతున్నారు. నలుగురు రైతులు కట్టకపోతే మొత్తం ట్రాన్స్‌ఫార్మర్లలో కరెంట్ తీసివేసి నానా భీభత్సాన్ని సృష్టిస్తున్నారు. ఎవరు చెప్పినా వినిపించుకోవడం లేదు. రెతులకు ఇబ్బంది కలుగుతోంది. పంటలు, ముఖ్యంగా వరికుప్ప నూర్పుడు అయిన తరువాత అమ్మిన తరువాత కడతామని అంటే నానా ఇబ్బందీ పెడుతున్నారు. మంత్రిగారు సదరు అధికారులకు వెంటనే ఆదేశాలు ఇచ్చి వీరిని కాపాడాలి. కరెంట్ బంద్ పెట్టకుండా, మోటార్స్ బంద్ చేయకుండా, కరెంటు మోటారు చిప్పలు తీసుకుపోకుండా వారికి తగు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. వారికి తగు సమయాన్ని ఇచ్చి వసూలు చేసుకోమని చెప్పండి. ఎవరయినా ఇంట్లో బిల్లు కట్టకపోతే వ్యవసాయ కనెక్షన్స్ తొలగిస్తున్నారు. వ్యవసాయ బావులకు సంబంధించి బిల్లులు కట్టకపోతే ఇంట్లో కరెంటు తీసివేస్తున్నారు. ఇది అన్యాయం, ఘోరము. దయచేసి ఈ విషయంలో సదరు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాదీశ్వరరావుః గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాము.

( అంతరాయం )

ఉ.10.50

శ్రీ కె.సత్యనారాయణ :- అధ్యక్షా, తెలంగాణాలో ఉన్న మెదక్ జిల్లాలోని వ్యవసాయ భూముల్లో జింక్ లోపము ఏర్పడింది. దీనిని సరిచేసి, పంటలు పండించడానికి ఎకరానికి 20,25 కేజీల జింక్‌ని వాడడం జరుగుతోంది. దీని వల్ల ఎకరానికి నాలుగైదు వందల రూపాయల అదనపు భారం వ్యవసాయదారులపై పడుతోంది. పేద ప్రజలకోసం పనిచేసే ఈ ప్రభుత్వం, రైతులను ఆదుకోడానికి జింక్ విషయములో సబ్సిడిని కొనసాగించి, రైతులను ఆదుకోవాలి. అలాచేస్తే, నీటి సౌకర్యం లేక, బీడు

వారిన తెలంగాణా రైతులకి కొంత మేలు చేసిన వారమౌతాము. కాబట్టి, మంత్రిగారు తగు చర్యలుతీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు :- గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోటు చేసుకోవడం జరిగింది. దీనిపైన తగు చర్యలు తీసుకొంటాము.

శ్రీ సున్నం రాజయ్య :- అధ్యక్షా, ప్రకాశం బ్యారేజీ యొక్క 70 స్లూయిస్ గేట్ల పునర్నిర్మాణ పనులను అర్హత గల సీతానగరం, పి.డబ్ల్యు.డి. వర్క్‌షాప్ కి ఇవ్వకుండా, స్వచ్ఛంద సంస్థల పేరుతో ప్రయివేటు కాంట్రాక్టర్లకు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వార్తల ద్వారా తెలుస్తోంది. సీతానగరం, పి.డబ్ల్యు.డి. వర్క్‌షాప్ కార్మికులు అపారమైన అనుభవం కల కార్మికులు. గతంలో మూసి, మంజీర, కిన్నెరసాని, తదితర అనేక ప్రాజక్టుల పనులు చేశారు. వీరికి కాంట్రాక్టు పనులను ఇవ్వకుండా, ప్రపంచ బ్యాంకు ఒప్పందానికి అనుగుణంగానే, స్వచ్ఛంద సంస్థల పేరుతో ప్రయివేటు కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలుస్తోంది. ఆ ప్రయత్నాన్ని విరమించుకొని, ప్రకాశం బ్యారేజీ పనులను, పి.డ.బ్ల్యు.డి. సీతానగరం వారికి ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకొంటాము.

جناب سید سجاد - محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ ہوم منسٹر صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ غریب لوگ جو صبح گھروں سے نکل کر دن کی دھوپ اور موسم بارش کو برداشت کرتے ہوئے سڑکوں کے کنارے اپنے ٹھیلے بنڈی پر کچھ سامان رکھ کر کاروبار کرتے ہوئے اپنی زندگی گذار رہے ہیں جب تک یہ کاروبار نہیں کرتے ان کے گھر چلنا مشکل ہو جاتا ہے ان غریب لوگوں کے زندگی فٹ پاتھوں پر کاروبار کرتے ہوئے گذر رہی ہے - ان غریب لوگوں کو ٹرافک پولیس ستا رہی ہے - ان غریب لوگوں کو 300 روپے اور 400 روپے چالانات کر رہی ہے یہ غریب لوگ دن تمام میں 100 روپے بھی نہیں کما سکتے پھر کس طریقہ سے 300 روپے 400 روپے چالانات دے سکتے ہیں - ٹرافک پولیس ان غریب لوگوں کو بہت زیادہ پریشان کر رہی ہے - میں ہوم منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ فوری قانون میں ترمیم لاتے ہوئے چالانات کی فیس میں کمی کی جائے - ٹرافک پولیس ان مقامات پر غریب لوگوں کو چالانات کر رہی ہے جیسے مہدی پٹنم، یوسف گوڑہ، صنعت نگر، چادر گھاٹ، ہوٹل فراشاہ، پتھر گٹی وغیرہ - یہ غریب لوگ ان مقامات پر تقریباً 40 سال سے فٹ پاتھوں پر کاروبار کر کے اپنی زندگی گذار رہے ہیں اور ان غریب لوگوں کو ٹرافک پولیس پریشان کر رہی ہے - اگر ان غریب لوگوں کے کاروبار بند کر دیئے جائینگے تو شہر حیدر آباد میں بیروزگاری بڑھ جائیگی جس کی وجہہ سے کرائم میں اضافہ ھو جائیگا - میں پھر ایک بار ہوم منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ فوری قانون میں ترمیم کریں تاکہ غریب لوگوں کو ان چالانات سے راحت ملے -

جناب ٹی دیویندر گوڑ - سید سجاد صاحب نے جس مسئلہ کو اس ایوان میں اٹھائے ہیں میں نوٹ کر لیا ہوں - میں ضرور اس مسئلہ کو حل کرنے کی کوشش کرونگا -

శ్రీ కె.చంద్రశేఖరరావు :- అధ్యక్షా, ఉద్యోగ, నియామకాల్లో కానీ, విద్యార్థులకు సీట్లు కేటాయించడంలో కానీ, నాన్ లోకల్ కోటా పేరున తీరని అన్యాయం జరుగుతోంది. 15 శాతం నాన్ లోకల్ క్యాండిడేట్స్ పార్టిసిపేట్ చేయడానికి, ఓపెన్ కాంపటీషన్‌లో వచ్చిన 15 శాతాన్ని ఇప్పుడు నాన్ లోకల్‌గా రిజర్వు చేస్తున్నట్లుగా చర్యలు తీసుకొంటున్నారు. ఇటీవల భర్తీ చేసిన మెడికల్, ఇంజనీరింగ్ సీట్లలో ఇదే పద్ధతి అమలు చేశారు. మొన్నీమధ్య ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థులు యాజిటేషన్ చేస్తే, ఉస్మానియా యూనివర్శిటి వారు దానిని సవరించారు. ఇటీవల, డి.ఎస్.సి. లో కూడా ఉపాధ్యాయ నియామకాల్లో కొన్ని జిల్లాల్లో

30శాతం వరకు నాన్ లోకల్ పర్సంటేజీ పెంచి, 30శాతం పూర్తిగా నాన్ లోకల్ వారికి రిజర్వు చేస్తున్నట్లుగా జిల్లాకలక్టర్లు అమలు చేస్తున్నారు. దీనిని ప్రభుత్వం వెంటనే నిలుపు చేసి, సమీక్ష జరిపాలని కోరుతున్నాను. అవసరమైతే, డి.ఎస్.సి. నియామకాలను నిలుపు చేసి, దీన్ని రెక్టిఫై చేసి, తగు క్రమబద్ధీకరణ చర్యలు గైకొన్న తరువాత, 15 శాతం నాన్ లోకల్ కోటాలో, ఓపెన్ కాంపటీషన్‌లో మాత్రమే, నాన్ లోకల్ పార్టిసిపేట్ చేయడానికి అవకాశం కల్పించే విధంగ దీనిని సవరించారు. ఇప్పుడున్న డి.ఎస్.సి. నియామకాలను నిలుపు చేసి, బర్తీ చేస్తున్న మెడికల్, ఇంజనీరింగ్ సీట్లను నిలుపు చేసి, ప్రభుత్వం రెవ్యూ చేసిన తరువాత తెలంగాణా నిరుద్యోగులకు, విద్యార్థులకు న్యాయం చేసేట్లు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, ఈ రోజు మధ్యాహ్నం 610 జి.ఓ. విషయమై ఒక మీటింగ్ ఉంది. చాలా వరకు రెక్టిఫికేషన్ జరిగింది. అప్పుడు డిస్కషన్ చేసి ఈ విషయంలో తప్పకుండా యాక్షన్ తీసుకొవడం జరుగుతుంది.

శ్రీ ఆర్.పి.భాంజ్‌దేవ్ :-అధ్యక్షా, విజయనగరం జిల్లాలోని నా నియోజకవర్గమైన సాలూరులో సైన్స్, ఆర్ట్స్ గ్రూప్స్‌తో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అదనపు తరగతులు లేక ఇబ్బంది అవుతోంది. ఉన్న మూడు గ్రూపులు, మూడు షిఫ్టుల్లో నడుస్తున్నాయి. ఉత్తీర్ణత శాతం సాధించడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని పరిగణ లోకి తీసుకొని, వెంటనే అదనపు తరగతి గదులను మంజూరు చేయాలని ఉన్నత విద్యాశాఖ మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు :- గౌరవ సభ్యులు చేసిన సూచనను నోట్ చేసుకొన్నాను. తప్పకుండా చర్యలు తీసుకొంటాను.

శ్రీ వి.వేణుగోపాల రెడ్డి :-అధ్యక్షా, నెల్లూరు, ప్రకాశం జిల్లాల సరిహద్దులో **మోపాడు ప్రాజక్టు** ఉంది. ఆ ప్రాజక్టు క్రింద కావలి, ఉదయగిరి గ్రామాల్లో 2094 ఎకరాలు రిజిస్టర్డ్ ఆయకట్టు ఉంది. మరో రెండు వేల ఎకరాలు టి.సి. ఆయకట్టు ఉంది. ప్రకాశం జిల్లాకి సంబంధించి పామూరు మండలంకి నాలుగు వేల రిజిస్టర్డ్, మరో నాలుగు వేల టి.సి. మొత్తం 12 వేల ఎకరాల్లో నాలుగు వేల ఎకరాలు నెల్లూరు జిల్లాకు, 8వేల ఎకరాలు ప్రకాశం జిల్లాకు ఉంది. గత నాలుగు సంవత్సరాల నుండి ఒక సెంటు భూమిలో కూడా వ్యవసాయం చేయలేదు. ఈ సంవత్సరం మోపాడు రిజర్వాయరుకి నీరు రావడం జరిగింది. మీరు విడుదల చేశారు. ప్రకాశం జిల్లాకి మాత్రమే నీరు విడుదల చేయడం జరిగింది. నెల్లూరు జిల్లా రైతాంగానికి ఒక్క చుక్క నీటిని కూడా ఇవ్వడం లేదు.

ఉ.11.00

అలాగే ఏ విధంగా అయితే 1:2 శాతం ఆయకట్టుదారులు వున్నారో, ఆ ఆయకట్టు దారుల యొక్క డైరెక్టర్స్ నెల్లూరు జిల్లా నుంచి ముగ్గురు, ప్రకాశం జిల్లా నుంచి ఏడుగురు ఉన్నారు. ఈ రోజు మోపాడు రిజర్వాయరులో 21 అడుగుల నీరు వుంది దయచేసి మంత్రి గారు నెల్లూరు జిల్లా రైతాంగానికి నీరు అందించే సహాయం వలసిందిగా నేను తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, మోపాడు రిజర్వాయరుకు సంబంధించి గౌరవ సభ్యులు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు వాటర్ యివ్వవలసిందిగా కోరారు. తప్పకుండా పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

## ఆర్జీల సమర్పణ

( సభ్యులు శ్రీ పి. కిష్టారెడ్డి   శ్రీ బి. సత్యారావు   డా. ఎమ్. తిప్పే స్వామి   డా. జి.కుతూహలమ్మ   శ్రీమతి కె.సురేఖ శ్రీ ఎమ్.హనుమంత రావు గౌ. స్పీకర్‌కు అర్జీలను సమర్పించారు.)

MADAM SPEAKER: Now, tea break for ten minutes.

(Then the House adjourned at 11.02 a.m. for a tea break.)

సభ తిరిగి 11.32 నిముషాలకు సమావేశమైనది.
( శ్రీ ఎం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇంతకుముందే ప్రొటోకోల్ వైలేషన్ గురించి స్పీకర్‌గారి దృష్టికి తీసుకొచ్చాము. స్పీకర్‌గారు స్పెషల్ మెన్షన్‌కు అవకాశం ఇస్తామని చెప్పి ఉన్నారు . This is a protocol violation which I am bringing to your notice under Rule 226. చిత్తూరు ప్రాపర్‌లో ఓరియంటేషన్ వర్కుషాపు ఒకటి జరిగింది. It was inaugurated by Sri B. Gopalakrishna Reddy, Minister for Information Technology. దీనికి సంబంధించి రాజశేఖరనాయుడు, ప్రాజెక్టు డైరక్టర్, కలెక్టర్ చైర్మన్‌గా ఉన్న అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంటు ఏజన్సీ ఒకటి ఉన్నది. దానికి సంబంధించిన వర్కు షాపులో శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ మినిష్టర్‌గారు, డా.ఎన్. జనార్ధనరెడ్డి, మినిష్టర్ ఫర్ మెడికల్ అండ్ హెల్తు వీళ్లు పార్టిసిపేట్ చేసిన గవర్నమెంటు ఫంక్షన్‌లో స్థా నిక ఎంఎల్ఏను ఆహ్వానించలేదు. చైర్ నుంచి ఇచ్చిన డైరక్షన్‌కు వ్యతిరేకం, ప్రభుత్వం ఇచ్చిన ప్రొటోకాల్ రూల్సుకు వ్యతిరేకం . దయచేసి దీని గురించి తగు విధమైన చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. The local MLA is not invited and he is not involved at all. It is highly objectionable.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A.P. Lokayukta and Upa Lokayukta (Investigation) Rules:

"A copy of the Notification in which an amendment to the A.P. Lokayukta and Upa Lokayukta (Investigation) Rules issued through G.O. Ms. No.367, General Administration (S.C.E) Dept., dt.4.9.2001, as required under Section 20 (3) of the A.P. Lokayukta and Upa Lokayukta Act, 1983."

2. A.P. Panchayati Raj Act, 1994:

"A copy in each of the following Notifications with which certain rules were issued under A.P. Panchayati Raj Act, 1994, as required under Section 268 (4) of the said Act:

i) G.O.Ms. No.76, P.R & R.D (Rules), dt.13.3.2001.
ii) G.O.Ms. No.77, P.R & R.D (Rules), dt.13.3.2001.
iii) G.O.Ms. No.215, P.R & R.D (Pts.III), dt.25.6.2001.

3. 18th Annual Report of A.P.State Meat & Poultry Dev. Corpn. Ltd for 1994-95:

"A copy of the 18th Annual Report of Andhra Pradesh State Meat & Poultry Development Corporation Limited for the year 1994-95 as required under Section 19 (4) of the Companies Act, 1956 along with reasons for delay."

CHAIRMAN: Now, we will go to non-official business. నరసింహయ్యగారు,

(అంతరాయం)

## సభా కార్యక్రమము

చైర్మన్: ఈ రోజు చివరి రెండు గంటలు నాన్ అఫిషియల్ బిజినెస్ తీసుకుంటామని చెప్పారు. నరసింహయ్యగారు స్పీకర్‌గారితో మాట్లాడి వచ్చారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, కాలింగ్ అటెన్షన్సు, 304లు తీసుకోవాలి. ఒకవేళ చేంజి ఏమైనా చేస్తే మమ్మల్ని పిలచి మా అభిప్రాయం అడిగి తీసుకోవాలి. హౌస్‌యొక్క మూడ్ చూడాలి. ఈ రోజు తీసుకోకపోతే మేము అవకాశం కోల్పోతాము. అందుకని తక్కువ టైములో 30, 45 నిముషాలు వీటికి కేటాయించి అవి పూర్తి చేసి ఆ తరువాత దానిని తీసుకోమనండి. మళ్లీ టైము రాదు ప్రాబ్లమ్ అవుతుంది. The private members' business can be carried over.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, నేను తమరి ద్వారా మనవిచేసేది ఏమంటే నాన్ అఫిషియల్ రిజల్యూషన్‌కు సంబంధించి గం. 11.30 ని.ల నుంచి గం. 1.30 ని.ల వరకు ప్రతిసారి మనం తీసుకొనే ఆనవాయితీ వున్నది. దానిని కాదు అని చెప్పుతున్నారు. మొత్తం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య, రెండు రిజల్యూషన్సు ఉన్నాయి, రెండవ రిజల్యూషన్ డ్రాప్ చేసుకుంటున్నాము ఇప్పుడు దానిని క్యారీఆన్ చేయండి. ఒక్క రిజల్యూషన్ పాస్ చేసిన తరువాత ఇంద్రసేనారెడ్డిగారు చెప్పినట్టు తీసుకోండి.

CHAIRMAN: We will take the opinion of the floor leaders.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, రెండు 304లు తీసుకొని We will take up non-official resolutions from 12.30 P.M to 1.30 P.M.

శ్రీ టి. సీతారామ్: అధ్యక్షా, నిన్న గౌరవసభ్యులు బ్లాక్‌జాగిరి మీద వారు సమస్యను లేవనెత్తడం తమరికి తెలిసిన విషయమే. ఈ రోజు హౌస్‌కి సమాచారం ఇస్తానని చెప్పాను. తమరు ఇప్పుడు ఇవ్వమంటే ఇస్తాను.

చైర్మన్: ఐదు నిముషాలలో ఇవ్వండి.

శ్రీ టి.సీతారామ్: అధ్యక్షా,ఇటీవల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ బ్లాక్‌జాగిరి మీద ఇచ్చినటువంటి తీర్పు దరిమిలా రైతాంగం ఆందోళన చెందడం జరిగింది. వివిధ రాజకీయ పక్షాలు, నాయకులు, అలాగే వ్యాపార వర్గాలు, రైతు సంఘాలు చేసినటువంటి విజ్ఞప్తిల మేరకు సభకు హామీ ఇచ్చిన మేరకు నిన్న ఒక నిర్ణయం తీసుకున్నాము.
గతంలో ట్రేడర్సు కాని లేదా బెల్లం తయారు చేసుకున్నటువంటి రైతాంగానికి కాని ఎలాంటి ఇబ్బంది కలగకుండా తయారు చేసుకోడానికి గతంలో ఎట్లాగు అయితే ఉన్నదో దానిని రిస్టోర్ చేస్తూ డిసిషన్ తీసుకున్నాము. ఏదైనాసరే ఎక్సైజ్ డిపార్టుమెంటు

దృష్టికి వచ్చినప్పుడు వాళ్ల వే బిల్లు కాని లేదా వాలిడ్ డాక్యుమెంట్సు కాని ఇలాంటివి ఉన్నట్లుగా వాళ్లు చేసుకొన్నప్పుడు చేసుకోవచ్చు. స్పాట్‌లో ఎక్కడైనా దొరికితే మాత్రం అది కాన్సిఫికేషన్ చేయడానికి, సీజ్ చేయడానికి డిసిషన్ తీసుకోవడం జరిగిందని తమరి ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

CHAIRMAN: We have taken the opinion of the floor leaders. Now, we will take up matters under Calling Attention.

చైర్మ న్: ఫ్లోర్ లీడర్సు ఒపినియన్ లేకుండా ఎట్లా తీసుకోవాలి?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, లాస్ట్ అవర్లో 30 నిముషాలు స్ట్రిక్టుగా ఇవ్వండి.

శ్రీ కాగిత వెంకటరావు: అధ్యక్షా, ఇప్పుడు ఎజండా ప్రకారం వెళ్లితే ఎవరికీ ఇబ్బంది ఉండదు. డిస్కషన్‌కు టైమ్ వేస్టు కాదు ఎజండా ప్రకారం మనం అన్నీ విషయాలు చర్చించడానికి అవకాశం వుంటుంది. కాబట్టి ఎజండా ఫాలో కావాలని కోరుతున్నాను.

చైర్మన్: ఎజండా ప్రకారం అయితే కాలింగ్ అటెంషన్సు ఉన్నాయి.

We will take up the matters under Calling Attention immediately. I have taken a decision. Minister for Higher Education.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, చాంబర్సులో ఏమి చెప్పారు. మళ్లీ ఇక్కడకు వచ్చి ఇది ఏమిటి? I am extremely sorry for it.
ఉ.11.40

(మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మేడమ్ స్పీకర్: ఈ రోజు శుక్రవారం. కనుక చివరి రెండు గంటలు, 11.30 నుండి 1.30 వరకు ప్రైవేట్ మెంబర్స్ బిజినెస్ టేకప్ చేయాలి. ఆవిధంగా చేద్దామా? కాదని అనేట్లయితే, ఫ్లోర్‌లీడర్స్ మరియు గౌరవసభ్యులందరూ ఒప్పుకునేట్లయితే 40 నిమిషాల్లో 304, రూల్.74 క్రింద కాల్ ఎటెన్షన్‌లు పూర్తిచేసి ప్రైవేట్ మెంబర్స్ బిజినెస్‌కు వెళదామా? అందరూ ఏకాభిప్రాయానికి వచ్చినట్లయితే ఆవిధంగా మనం ప్రొసీడ్ అవ్వవచ్చు. రాజశేఖరరెడ్డిగారూ, మీరు చెప్పండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: మా అందరి అభిప్రాయాలు తీసుకోవటంవల్ల మరో పది నిమిషాలు వృధా అవుతుంది. నరసింహయ్యగారు అనేదేమంటే ప్రైవేట్ మెంబర్స్ బిజినెస్ క్రింద ఇష్యూ లేవనెత్తే హక్కు తనకుందని, 10 నిమిషాల్లో ముగిస్తానని అంటున్నారు. 10 నిమిషాల సమయం ఇవ్వండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: 10 నిమిషాలు కాదు, అరగంట తీసుకోమనండి, చివరగా తీసుకోమనండి.

మేడమ్ స్పీకర్: ఈ రోజు శుక్రవారం, ప్రైవేట్ మెంబర్స్ బిజినెస్ టేకప్ చేయాలి. తరువాత రెగ్యులర్ ఎజెండాకు వెళదాము. మీరందరూ సహకరించాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: రైట్ అనేదానితో ఇంత గట్టిగా ఉంటే ఎట్లా మేడమ్? సహకరించటం అంటే ఊరక కూర్చోవటమా?

మేడమ్ స్పీకర్: ప్రతి దానికీ ఇలా అయితే ఎట్లా? అర్థంచేసుకోవాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: 12.00 గంటలలోపు పూర్తిచేస్తారా? చెప్పండి.

మేడమ్ స్పీకర్: పూర్తిచేస్తారు. Now Non-official Business. నరసింహయ్యగారూ, మీరు మాట్లాడండి.

## అనధికార తీర్మానములు

## 1. ప్రభుత్వ ఆసుపత్రులలో పేదవారి నుండి వినియోగ చార్జీల వసూలుకు సుబందించిన జీ.వో.ను ఉపసంహరించుట గురించి

SRI NOMULA NARASIMAIAH: Madam , I beg to move " This House recommends to the Government to withdraw the G.O. pertaining to collectio of user chargesin Government Hospitals from poor people and also to take steps to run the Government Hospitals effectively.

MADAM SPEAKER : Resolution moved.

శ్రీ నోముల నరసింహయ్య: నేను తమరిద్వారా మూవ్ చేసిన అనధికార తీర్మానానికి సంబంధించి కొన్ని విషయాలు సభ దృష్టి కి తీసుకురాదలచాను. ప్రభుత్వ ఆసుపత్రులలో పేదవారివద్దనుండి వినియోగ ఛార్జీల వసూలుకు సంబంధించి ఏప్రిల్ 23వ తేదీన ఇష్యూ చేసిన జి.ఓ.170 అమలుచేయటం ప్రారంభించినప్పటినుండి ఆసుపత్రులకు రోగులు దూరమయ్యారు. ముఖ్యంగా దళితులు, మహిళలు, వృద్ధులు, పిల్లలు ఆసుపత్రులకు దూరమవుతున్న పరిస్థితి ఉన్నది. కనుక ఈ తీర్మానం ద్వారా సభా దృష్టికి, ప్రభుత్వ దృష్టికి నేను తీసుకురాదలచిన విషయమేమంటే ఇంతమందిని ఈవిధంగా ఇబ్బందులకు గురిచేస్తూ యూజర్ ఛార్జెస్ వసూలుచేయటానికి అనుమతించే ఈ జి.ఓ.170ను వెంటనే రద్దుచేయాలని కోరుతున్నాను. అమెరికాకు చెందిన రాట్ కార్పొరేషన్ సర్వేచేసి ఈ యూజర్ ఛార్జెస్‌వల్ల 18% రోగులు తగ్గారని చెప్పటం జరిగింది. కెన్యాలో 52% రోగులు వైద్యానికి దూరమయ్యారు. టాంజానియాలోని దారూసలాంలో 1994లో 53.4% రోగులు వైద్య సేవలకు దూరమవటంవల్ల, అక్కడి ప్రభుత్వం దీనిని గుర్తించి వెంటనే ఈ యూజర్ ఛార్జెస్ ఉపసంహరించుకున్న దాఖలాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా చూసినప్పుడు ఇటువంటి ఉదాహరణకు మన కళ్లముందు కన్పిస్తున్నాయి. మనం కూడా ఈ యూజర్ ఛార్జెస్ వసూలు చేయటం మొదలుపెట్టిన తరువాత మన ఆసుపత్రులలో చూపించుకుంటున్న రోగుల సంఖ్య కూడా తగ్గింది. ఉదాహరణకు శ్రీకాకుళం ఆసుపత్రిలో ఇదివరలో రోజువారీ 926 మంది వచ్చేవారు. అది తమరికి బాగా తెలుసు. ఈ రోజు ఆసుపత్రిలో చూపించుకునే ఆ రోగుల సంఖ్య 431కి తగ్గిపోయింది. నెల్లూరు సంబంధించి 470 మంది రోగులు రోజూ వచ్చేవారు. ఈనాడు 100 మంది మాత్రమే వస్తున్నారు. ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే ప్రభుత్వం ఒకవైపు తెల్లకార్డు ఉన్నవారికి వైద్యం అందుతుందని చెబుతుంది. తెల్లకార్డుకు సంబంధించి కూపన్స్ ఇష్యూ చేశారు. అవి కొంతమందికి వచ్చాయి, కొంతమందికి రాలేదు. చాలామంది అర్హులైనవారికి కార్డులు లేవు. అర్హులైన లక్షలాదిమంది దళిత, పేదవర్గాలవారు కార్డుల కొరకు ఎదురుచూస్తున్నప్పటికీ ఇవ్వటానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు. తెల్లకార్డులు ఉన్నవారికి వైద్యం చేస్తామన్నది ఎట్లా ఉందంటే, ''తెనాలిరామలింగడు కాలే పాలను పిల్లికి పోసినట్లు'' ఉంది.

గౌరవ ప్రతిపక్ష నాయకులు, ప్రభుత్వం తరపున మంత్రులు అందరూ ఈ సభలో ఉన్నారు. వీరందరూ ఆలోచించవలసిన మరొక విషయం ఏమంటే Andhra Pradesh agenda for Economic Reforms అనేదాంట్లో వైద్యసేవలన్నింటినీ ప్రైవేటైజ్ చేస్తామని స్పష్టంగా ఒప్పుకున్నారు. ఇది నిజమా, కాదా? ఆ జి.ఓ.ను ఉపసంహరిస్తారా, లేదా? రోగం వస్తే మందు వేస్తామని అన్నారు. రోగం వస్తే మందు ఇవ్వడానికి కూడా ఇంత దయనీయ పరిస్థితుల్లో ప్రభుత్వం ఆలోచిస్తోందంటే ఏమనాలో నాకైతే అర్థంకావటంలేదు. ప్రత్యేకించి యూజర్ ఛార్జెస్ ఇంపోజ్ చేసిన తరువాత రోగులకు వైద్య సేవలు మెరుగుపడ్డాయంటున్నారు. నేను ఈమధ్యన హైదరాబాదులో మెటర్నిటీ హాస్పటల్‌కు వెళ్లి చూస్తే అక్కడ హాస్పటల్ రిపెయిర్స్ కోసం రోగులవద్ద వసూలు చేసిన మొత్తాన్ని ఉపయోగించటం జరిగిందని తెలిసింది. ఇంతకంటే దుస్థితి మరొకటి ఉన్నదా? ఇంతకంటే రాజ్యాంగ వ్యతిరేకమైన చర్య మరొకటి ఉన్నదా అని తమరిద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. కాకినాడ ఆసుపత్రివారు ఈవిధంగా వసూలుచేసిన ఛార్జెస్‌లోని ఒక కోటి రూపాయలను ఎస్టాబ్లిష్‌మెంట్, ఇతర ఖర్చుల కోసం వాడటం జరిగింది. కోట్లకు కోట్లు వసూలు చేసినప్పటికీ వైద్య సేవలు సక్రమంగా అందించటంలేదు. ఎస్టాబ్లిష్‌మెంట్ ఖర్చులను ఈ డబ్బునుండి తీసుకుంటున్నారంటే, శవాల మీద గుడ్డలు కూడా తీసుకునే పరిస్థితిలో ఉన్నట్లు అవగతమవుతోంది తప్ప మరొకటి కాదు. ప్రభుత్వం ఆలోచించాలి. పేదవాడు వైద్యానికి దూరం కాకుండా కనీస వైద్య సేవలు అందిస్తామన్నారు.

2000 సంవత్సరం నాటికి అందరికీ పూర్తి ఆరోగ్యం అందచేస్తామన్నారు. ఆ ఆరోగ్యం ఎంతవరకు వచ్చింది? ఈనాడు ఆరోగ్యం అసలు లేకుండా పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రాథమిక వైద్య కేంద్రాలలో డాక్టర్లు లేరు. స్వయంగా నేను ప్రభుత్వ ఇ.ఎన్.టి. ఆసుపత్రికి వెళితే సూపరింటెండెంట్ రూమ్ నంబరు.10కి వెళ్లమన్నారు. ఇంకా సమర్థనీయంగా సేవ చేస్తున్నామని ప్రభుత్వం భావిస్తే ఏమనాలో నాకు అర్థంకావటంలేదు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో మీ ప్రభుత్వం మాటల్లో నిజం అంత ఉంది. బీదవాడికి వైద్యసేవలు మృగ్యమవుతున్నాయి. ఈ విషయాన్ని గమనించాలి. బ్రిటిష్ కాలంలోని వైద్యసేవలను ఒకసారి పరిశీలన చేస్తే ప్రజలు చనిపోతున్నారని, 40,000 మందికి ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండాలని భావించి వారు ఆ సౌకర్యం కల్పించారు. వారు పరాయి దేశస్థులైనప్పటికీ పూర్తి వివరాలను సేకరించి వారు ఆరోగ్య కేంద్రాలను స్థాపించారు. నవాబు పరిపాలనా కాలంలో కూడా లక్షమందికి ఒక ప్రాథమిక ఆసుపత్రిని పెట్టారు. ఉచితంగా వైద్యం అందిచనట్లయితే ప్రజలు చనిపోతున్నారని భావించి ఆనాడు వారు ఉచిత వైద్యం అందించటం జరిగింది. మీరు ఎటు ఆలోచిస్తున్నారు? ప్రపంచబ్యాంకు ఎటు వెళ్లమని చెబితే అటు వెళుతున్నారు. Andhra Pradesh agenda for Economic Reformsలో ఖచ్చితంగా మీరు వైద్య రంగాన్ని ప్రైవేటుపరం చేయబోతున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా వాస్తవాలు మీరు అంగీకరించండి. రోగాలు వచ్చిన ప్రజలను ఆదుకోండి. కార్పొరేట్ ఆసుపత్రులు వేస్తున్న ఛార్జెస్‌కంటే తక్కువ తీసుకుంటున్నామని చెబుతున్నారు. ఎక్స్‌రేకు రూ.80, చిన్నచిన్న పరీక్షలకు రూ.50 వసూలు చేస్తున్నారు. తెల్లకార్డు ఉన్న పేదవారికి ఉచితంగా చేస్తామంటున్నారు, కార్డులేమో మనం ఇవ్వలేదు. డబ్బు ఆరకంగా వసూలు చేస్తున్నప్పటికీ మనకు స్పృహ లేని పరిస్థితి ఉంది. ఉస్మానియా ఆసుపత్రిలోని కార్డియాలజీకి ఇద్దరు ప్రొఫెసర్స్ మాత్రమే ఉన్నారు. వివిధ డిపార్ట్‌మెంట్‌లలో చాలా ఖాళీలు ఉన్నాయి. వారందరినీ అపాయింట్ చేయటానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు. డాక్టర్స్ ఖాళీలన్నీ అట్లానే ఉంటున్నాయి. యూజర్ ఛార్జెస్ వసూలు చేసి అక్కడకు రోగులు రావటంలేదనే వంక చూపించి ఆసుపత్రులకు తాళం వేయాలని భావిస్తున్నట్లు కన్పిస్తున్నది. దీని వెనుక ఒక ప్రధానమైన కుట్ర ఉన్నది. వైద్య సేవలన్నింటినీ ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులకు ధారాదత్తం చేసే కుట్ర జరుగుతోంది. ఈ కుట్రను ప్రజలు అర్థంచేసుకుంటున్నారు. ప్రజలు వైద్య సేవలకు దూరం అవుతున్నారు. ఈ విషయం ఆలోచించాలని తమరిద్వారా మనవిచేస్తున్నాను.

ఉ.11.50

ప్రత్యేకించి నేను చెప్పేదేమంటే పేదవారికి వైద్య సేవలు దూరం చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీలే నెరవేరడం లేదు. ఇదేసభలోఅన్ని ఆసుపత్రులకు మూడు నెలల లోగాసి.టి.స్కాన్‌లు సరఫరా చేస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి

గారు అస్యూరెన్స్ ఇచ్చి మూడు నెలలు దాటిపోయింది. ఇప్పుడు 8వ నెల గడుస్తున్నది. అయినా ఇంతవరకు ఆ హామీ కార్యరూపం దాల్చలేదు అంటే ప్రభుత్వానికి పేదల పట్ల వారి ఆరోగ్యం పట్ల ఉన్న శ్రద్ధ ఏమిటో తెలుస్తున్నది. ఈ రాష్ట్రంలో పేదవారికి కనీస ఆరోగ్య సేవలు కూడా అందుకునే భాగ్యం కూడా దక్కకుండా చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? ఇప్పటికైనా ఆలోచించండి. ఒక వైపు నిమ్స్ లాంటి కార్పొరేట్ ఆసుపత్రులకు కోట్లాది రూపాయలు మంజూరు చేసి అక్కడ చిన్న చిన్న వాటికి వందల్లో వేలల్లో డబ్బు వసూలు చేస్తున్నారు. మా మాజీ శాసన సభ్యులు శ్రీ రాఘవ రెడ్డి గారికి రాత్రికి రాత్రి ఆరోగ్యపరంగా ఇబ్బందికరమైన పరిస్థితి వచ్చినప్పుడు అక్కడికి వెళితే స్ట్రెచర్ ఉపయోగించుకున్నందుకు ఐదు వందల రూపాయలు వసూలు చేశారు. ఇంతకంటే విడ్డూరమేమైనా ఉంటుందా? నడవలేని స్థితిలో ఉన్న రోగి కొరకు స్ట్రెచర్‌ను ఉపయోగించి ఐదువందల రూపాయలు వసూలు చేస్తే అదే పేదవాడు ఆ డబ్బు పెట్టగలడా? మీరు ఎవరికి సేవలు అందిస్తున్నారో ఆలోచించండి. మీరు ఎప్పుడూ ప్రపంచబ్యాంకు కోసం, ప్రపంచ బ్యాంకు అందించే అప్పు కోసం చేతులు చాపుతుంటే ప్రజలు మిమ్మల్ని క్షమించరు. ప్రజలు అన్నీ వాచ్ చేస్తూనే ఉన్నారన్న సంగతి మీరు విస్మరించకండి. పేదవారికి వైద్యం నుండి దూరం చేసే ఏప్రిల్ 23, 2001న జారీ చేసిన ఈ జీ.ఓ.170 ని వెంటనే ఉపసంహరించుకోండి. ఈ జీ.ఓ. పేరుతో ప్రభుత్వ ఆసుపత్రులలో వసూలుచేస్తున్న యూజర్స్ ఛార్జీల విషయంలో గతంలో అనేకసార్లు చెప్పడం జరిగింది. అయినాసరే చెవిటివాని ముందు శంఖం ఊదినట్లు మీరు పెడ చెవిని పెడుతూ అది శంఖం కాదు బొంకం అనుకుంటే మీరు ఎటువైపు పోతున్నారో ఆలోచించుకోండి. మీరు పేదవారికి సేవలు అందిస్తున్నారా లేక ప్రపంచబ్యాంకు అప్పు కోసం చేతులు చాస్తూ ప్రజల కోసమే ఇవన్నీ చేస్తున్నామని అంటే ప్రజలు క్షమించరు. అధ్యక్షా, మీకు పేదల ఇబ్బందులుతెలుసు. కాబట్టి ఆ యూజర్ ఛార్జెస్ వసూలు చేసే జీ.ఓ. ను వెంటనే ఉపసంహరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మేము ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదించ వలసిందిగా కూడా కోరుతున్నాను. యూజర్ ఛార్జెస్ వసూలు పేరుతో మీరు పెద్దలకు మేత వడేస్తూ, పేదలకు పస్తులుంచే ఈ పద్ధతిని వెంటనే ఉపసంహరించుకుని మా తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేస్తూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

## ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల విషయములు

### 1. రాష్ట్రంలో కొత్తగా మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు కల్పించిన సదుపాయాల గురించి

శ్రీ కరణం రామచంద్రరావు: గిరిజన, వెనుకబడిన మండలాలలోని ప్రజలకు ఇంటర్మీడియేట్ విద్యను అందుబాటులో ఉంచేందుకు వీలుగా ప్రభుత్వం 2001-2002 విద్యా సంవత్సరానికి జూనియర్ కళాశాలలు లేని కొన్ని గిరిజన మండలాలు, వెనుకబడిన మండలాలలో 124 ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ప్రారంభించేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఆ జూనియర్ కళాశాలలకు మొదట నాలుగు గ్రూపులను మంజూరు చేయడమైనది. అవి 1) మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ 2) బయోలాజికల్ సైన్సెస్, ఫిజక్స్, కెమిస్ట్రీ 3) మాథ్స్, ఎకనామిక్స్, కామర్సు 4) సివిక్స్, ఎకనామిక్స్, కామర్సు. ప్రతి జూనియర్ కళాశాలకు ప్రిన్సిపాల్ తోబాటు 14 బోధనా పదవులను, 6 బోధనేతర పదవులను మంజూరు చేయడమైనది.

దరిమిలా, రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన 124 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఫర్నిచర్, ల్యాబ్ పరికరాలు వంటి మౌలిక సదుపాయాలు, ఇతర కార్యాలయ ఖర్చుల నిమిత్తం 15.2.2001 తేదీ గల ఉన్నత విద్యా(ఐఇ.2) శాఖ ఆర్‌టి నెం .934 జీ.ఓ. ద్వారా రూ.8.68 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమైనది ఈ నిధులతో లేబరేటరీ పరికరాలు, ఫర్నిచరు కల్పించేందుకు త్వరలో ఏర్పాటు చేయడమవుతుంది. అంతేగాకుండా కొత్తగా మంజూరైన ఈ 124 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లించే నిమిత్తం రూ. 14కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమైనది.

(శ్రీ ఎం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు. )

శ్రీ పల్లె రఘు నాథరెడ్డిః అధ్యక్షా, ఇంటర్మీడియేట్ విద్యను మారుమూల ప్రాంతాలలోని విద్యార్థులకు అందుబాటులో వుండడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం 2000–2001 సంవత్సరంలో 51 జూనియర్ కళాశాలలను, 2001–2002 సంవత్సరంలో 124 జూనియర్ కళాశాలలను మంజూరు చేసింది. ఈ 124 లో బోధనా సిబ్బందిని సగం మందిని ఎపిపిఎస్సి ద్వారా, సగం మందిని అర్హులైన టీచర్లకు ప్రమోషన్స్ ఇవ్వడం ద్వారా భర్తీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం . ఎపిపిఎస్సి ద్వారా లెక్చరర్ పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకున్నప్పటికీ ఇంకా వారికి పోస్టింగ్స్ ఇవ్వలేదు. కాబట్టి వారికి త్వరలోనే పోస్టింగ్స్ ఆలోచన ప్రభుత్వానికి వుందా?

ఈ 124 కళాశాలలో బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లించే నిమిత్తం రూ. 14కోట్లు మంజూరు చేసినట్లు మంత్రిగారు తెలియజేశారు. అదే విధంగా ఆయా కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.8.68కోట్లు మంజూరు చేయడమైనదని తెలియజేశారు. అదేవిధంగా గత సంవత్సరంలో మంజూరైన 51 కళాశాలలకు ఈ గ్రాంటు రిలీజ్ చేసే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా? అదేవిధంగా ఈ 124 కళాశాలలో లైబ్రరీ పుస్తకాలకు అవసరమైన డబ్బును ప్రభుత్వం రిలజ్ చేస్తుందా? ఈ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చాలా వాటికి భవనాలు లేవు. ఉదాహరణకు మా నియోజకర్గం అయిన నల్లమడ లో మరియు కందుకూరులో ఇంతవరకు బిల్డింగులు మంజూరు కాలేదు. కాబట్టి జూనియర్ కళాశాలలకు భవనాలు మంజూరు చేసే ఆలోచన ఏమైనా వుందా? పది సంవత్సరాల క్రితం వెయ్యి జూనియర్ కళాశాలలు, రెండు లక్షల మంది విద్యార్థులుండేవారు. ఈరోజున 2972 జూనియర్ కళాశాలలు, తొమ్మిది లక్షల మంది విద్యార్థులున్నారు. ఈ కళాశాలల్లో లైబ్రరీ పుస్తకాలు తదితర మౌలిక సదుపాయాల కోసం డబ్బును వెంటనే రిలీజ్ చేయవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా పది మంది ఆర్ఐఓ లు పని చేస్తున్నారు. వీరు ఆ కళాశాలలను తనిఖీలు చేసి పర్యవేక్షించడం జరుగుతోంది. వారిని కనీసం జిల్లాకు ఒకరిని చొప్పున నియమించే ఆలోచన ఏమైనా వుందా? అదే విధంగా ఈ జూనియర్ క ళాశాలల్లో వృత్తి విద్యను ప్రోత్సహించడం కోసం వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టే ఆలోచన వుందా? సెపరేట్ డైరెక్టరేట్ పెట్టి డివిఓ లను నియమించే అవకాశాన్ని పరిశీలన చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావుః అధ్యక్షా, కొత్తగా ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాలలన్నింటిలోనూ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయడం కోసం చర్యలు తీసుకోవడం జరిగింది. అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్స్ ఇవ్వడం ద్వారా 50శాతం పోస్టులను, సర్వీసు కమిషన్ ద్వారా 660 పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ఎపిపిఎస్సి సెలెక్షన్ అయిపోయి లిస్ట్ కూడా వచ్చింది. అయితే కొంతమంది అభ్యర్థులు ట్రిబ్యునల్ను ఆశ్రయించడం వల్ల వాటి నియామకంపై ట్రిబ్యునల్ స్టే ఇచ్చింది. స్టే వెకేషన్ కోసం చర్యలు తీసుకోవడం జరిగింది. ఒక వారం రోజుల్లో స్టే వెకేషన్ అయిపోగానే ఆ పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు చెప్పినట్లు లైబ్రరీ పుస్తకాల విషయంలో కంటింజెన్సీ గ్రాంటు నుంచి భరించడానికి అనుమతిస్తాం . వారు చెప్పినట్లు ఎఫెక్టివ్ అడ్మినిస్ట్రేషన్ ఇవ్వడానికి, రీఆర్గనైజేషన్ గురించి, ఆర్ఐఓస్ నియామకాల విషయంలో ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం . డివిఓస్ గురించి టెక్నికల్ ఎడ్యుకేషన్ గురించి పరిశీలించడం జరుగుతుంది. సెపరేట్ డైరెక్టరేట్ పెట్టాలనే ఆలోచన లేదు. వీటన్నింటినీ సక్రమంగా నిర్వహించడం కోసం నిర్ణయాలు తీసుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది.
మ 12.00

## 2. గొర్రెలు, మేకలు ఇతర పశువులకు మేపకం రుసుమును ప్రవేశపెట్టుట గురించి

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, 1968కి ముందు ఆంధ్రప్రదేశ్‌లో అడవులలో మేయడాన్ని క్రమబద్ధీకరించడం జరిగింది. పశువులు, ఇతర జంతువులు మేయడానికి అడవులకు వెళ్లినందుకు రుసుమును విధించడం జరిగింది. 1968 సంవత్సరంలో రాష్ట్రంలో నెలకొని వున్న అనావృష్టి పరిస్థితులను దృష్టిలో వుంచుకుని మేసినందుకు రుసుమును విధించే పద్ధతిని ప్రభుత్వం రద్దు చేసింది. ప్రస్తుతం మేకలు మినహా అన్ని రకాల పశుగణం అడవులలో ఉచితంగా మేయవచ్చును.

అధిక సంఖ్యలో ఉత్పత్తియేతర పశుగణ నిర్వహణను నిరుత్సాహపరిచేందుకు మేపే రుసుమును ప్రవేశపెట్టడం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో అటవీ ప్రాంతాలలో క్రమబద్ధీకరించిన మేత మేసే పద్ధతిని 1988, జాతీయ అటవీ విధానం ఉద్దేశిస్తున్నది. 2000 సెప్టెంబరులో ముగిసిన అటవీ పెంపక ప్రాజెక్టు మొదటి దశలో రాష్ట్రంలో అడవులలో పశువులకు మేత మేసే విధానం వుండాలని ప్రపంచ బ్యాంకు సూచించింది. జాతీయ అటవీ విధానం మార్గదర్శక సూత్రాలు, ప్రపంచ బ్యాంకు చేసిన సూచనలను దృష్టిలో వుంచుకుని ముసాయిదా అటవీ విధానాన్ని రూపొందించడమయింది. దానిని చర్చించడం జరుగుతున్నది రూపొందుతున్న ప్రపంచబ్యాంకు సహాయం అందించే ఆంధ్రప్రదేశ్ అటవీ పెంపక ప్రాజెక్టు రెండవ దశలో మేత మేసే రుసుమును విధించాలనే నిర్దిష్ట సూచనలేవీ ప్రపంచ బ్యాంకు చేయలేదని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఏదేమైనప్పటికీ, అడవులలో పశువులు మేయడం అత్యధికమైనదని మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. రాష్ట్రంలో పశుగణ సంఖ్య స్థిరంగా పెరుగుతున్నది. పశుగణంలో చాలా వరకు వాటి మేతకై అటవీ భూములపై ఆధారపడి వున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 1999 లెక్కల ప్రకారం పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు మొత్తం సంఖ్య 3.50కోట్లు వుంది. పశుగణ సంఖ్యలో స్థిరమైన పెరుగుదలను పశుగణం వల్ల అడవుల దెబ్బతినడాన్ని పరిశీలిస్తూ, అడవులలో సత్వరమే మేత మేయడాన్ని క్రమబద్ధీకరించాల్సిన అవసరం వుంది. ఏమైనప్పటికీ, ప్రభుత్వం ఈ అంశంపై నిర్ణయం తీసుకోవలసి వుంది.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, నేను మంత్రిగారిని ఒక విషయం సూటిగా అడిగాను. వారు కూడా పాలసీ గురించి దాపరికం లేకుండా చెప్పినందుకు ముందుగా నేను వారికి ధన్యవాదాలు తెలియజేసుకోవలసిన అవసరం వుంది. 2000 సంవత్సరం, సెప్టెంబరులో ఆంధ్రప్రదేశ్ అటవీ పెంపకం ప్రాజెక్టు మొదటి దశలో రాష్ట్రంలో అడవులలో పశువులు మేత మేసే విధానం వుండాలని ప్రపంచబ్యాంకు సూచించిందని వారు చెప్పడం జరిగింది. అధ్యక్షా, మనం ఆంధ్రదేశంలో వున్నాం . సార్వభౌమాధికారం కలిగిన భారతదేశ రాజ్యాంగం సూచిస్తే గర్వపడాలి గాని ఈ విధంగా ప్రపంచబ్యాంకు సూచిస్తే ప్రభుత్వ సిగ్గు పడాలని మనవి చేస్తున్నాను. We are independent citizens of India. అసలు ప్రపంచబ్యాంకు సూచించడమేమిటి? కొన్ని విషయాలను క్లారిఫై చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అడవులు హరించుకపోతున్నాయని చెప్పి ప్రపంచబ్యాంకు సూచనల మేరకు పన్ను వేస్తామని ఒక పాలసీ చేశారు. అధ్యక్షా, నాకు పాలసీ అంటే కోపం లేదు. ఎందుకంటే విద్యుత్ పాలసీ చేశారు, దాని వల్ల ఏమి జరిగిందో అందరికీ తెలుసు, అందరూ అనుభవిస్తున్నారు. అదే విధంగా అనేక పాలసీల పేరుతో, ఉపసంఘాల పేరుతో, చర్చల పేరుతో ఎంత ముంచారో, ఎంత పెంచారో అంత పెంచారు. ఈ పాలసీలో ఏమి ఉందంటే సంవత్సరానికి గేదెకు రూ.30లు, గొర్రెకు రూ.10లు, ఆవుకు, ఎద్దుకు రూ.15లు, గుర్రం మరియు ఇతర జంతువులకు రూ.5లు, leader of the goat - దీని మీద ప్రేమ ఎక్కువ మన ప్రభుత్వానికి, దీనికి ఒక్కొక్క దానికి సంవత్సరానికి రూ.40లు, రెండు సంవత్సరాల దూడకు రూ.5లు, వలస వచ్చే జంతువులకు సంవత్సరానికి ఒక్కొక్క దానికి రూ.50లు పన్ను వేయడం జరుగుతుందని వుంది. ఇది ఎలా వుందంటే, పరాయివాడు మన దేశాన్ని పరిపాలిస్తున్నపుడు మనల్ని ఇబ్బందులు పెట్టడానికి బొట్టుకు పన్ను, జుట్టుకు పన్ను, పోతే పన్ను, కూకుంటే పన్ను, లేస్తే పన్ను వేశాడు. ఇక్కడ కూడా పరిస్థితి అలాగే వుంది. ఇది ఎక్కడి ప్రభుత్వం అధ్యక్షా? ఈ ప్రభుత్వం ప్రజల కోసం లేదా? ఈ రకమైన పన్నులు వేస్తే పేదవాడు బ్రతుకుతాడా? ప్రత్యేకించి అడవి బిడ్డలైన దళితులు, గిరిజనుల మీద పన్నులు వేస్తే వాళ్లు ఎలా బ్రతుకుతారు?

వాళ్లు ఇస్తున్న ఆదాయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. పశు సంపద ద్వారా ఏటా రూ. 600 కోట్లు, గొర్రెలు, మేకల మాంసం ద్వారా 86కోట్ల ఆదాయం వస్తోంది. ఇంకొక విచిత్రం ఏమంటే 322 లక్షల జంతు, పశు సంపద వుందని మన మంత్రిగారు ఒప్పుకున్నారు. రూ.1600 కోట్లు పాల ఉత్పత్తి, మాంసం, తోళ్లు వగైరా వగైరా ల ద్వారా ఆదాయం వస్తోంది. ఇంత ఆదాయం వస్తుంటే, పాలు ఇచ్చే గేదెను కసాయి వాడికి అమ్మినట్లుగా లేదా ఈ పాలసీ? పశు సంపద పెరిగిందని అంటున్నారు, దాన్ని ప్రభుత్వం పరిశీలించుకోవాలి. పశు సంపద 30,40 సంవత్సరాల నాటికంటె ఈనాడు పెరిగింది, నిజమే. గేదెలు 40శాతం పెరిగాయి, పశువుల సంఖ్య 20 శాతం మాత్రమే పెరిగింది. అధ్యక్షా, ఇక్కడ వుండే గౌరవ సభ్యులంతా కూడా వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వారే . పది శాతం గేదెలు మాత్రమే అడవులకు పోతాయి, మిగతావి పోవంటే ప్రభుత్వం ఎంత అజ్ఞానంలో వుందో చూడండి, ఈవిధంగా వుంటే ప్రభుత్వాన్ని ఇక ఎవరు రక్షిస్తారు? ప్రపంచ బ్యాంకు సూచనల మేరకు ఈ ప్రభుత్వం నాశనం చేయాలని చూస్తున్నదే తప్ప మరొకటి కాదు.

ఇప్పుడు కూడా అడవులను అభివృద్ధి చేయాలి, దాన్ని నేను కాదనడం లేదు. విఎస్ఎస్ క్రింద అడవుల కోసం మీరు ఖర్చు పెట్టింది రూ.350కోట్లు మాత్రమే. ఫారెస్ట్ మేనేజ్మెంటు క్రింద రూ.650కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. మన ఆంధ్ర రాష్ట్రంలో మొత్తం 2.74కోట్ల హెక్టార్ల భూమి వుంది. అందులో సుమారు 62 లక్షల హెక్టార్లు అటవీ ప్రాంతం వుంది. అన్ని పైసలు ఖర్చు పెట్టి ఎంత అడవిని పెంచారంటే 62లక్షల హెక్టార్లలో 20లక్షల హెక్టార్ల కంటె ఎక్కువ అడవి వుంటే ఒకసారి క్వొశ్చయన్ పర్మిట్ చేస్తే ప్రభుత్వం చెప్పాలని కోరుతున్నాను. ఈ డబ్బులన్నీ ఎవరు మేస్తున్నారు? నోరులోని మేకలు, గొర్రెలు మేయడం లేదు, రెండు కాళ్ల జంతువులు మేస్తున్నారు. అవినీతి జరుగుతోంది. కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంటే ఒక్క చెట్టు కూడా బ్రతకడం లేదు. అనంతపూర్ జిల్లాకు 20కోట్ల మొక్కలు ఇచ్చామని నిన్న చెప్పారు. దీన్ని బట్టి చూస్తుంటే మొత్తం అనంతపూర్ అంతా ఎక్కడ చూసినా మొక్కలు వున్నట్లు అనుకోవలసి వస్తోంది.

అధ్యక్షా, ఇది ప్రజా ప్రాధాన్యత గల అంశం . పాలసీ పేరుతో మా అడవి బిడ్డలను , జాతులను మరొకసారి ఏదో రకంగా మీ ఇనుప క్లచెస్ క్రింద వుంచకండి, మమ్ములను రక్షించండి. మీ పాలసీని ఉపసంహరించుకోండి. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించవద్దు. మీరు గతంలో చెప్పినటువంటి మేకల నిషేధం దీని ద్వారా అమలవుతోంది. 40 గొర్రెలుంటే రెండు **leaders of the goats** వుండాలంటున్నారు, వున్నటువంటి మిగతా 56లక్షల మేకలు ఎక్కడికి పోవాలి? వాటికి మీరేదైనా మేపు ఇస్తారా? ఈ పాలసీ ప్రజా వ్యతిరేకంగా వుంది. మీరు దీనిపై ఒకసారి పునరాలోచించండి. నిజంగా మీరు ప్రత్యేకించి దళితులను, పేదలను రక్షించదలుచుకుంటే ఈ పాలసీని ఉపసంహరించుకోండి. పది లక్షల కుటుంబాల కుర్మలు, యాదవులు వీటిపై ఆధారపడి బ్రతుకుతున్నారు. వారి మీద ప్రేమ వుంటే దయచేసి ఒకసారి ఈ పాలసీ మీద ఆలోచించవలసిందిగా కోరుతూ, ఈ అవకాశాన్నిచ్చిన మీకు ధన్యవాదాలకు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, అడవి తల్లి ముద్దు బిడ్డలు, ఏజన్సీ ప్రాంతంలో వుండే వారి పశు సంపద మీద కూడా ప్రభుత్వం పన్ను రూపేణా భారం వేసింది. ఆనాడు దేశంలో స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తే, ఈనాడు అటవీ ప్రాంతంలో నివశించే ప్రజలతో బాటు వుండే పశు సంపద మీద కూడ పన్నును వేసిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా దళితులు, గిరిజనులు ఉద్యమించ వలసిన పరిస్థితి ఏర్పడింది. గిరిజనులు, దళితులతోబాటు అడవుల్లో వుండే మూగ జీవుల మీద పన్ను వేయకండి. అటవీ సంపదను కొంత మంది లారీలతో అక్రమ రవాణా ద్వారా కొల్లగొడుతున్నారు. ముందు మీరు దీన్ని నిరోధించండి. వందల, వేల లారీల ద్వారా ఈరోజు యధేచ్ఛగా, స్వేచ్ఛగా అటవీ సంపదను తరలిస్తున్నారు. దాని మీద దృష్టి పెట్టండి. నోరు లేని మూగ జీవాల మీద పన్ను వేయడం దురదృష్టకరం . ఆనాడు అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ తెల్ల దొరలకు వ్యతిరేకంగా పోరాడితే, ఈరోజు మన్యం ప్రజలంతా ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయవలసి వస్తోంది. కాబట్టి మూగ జంతువుల మీద వేసిన పన్నును వెంటనే విరమించుకోవాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్.అయ్యన్న పాత్రుడుః అధ్యక్షా, నరసింహయ్యగారికి ప్రతి విషయాన్ని వరల్డ్ బ్యాంకుతో ముడిపెట్టడం అలవాటై పోయింది.

మ. 12.10

ఈ పశువులు అడవులలోకి వెళ్లకుండా నిర్బంధించాలని అన్నారు. కాని ఆ సూచన ఈ ప్రభుత్వం పాటించలేదని వారికి తెలుసు. 1968కి ముందు ఆ పద్ధతి ఉండేది. 1968 నుంచి ఈ కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు పన్నులు వేసే పద్ధతి చేపట్టలేదని నర్సింహయ్యగారికి తెలుసు. కాని ఈ ప్రశ్న ఎందుకు వేశారో వారికే తెలియాలి. నేషనల్ ఫారెస్ట్ పాలసీ –88 ప్రకారం ఈ కార్యక్రమాన్ని అమలు చేయమని సెంట్రల్ గవర్నమెంట్‌లో ఒక నిర్ణయం చేయడం జరిగింది. అయినప్పటికీ ఈ ప్రభుత్వం ఆ చర్యలు చేపట్టలేదని మనవి చేస్తున్నాను.ఈ పశువుల మాంసం వల్ల చాలా ఆదాయం వస్తుందని, వాటి అడవులలోకి వెళ్లి వాటిని నాశనం చేయమని చెప్పడం మాత్రం ధర్మం కాదు. ఎన్విరాన్‌మెంట్‌గురించి మరచి పోతున్నాము. అడవుల పెంపకం గురించి మరచి పోతున్నాము. పశువులు అడవులలోకి వెళ్లడం వల్ల ప్లాంటేషన్ పాడయ్యే ప్రమాదం ఉంది, విత్తనాల వల్ల వచ్చే లేత మొక్కలు కూడా పాడయ్యే ప్రమాదం ఉంది. అందువల్ల ప్రభుత్వం యొక్క ఆలోచన ఏమిటంటే మేకల సెన్సెస్ ప్రకారం యాభై లక్షల మేకలున్నాయి. వీటిలో 25 లక్షల వరకు ఫారెస్టు దగ్గరలో ఉన్న ఏరియాలలో ఉన్నాయి. వీరి ని మోటివేట్ చేసి వేరే వ్యాపారం చేయించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది వారి అంగీకారంతో రిహాబిలిటేషన్ చేయాలని చూస్తున్నాము. ఇప్పటివరకు దానికి సంబంధించి మేము డెసెషన్ తీసుకోలేదని తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఇది 17.11.01న రిఫరెన్సు 27355/2001/ యు 2 ప్రకారంగా దీనిని విడుదల చేశారు. ఇది పాలసీ అంటున్నారు. ప్రిన్సిపల్ చీఫ్ కన్‌సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ కె.ఎస్.రావ్‌గారు పేరు మీద వచ్చింది. విద్యుత్ పాలసీ, మరొక పాలసీ మరొక పాలసీ పెట్టి మీరు ఎంత రేట్లు పెంచారో మీకు తెలుసు. ఇది మీ దగ్గర నుండి ఇష్యూ అయినదే. దీనిని డ్రాప్ చేయండి. దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసిన అవసరం మా మీద ఉంది.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడుః గవర్నమెంట్ ఇప్పటివరకు ఏమి నిర్ణయం తీసుకోలేదు. గవర్నమెంట్‌కు ప్రపోజల్ వచ్చింది. కాని ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదు. నిర్ణయం తీసుకునేటప్పుడు గౌరవ సభ్యులను పిలిపించి మాట్లాడి నిర్ణయం తీసుకుంటాము.

CHAIRMAN: We will now go to 304.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

## 1. రాష్ట్రంలో నీరు – మీరు కార్యక్రమం అమలును గురించి

శ్రీ జి.అప్పల సూర్యనారాయణఃఅధ్యక్షా నాకు 304లో నీరు మీరు కార్యక్రమం మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఈనాడు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో ఇదొకటి. దీనిని అతి ముఖ్యమైన కార్యక్రమంగా తీసుకోవడమే కాక అనేక డిపార్ట్‌మెంట్సు దీనిని స్ట్రెంతెన్ చేయడం చాలా సంతోషంగా ఉంది. ఆంధ్ర

రాష్ట్రంలో ఈనాడు సుమారుగా 900 మి.మీ. వర్షం పడుతుంది. అతితక్కువ ప్రాంతంగా గుర్తించబడిన అనంతపూర్ జిల్లాలో సుమారు 500 మిమీ.ల వర్షం కురుస్తుంది. ఇజ్రాయెల్‌లాంటి చోట 250 మిమీ. వర్షం పడినప్పటికీ ఆ దేశం వ్యవసాయపరంగా గణనీయమైన ప్రగతిని సాధించడం జరిగింది. ఆ విధంగా చూసినప్పుడు ఈ కార్యక్రమం ద్వారా మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి అవకాశం ఉందని తెలియచేస్తున్నాను.

ఆంధ్ర రాష్ట్రంలో చూస్తే తొమ్మిది శాతం నీరు భూగర్భంలోకి డిశ్చార్జి అవుతుంది. వాటర్ కన్‌జర్వేషన్ మిషన్ పెట్టుకొని రెండు సంవత్సరాలలో 13.5 వరకు ఆ డిశ్చార్జిని పెంచాలని మన ఆలోచన. ప్రస్తుతం 10.75 వరకు ఈ డిశ్చార్జిని పెంచుకోగలిగాము. ఇంకా ఈ డిశ్చార్జిని ప్లాన్డ్‌గా పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆంధ్ర రాష్ట్రంలో ఇండస్ట్రీని డెవలప్ చేయాలన్నా , డ్రింకింగ్ వాటర్‌ను ప్రొవైడ్ చేయాలన్నాఈ విధానం ద్వారా పూర్తి స్థాయిలో ముందుకు వెళ్లడానికి చక్కనైనా యాక్షన్ ప్లాన్ తీసుకున్నాము. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు ఈ యొక్క మిషన్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. దీనికి సీనియర్ సెక్రటరీ రేగారు వైస్ ఛైర్‌పర్సన్‌గా, పునీతను ఛీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పెట్టుకోవడం జరిగింది. ఈనాడు దేశంలోని అన్నాహజారే , అనీల్ షా, రాజేంద్ర సింగ్ అటువంటి వారు నీరు మీరు కార్యక్రమం మీద చక్కని విధానాన్ని రూపకల్పన చేయడమే కాకుండా వారి సజెషన్సు కూడా తీసుకుంటామని అన్నారు. వారిని మెంబర్స్‌గా చేసుకొని అనేక డిపార్ట్‌మెంట్సును కోఆర్డి నేట్ చేసుకొని చర్యలు తీసుకోవడం చాలా సంతోషం . ప్రజల యొక్క ఇన్‌వాల్వ్‌మెంట్ కావాలి. గత సంవత్సరం మేలో జరిగిన పన్నెండవ జన్మభూమి కార్యక్రమంలో దీనిని అతి ముఖ్యమైన కార్యక్రమంగా తీసుకోవడం జరిగింది. జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకుంటున్నాము. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఆల్ డిపార్ట్‌మెంట్సును కోఆర్డినేట్ చేయవలసిన అవసరం ఉంది. శ్రీకాకుళం జిల్లాలో ఈస్టర్న్ గాట్స్‌నుంచి నీళ్లు వేస్ట్ అవుతున్నాయని, అనేక చెరువులు త్రవ్వడమే కాక చిన్న ట్యాంక్సును కూడా త్రవ్వడం జరిగింది. ఈస్టర్న్ గాట్స్ నుండి వచ్చే నీటిని ఆదా చేసుకోవడం వల్ల డ్రౌట్‌ను పూర్తిగా నివారించామని చెప్పలేము కాని ఒక చర్యగా పనికి వచ్చిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నీరు మీరు కార్యక్రమాన్ని ఒక యజ్ఞంగా తీసుకుందాము. అంతేకాకుండా స్ట్రేటజీతో ముందుకుపోతున్నాము.ఈ కన్‌జర్వేషన్ ఏవిధంగా చేసుకోవాలో దీనికి కొన్ని గైడ్‌లైన్స్ ఇవ్వడం జరిగింది. కన్‌జర్వేషన్‌లో వాటర్ షెడ్ ప్రోగ్రామ్ అతి ముఖ్యమైన ప్రోగ్రామ్‌గా తీసుకోవడం జరిగింది. దీనిని పంచాయితీరాజ్ లో కూడా తీసుకున్నాము. వనసంరక్షణ సమితులను తీసుకున్నాము. అనేక ట్యాంక్సును త్రవ్వుకోవడం జరుగుతున్నది.

మ . 12 .20

ఈనాడు నీటిని వినియోగం చేసుకోవడంలో మనం అనేక రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలియచేసుకుంటున్నాను . జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో, అధికారులతో ఒక ఏక్షన్ ప్లానును తయారు చేసికుని తక్కువ డబ్బులతో ఈ కార్యక్రమాన్ని అమలు చేసి పూర్తి ఫలితాలను పొందవచ్చు . ఈ కార్యక్రమం పూర్తిగా మంచి రిజల్ట్సు ఇస్తున్నది . ఇరిగేషన్ ప్రాజెక్ట్సు గాని, అదేవిధంగా మైనర్ ఇరిగేషన్, మీడియం ఇరిగేషన్, మేజర్ ప్రాజెక్ట్సు విషయం తీసుకున్నప్పుడు మనం వ్యవసాయం నీటి కొరకు విపరీతంగా డబ్బులు ఖర్చు చేస్తున్నాము . అటువంటి సందర్భంలో కాస్టు ఎఫెక్టు ఎక్కువగా వుంటుంది . ఈ కాస్టు ఎఫెక్టును తక్కువగా చేసుకునే విధానం వున్నప్పుడు నీరు మీరు కార్యక్రమం తీసుకుని తక్కువ డబ్బులతో ఎక్కువ లాండును ఇరిగేషన్ చేసుకోవడానికి అవకాశం వుంటుంది . మండల స్థాయిలో ఏ విధానం తీసుకోవాలి? ఏ ఏక్షన్ ప్లాను తీసుకుంటె, బాగుంటుందో , డిస్ట్రిక్టు లెవెల్‌లో చర్యలు తీసుకోవాలని ఒక డైరెక్షన్ ఇచ్చి చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది . అనేకమైన చర్యలు తీసుకునే సందర్భంలో స్టాట్యుటి ప్రొవిజన్స్ క్రియేట్ చేయాలనే ఉద్దేశ్యంతో గతంలో ఒక ఎనక్టుమెంటుకొరకు ఒక ఆర్డినెన్సును ఇష్యూ చేశాము . వాటర్ , లాండు, ట్రీస్ అనే ఎనాక్టుమెంటు తేవడం జరిగింది . దాని వల్ల ప్రజలకు ఎక్కడ అయినా మిస్ యూజ్ అవుతుంది అ ని దానిని సెలెక్టు కమిటీకి పంపించామని

నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . నీరు మీరు కార్యక్రమం ద్వారా మనం చాలా అభివృద్ధిని సాధించామని మరొక్కసారి చూస్తే మీకు కూడా అర్థం అవుతుంది . ఇజ్రాయిల్‌లో వర్షపాతం 250 మి . మీ . వుంటె, ఎంతో చక్కగా మాడర్నయిజ్ చేసుకుని లాభం పొందేటప్పుడు, పనులు చేసుకునేటప్పుడు, అనంతపూర్‌లో 500 మి . మీ . వర్షపాతం వున్నప్పుడు చక్కగా ఉపయోగించడం పెద్ద కష్టం కాదు . ప్లాను కావాలి . ఈ కార్యక్రమం మీద అవగావన వున్న వారి తాలుకా అభిప్రాయాలు తెలుసుకోవాలి . మైండు సెట్ తెలుసుకోవలసిన అవసరం వుంది . ఆ కార్యక్రమాన్ని తీసుకున్నప్పుడు అభివృద్ధిని సాధించగలం . అందుకోసం నీరు మీరు కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది . దానిని తప్పుడు కార్యక్రమం అన్నారు . అది చాలా మంచి కార్యక్రమమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . మీరు ఎవరు అయినాసరె, నీరు మీరు డబ్బులు కావాలని అడగండి, ఇంప్లిమెంటు చేయడానికి ప్రయత్నంచేయండి, ఆ విధంగా మీరు మంచిని సాధించగలరు . ప్రజల దగ్గర రాపోర్టు తీసుకోగలరని, ఆ కాన్సెప్టును మరో విధంగా మాట్లాడవద్దని మనవిచేస్తున్నాని . బయట వున్న ప్రజలు దానిని హర్షించరు . అందుకోసం నేను ఈ సందర్భంగా మనవి చేసేది ఏమిటంటె, దీనిలో అనేక డిపార్టుమెంట్లను ఇన్‌వాల్వు చేస్తున్నాము . ఇరిగేషన్ డిపార్టుమెంటు, ఇతర డిపార్టుమెంట్లు వున్నాయి . ఈ డిపార్టుమెంట్ల మధ్య కోఆర్డినేషన్ పెట్టుకుని చక్కని కార్యక్రమం ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఎంతైనా వుంది . ఈ కార్యక్రమం ఎక్కడ వర్షపాతం తక్కువగా వుందో అక్కడ ఎక్కువ ప్రయారిటి ఇవ్వాలని నా భావన . జిల్లాలను 17 – 20 మీటర్ల కింది భాగాన వున్న జలవనరులు వుండె ప్రాంతాలను ఐడెంటిఫై చేయడం జరిగింది . అక్కడ ఈ కార్యక్రమం ఇస్తామన్నారు చాలా మంచిది . దీని వల్ల ఎంప్లాయిమెంటు జనరేషన్ వస్తుంది . ముఖ్యంగా మనం వ్యవసాయం మీద ఆధారపడి వున్నాం – అటువంటి పరిస్థితుల్లో, దానిని వ్యవసాయానికి ఎక్సుటెండు చేసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది . ఈనాడు భారతదేశంలో 50 శాతం భూములలో వ్యవసాయం చేయలేని పరిస్థితి వుంది . అటువంటి పరిస్థితులలో ఆంధ్ర రాష్ట్రం ఈ కార్యక్రమం అమలు చేయడం వల్ల ఉత్పత్తి పెరుగుతుంది, ఎంప్లాయిమెంటు జనరేషన్ పెరుగుతుంది . అదే సందర్భంలో మన ఆంధ్ర రాష్ట్రం స్వర్ణాంధ్ర రాష్ట్రంగా మారడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని మనవిచేస్తున్నాను . కాబట్టి ఈ కార్యక్రమాన్ని ఒక ఛాలెంజిగా తీసుకోవలసిన అవసరం వుంది . అనంతపూర్ రాజస్థాన్ ఎడారిగా మారుతున్నదని అక్కడి ప్రజానీకం అనేటటువంటిది ఆపగలం మనం . అక్క డ వర్షపాతం తక్కువ . ఎడారిగా మారే పరిస్థితులలో ఈ కార్యక్రమం వచ్చిన తరువాత అనంతపూర్ బాగా అభివృద్ధి చెందింది . ఎంతవరకు నీటిని ప్రిజర్వు చేసుకోవాలి అనే విషయం తేల్చి చెప్పం జరిగింది . అందుకోసం ఈ కార్యక్రమాన్ని ఒక చక్కని ప్లానుగా ముందుకు తీసుకుపోవాలని మనవి చేస్తున్నాను . వాటర్ షెడ్సు ఫండ్సుతో, ఈ సంవత్సరం రూరల్‌లో ఉన్న అనేక ప్రొగ్రామ్సుతో లింకప్ చేసుకుని ఈ కార్యక్రమాన్ని చేసుకోవాలి . గ్రామాలలో సక్రమంగా జరుగుతుందా లేదాయనే విషయం చూడాలి . అనేక విధాలుగా డెసిషన్స్ తీసుకోవడం జరిగింది – ఇది చాలా సంతోషమైన విషయం . ఎంత మంచి కార్యక్రమమైనా ఎక్కడైనా లొసుగులు వున్నప్పుడు ఖచ్చితంగా సరిదిద్దుకోవలసిన అవసరం వుంది . ఏదో ఎక్సెప్షనల్‌గా జరిగితే, దాన్ని చెప్పి కార్యక్రమం బాగా లేదు అనకూడదు . అలా కాకుండా ఆ కార్యక్రమాన్ని స్ట్రెంథెన్ చేసుకోవాలి . ఎక్కడైనా తప్పులు జరిగినప్పుడు ఏక్షన్ తీసుకోవాలని మనవి చేస్తున్నాను . నీరు మీరు కార్యక్రమం బ్రహ్మాండంగా రిజల్ట్సు ఇస్తున్నది . వాటర్, లాండు, ట్రీస్ అనేటటువంటి ఎనాక్టుమెంటుకు సంబంధించిన సెలెక్టు కమిటిలో మీరు ఛైర్మన్‌గా వున్నారు . స్టడి చేశారు . అటువంటి పరిస్థితులలో కాంగ్రెసు మెంబర్సు కూడా దానిలో బాగా సపోర్టు చేశారు . ఎక్కడెక్కడ ఏ సెక్షన్‌లు ఏ విధంగా మనం ఎమెండు చేయాలో చాలా సజెషన్స్ అన్ని పొలిటికల్ పార్టీస్ వారు ఇచ్చారు . ఇది మంచిది . ఒక మంచి మెసేజ్‌తో స్టాట్యుటరిగా ప్రొవిజన్స్‌ను పెట్టి ఇంప్లిమెంటు చేయవలసిన అవసరం వుంది . అనవసర కాలుష్యాన్ని ఆపి, నీటిని ఉపయోగించుకోవాలని మనవి చేస్తున్నాని . మానవులకు కావలసిన నీరు భూమి మీద వుంది . నీరు లేని పెద్ద గ్రహాలు వున్నాయి . కాని ఉపయోగం లేదు . మనం ఆలోచన చేసినప్పుడు ఈ నీరు మీరు కార్యక్రమం ఎంతో ఉన్నతమైనది . ఈ ఎనాక్టుమెంటును కూడా మనం ఇంప్లిమెంటు చేసుకుంటె, చాలా రిజల్ట్సు వస్తాయి . అప్పుడు ఈ ఆంధ్ర రాష్ట్రం స్వర్ణాంధ్ర రాష్ట్రంగా మారుతుంది . అందుకు చర్యలు తీసుకోవాలి . నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

(సభలో చప్పట్లు)

శ్రీ పి. శ్రీనివాస రెడ్డిః  అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ అప్పల సూర్యనారాయణగారు  మాట్లాడినదానికి  చప్పట్లు కొడితే మీరు అందరూ హర్షించినట్లుగా భావిస్తున్నాను .

డా . ఎం .వి . మైసూరారెడ్డి ః  మేము చప్పట్లు కొట్టింది వారు చెప్పిన ప్రొగ్రాముకు కాదు .   వారు మాట్లా డిన స్పీచ్‌కు కొట్టాము....

శ్రీ పి.   శ్రీనివాసరెడ్డి ః  వారు నీరు మీరు గురించి మాట్లాడుతుంటె, మొత్తం వరదలు వచ్చినట్లు, నీరు ప్రవహిస్తున్నట్లు, ఆ స్థాయిలో మాట్లాడారు .  అందరూ  హర్షించినట్లుగా చప్పట్లు కొట్టారని అనుకుంటున్నాను .   ఏది  ఏమైనా.....

(ఇంటరప్షన్స్ )

శ్రీ కోట  శ్రీనివాసరావు ః  వారు మాట్లాడింది  ఏమీ అర్థం కాలేదు నాకు .... అంత వరదలు వస్తే నీటి కొరత ఎందుకు వుంది? ....

శ్రీ జి . అప్పల సూర్యనారాయణః  నేను వారితో పోటీ పడను .....
మ. 12.30

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి ః అధ్యక్షా, ఇది అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశము. రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన దృష్టితో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ముఖ్యమంత్రిగారు   రాష్ట్రంలో శాశ్వతంగా కరవు రాకుం డా చూడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గౌరవ సభ్యులకు ఈ విషయం తెలియనిది కాదు. ప్రతి జీవికీ పీల్చడానికి గాలి ఎంత అవసరమో, నీరు కూడా అంతే అవసరం. రెండు రోజులు అన్నం లేకుండా అయినా మనిషి జీవించగలడు కానీ ఒక్క నిమిషం గాలి లేకున్నా, రెండు గంటలు నీరు లేకున్నా జీవించడం చాలా కష్టం. అటువంటి నీటిని ఏ రకంగా సద్వినియోగం చెయ్యాలని ఆలోచించడం జరిగింది. త్రాగు నీరే కాకుండా సాగు నీటిని కూడా దృష్టిలో పెట్టుకుని, రాష్ట్రంలో శాశ్వతంగా కరవు రాకుండా చూడాలనే ఉద్దేశంతో మే నెల, 2000 సంవత్సరంలో ఈ  ''నీరు –మీరు'' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. గౌరవ సభ్యులు అప్పల సూర్యనారాయణ గారు మాట్లాడినట్లు, ఈ కార్యక్రమం ఎందుకు ప్రారంభించారు అనే విషయాన్ని తీసుకువస్తున్నాను. మన రాష్ట్రంలో రు. 2 కోట్ల 75 లక్షల హెక్టార్ల విస్తీర్ణం భూమి ఉంది. ఏవరేజ్ రెయిన్‌ఫాల్ తీసుకుంటే కోస్తాలో ఎక్కువ ఉండవచ్చు, తెలంగాణాలో కొంత ఉండవచ్చు, రాయలసీమలో తక్కువ ఉండవచ్చు కానీ, మొత్తం మీద 896 మిల్లీమీటర్లు ఏవరేజ్ రెయిన్‌ఫాల్ అయితే, 275 లక్షల హెక్టార్లలో పడే నీటి విలువ 8631 టి.ఎం.సి. దానిలో 41 శాతం అంటే 3539 టి.ఎం.సిల నీరు ఎవాపరేట్ అవుతుంది. సర్ఫేస్‌రన్ ఆఫ్ క్రింద 40 శాతం అంటే 3452 టి.ఎం.సిల నీరు నష్టపోతున్నది. సాయిల్ మాయిశ్చరైజేషన్ క్రింద 10 శాతం అంటే 863 టి.ఎం.సిలు పోతుంది. 776 టి.ఎం.సిల నీరు అంటే 9 శాతం మాత్రమే భూగర్భ జలాలుగా రీఛార్జి అవుతున్నది.  రోజు రోజుకూ భూగర్భ జలాల వాడకం పెరుగుతున్న కొద్దీ రైతాంగం కోసం కానీ, త్రాగునీటి కోసం కానీ, బోర్స్ ఎక్కువ వేయడం వల్ల కానీ 9 శాతమే రీఛార్జి అవుతోంది. 100 చుక్కల వర్షం పడితే 9 చుక్కలు మాత్రమే  నిలువ ఉండి, మిగతా 91 చుక్కలు, ముందు నేను చెప్పిన ప్రకారం వృధా కావడం జరుగుతోంది. 275 లక్షల హెక్టార్లలో 115 లక్షల హెక్టార్లలో బంజరు భూములున్నాయి. చక్కటి ట్రీట్‌మెంట్ ఇచ్చి, 9 శాతంగా ఉన్న రీఛార్జిని 13.5 శాతానికి పెంచాలనే ఉద్దేశంతో ఈ నీరు–మీరు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలియచేస్తున్నాను. ఇందులో భాగంగానే ఈరోజున జన్మభూమి కార్యక్రమం12వ రౌండ్‌లో

ఈ నీరు–మీరు కార్యక్రమాన్ని ప్రారంభించాము. గౌరవ సభ్యులు అప్పల సూర్యనారాయణగారు చెప్పినట్లు గ్రామీణ ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని కోఆర్డినేట్ చెయ్యాలి. వివిధ శాఖలను సమన్వయ పరచాలి. రూరల్ డెవలప్‌మెంట్ వాటర్ షెడ్ ప్రోగ్రామ్‌ను చూస్తుంది కనుక దానిని, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌ను, మైనర్ ఇరిగేషన్‌ను, రూరల్ వాటర్ సప్లయ్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఎండోమెంట్స్ క్రింద కొన్ని భూములు ఉంటాయి కనుక దానిని, మీడియం, మేజర్ ఇరిగేషన్ శాఖలను – ఇన్ని శాఖలను కోఆర్డినేట్ చెయ్యాలి. ఈ రకంగా ఇన్ని శాఖలను కోఆర్డినేట్ చేసినప్పుడు, ఏ ఏ కార్యక్రమాలు చేపడుతున్నామంటే దీని క్రింద కాంటూర్ ట్రెంచింగ్, పెరిఫెరల్ కాంటూర్ ట్రెంచింగ్, కొండవాలుపై స్వాగర్డ్ ట్రెంచింగ్, గల్లీ కంట్రోల్ పనులు, చెక్‌డ్యాములు, ఊట చెరువులు, రైతుల పొలాలలోగట్లు కట్టడం, క్షేత్ర గుంటలు, ఎండిపోయిన గుంటలు, త్రవ్విన గుంటలు, రాక్‌ఫిల్ డ్యాములు, ఫీడర్ కాలువలు, సరఫరా కాలువలు, చెరువులలో పూడిక తీయడం, చెరువుల పునరుద్ధరణ, గండ్లను పూడ్చడం మొదలైనవి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమ మూడు ఫేజ్‌లలో పూర్తయింది. మే నెల, 1, 2000 నుంచి మొదలయి అక్టోబరు వరకు మూడు ఫేజ్‌లుగా విభజించాము. ఇన్ని డిపార్ట్‌మెంట్స్ ద్వారా పైన చెప్పిన ప్రకారంగా 25,95,782 స్ట్రక్చర్స్ కట్టారు. వాల్యూమ్ క్రియేటెడ్ 2880 లక్షల క్యూబిక్ మీటర్స్. మూడు ఫేజ్‌ల క్రింద ఈ కార్యక్రమం చెయ్యడానికి దాదాపు రు. 898 కోట్లు ఖర్చు చెయ్యాలని అనుకున్నాము. 25,98,782 స్ట్రక్చర్స్ టార్గెట్‌కు గాను అచీవ్ చేసింది 15,87,235 కట్టాము. వాల్యూమ్ క్రియేట్ చేసింది 2880 లక్షల క్యూబిక్ మీటర్స్ అనుకుంటే అంత కంటే ఎక్కువ సాధించాము. 3068 లక్షల క్యూబిక్ మీటర్స్ క్రియేట్ చేశాము. రు. 898 కోట్లు ఫైనాన్షియల్ టార్గెట్ అనుకుంటే రు. 654 కోట్లు మూడు ఫేజ్‌లలో కలిపి ఖర్చు చేశాము. 4వ ఫేజ్ క్రింద కూడా ఈ సంవత్సరం ఇప్పటి వరకూ టార్గెట్ 6,95,475 స్ట్రక్చర్స్ అనుకుంటే 2,15,530 స్ట్రక్చర్స్ ఇప్పటి వరకూ కట్టాము. వాల్యూమ్ క్రియేటెడ్ 1120 లక్షల క్యూబిక్ మీటర్స్ అనుకుంటే – అక్టోబర్ 1వ తేదీ నుంచి 31 మే 01 వరకూ 275 లక్షల క్యూబిక్ మీటర్స్ క్రియేట్ చేశాము. ఫైనాన్షియల్ టార్గెట్ రు. 364 కోట్లు అయితే ఇప్పటి వరకు రు. 67 లక్షలు సుమారుగా ఖర్చు చేశాము. 9 శాతం రీఛార్జి ఉన్నది, ఈ కార్యక్రమం వల్ల మూడు ఫేజ్‌లలో కలిపి అదనంగా 1.75 శాతం పెంచాము. అంటే 10.75 శాతం గ్రౌండ్ వాటర్ రీఛార్జి అవుతున్నది. టార్గెట్ 13.5 శాతం. రాష్ట్రంలో సర్ఫేస్ వాటర్‌తో చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల వల్ల కూడా అదనంగా 5.4 శాతం గ్రౌండ్ వాటర్ డిస్ఛార్జి అవుతుంది. దీనిని ఇంకా పెంచాలంటే 4, 5 ఫేజ్‌లలో ప్రయత్నం జరుగుతుంది. 13.5 శాతం టార్గెట్ అయ్యే వరకూ ఈ కార్యక్రమం కొనసాగుతుంది. మన రాష్ట్రంలో త్రాగు నీరు, సాగు నీరు సమస్య లేకుండా, శాశ్వతంగా సమస్య లేకుండా చూడడానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగారు పెద్దయెత్తున ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం హర్షించదగిన విషయం. కాస్ట్ ఎఫెక్టివ్ స్ట్రక్చర్స్ కట్టాలని సూర్యనారాయణగారు చెప్పారు. కొందరు నిపుణులతో కమిటీ వేశాము. వారు కొన్ని సూచనలు ఇచ్చారు. వాటిని ఆధారంగా చేసుకుని, కాస్ట్ ఎఫెక్టివ్ స్ట్రక్చర్స్ కట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రయారిటీస్ తప్పకుండా పెట్టాలని అన్నారు. దానికి గాను కేటగెరైజ్ చేశాము. కేటగిరీ 1 క్రింద ఉండే ప్రాంతాలలో భూగర్బ జలాలు 20 మీటర్ల కంటే ఎక్కువ ఉండాలి. కేటగిరీ–2 క్రింద 15 నుంచి 20 మీటర్ల వరకూ భూగర్బ జలాల లోతు ఉండాలి. 1, 2 కేటగిరీస్‌ను క్లాసిఫికేషన్ చేస్తే వాటిలో 276 మండలాలు వస్తాయి. కేటగిరీ–3 క్రింద 10 మీటర్ల నుండి 15 మీటర్ల లోతు జలాలు ఉండాలి అని అనుకున్నాము. 283 మండలాలు దీని క్రింద వస్తాయి. కేటెగిరీ– 4 క్రింద 5 మీటర్ల నుండి 10 మీటర్ల లోతు జ లాలు ఉండాలి. కేటగిరీ–5 క్రింద 5 మీటర్ల కంటే తక్కువలో జలాలు ఉండాలి. 4, 5 కేటగిరీస్‌లో కలిపి 546 మండలాలు వస్తాయి. అప్పల సూర్యనారాయణగారు చెప్పారు. 1, 2,3 కేటెగిరీస్ క్రింద ఉండే ప్రాంతాలకు ప్రాధాన్యతనిచ్చి, ఈ నీరు–మీరు కార్యక్రమానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియచేస్తున్నాను. రోజు రోజుకు గ్రౌండ్ వాటర్ ఎక్స్‌ప్లొరనేషన్ ఎక్కువ అవుతోంది. దాని వల్ల ప్రమాదాలు వస్తున్నాయి. బోర్ ప్రక్కనే బోర్ వేయడం కానీ వీటి వల్ల ఇబ్బంది వస్తున్నది. ఎన్విరాన్‌మెంట్ ప్రాబ్లెం కూడా రావడం జరుగుతోంది.

మ. 12.40

ఇటీవల దీనికి రాష్ట్ర స్థాయిలో ఒక కమిటీ వేశారు. ఇంతకు ముందు ఆర్డినెన్సు ఉన్న స్థానంలో బిల్లు తీసుకు రావడానికి సెలక్టు కమిటీకి రిఫర్ చేశారు. సెలక్టు కమిటీ కూడా నేను చైర్మన్ అయిన తరువాత గత రెండు మాసాలలో 6 సార్లు కలిశాము. గౌరవ

సభ్యులు అన్ని పక్షాల వారు చాలా చక్కని సూచనలు చేశారు. 30 ఆగస్టు, 11, 28 సెప్టెంబరు, అక్టోబరు 11, 18, నవంబరు 21 న ఈ స్వల్ప కాలంలో 6 సార్లు కలిశాము. గౌరవ సభ్యులు చాలా మంది అమూల్యమైన సలహాలు ఇచ్చారు. అది కూడా ఫైనల్ స్టేజ్‌లో ఉంది. ఒకసారి ఫైనల్‌గా కూర్చుని ఫైనల్ నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. ల్యాండ్, వాటర్, ట్రీ యాక్ట్‌ని మన శాసన సభలో ప్రవేశపెట్టి ఖచ్చితంగా దీనిని అమలు చేసినట్లయితే, రాబోయే రోజులలో ఈ ప్రమాదాన్ని నివారించడానికి అవకాశం ఉంది. దానికి కావలసిన సమాచారం ఉంది. త్వరలో ఆ నిర్ణయం కూడా తీసుకుంటామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. అంతే కాకుండా ఇదివరకు ఏదైతే 1.75 శాతం పెరిగింది అని చెప్పారో 9 టు 1.75 టోటల్లీ కమ్స్ 10.75. దీని వల్ల రీ ఛార్జ్ అయిన వాటర్ కెపాసిటీ దాదాపు 77 టిఎమ్‌సిల వాటర్. కాబట్టి దీని ఇంపాక్ట్ చాలా ఉంది. గ్రౌండ్ వాటర్ పెరుగుతుంది. ఒకసారి ఆలోచించినట్లయితే ఈ గ్రౌండ్ వాటర్ కూడా మేము తీసిన ఎనాలిసిస్ ప్రకారం నవంబరు 2001 నాడు సూచించిన ప్రకారం ఈ సంవత్సరం ఈ కార్యక్రమం చేయడం వల్ల 3.78 మీటర్ల గ్రౌండ్ వాటర్ పెరిగింది. అదే విధంగా వర్షపాతం తక్కువ ఉన్న ప్రాంతంలో దీని ప్రభావం ఉంది. కాబట్టి నీరు మీరు ప్రోగ్రామ్ చక్కటి ప్రోగ్రామ్. ఈ ప్రోగ్రామ్‌లో గౌరవ సభ్యులు పార్టీలకు అతీతంగా వారి వారి ప్రాంతాలలో పాల్గొంటున్నారు. శాశ్వతంగా కరువు రాకుండా చేసుకోవాలనుకుంటే చేయవలసిన కార్యక్రమం ఈ నీరు మీరు కార్యక్రమం. ఇది చాలా బ్రహ్మాండమైన కార్యక్రమం. ఈ రాష్ట్రంలో ఉన్న బంజరు భూములకు ట్రీట్‌మెంట్ ఇచ్చి భూగర్భ జలాలు పెంచుకుని, సర్ఫేస్ వాటర్ పెంచుకుని చేయవచ్చు. ఎందుకంటే నారాయణ రెడ్డి గారు తల ఊపుతున్నారు. ఇటీవల వారి జిల్లాకు ఇన్‌ఛార్జిగా ఉన్నాను. కాబట్టి అక్కడ నీరు మీరు ప్రోగ్రామ్ క్రింద కొన్ని కార్యక్రమాలు చేపట్టారు. ఫీడర్ ఛానల్స్ తెచ్చుకున్నారు. గత ఎన్నో సంవత్సరాల నుంచి బ్రీచ్ అయిన ట్యాంక్స్ కూడా పంచాయతీ రాజ్ ట్యాంక్స్ , ఇరిగేషన్ ట్యాంక్స్ రెండూ తప్ప మిగతావి రీ ఫిల్లింగ్ చేసుకోవడానికి సప్లయ్ ఛానల్స్ తవ్వడం ద్వారా ఇవన్నీ చేశారు. దాని మూలంగా ఈ సంవత్సరం అనంతపురం జిల్లాలో రెయిన్‌ఫాల్ ఉంది. అయితే ఒకప్పుడు అనంతపురం జిల్లా అనావృష్టి నుంచి అతివృష్టికి మారిందని ఒక పత్రికలోచూశాను. నీరు మీరు ద్వారా చేపట్టిన కార్యక్రమ ప్రభావ ఫలితమే ఈ ఫలితాలు రావడం జరిగింది అని తెలియజేస్తున్నాను. ఈ నీరు మీరు కార్యక్రమం చాలా విజయవంతంగా చేయవలసిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉంది. ఇది మంచి కార్యక్రమం అని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి:- అధ్యక్షా, ఒక్క నిముషం అవకాశం ఇవ్వండి. అప్పల సూర్యనారాయణ గారు నీరు మీరు కార్యక్రమంతో మమ్ములను తడిపేశారు. మంత్రి గారు 4 ఫేజ్‌లు చెప్పారు. కాని మా జిల్లాలో మొదటి ఫేజ్ బిల్లులు చెల్లించలేదు. రైతులు కాచుకుని ఉన్నారు. నెల్లూరు, కొవ్వూరు రైతులకు నీరు మీరు బిల్లులు ఇప్పటికీ చెల్లించని పరిస్థితి ఉంది. బిల్లులు చెల్లించే కార్యక్రమం చేయించండి. పక్కన ఆయన చెబుతున్నారు. సర్వేపల్లి వారికి కూడా బాకీలు ఉన్నాయి. మీకు సాక్ష్యం దొరికి ఉంటుంది. వెంటనే బిల్లులు చెల్లించే కార్యక్రమం చేయించండి.

శ్రీ బి. నారాయణరెడ్డి (అనంతపురం) :- అధ్యక్షా, అనంతపురం జిల్లాలో ఎన్నో చెరువులు ఇంతవరకు క్లోజ్ చేయకుండా ఉన్నాయి. చెక్‌డ్యామ్స్‌కి పేమెంట్ ఇంతవరకు ఇవ్వలేదు. మంత్రి గారు ఇన్‌ఛార్జిగా ఉన్నప్పుడు ఎన్నోసార్లు ప్లానింగ్ బోర్డు మీటింగులలో ఈ విషయం అడిగాము. అనంతపురంకు చెక్‌డ్యామ్స్ నుంచి వర్షం వస్తుంది అన్న మాట చెప్పారు. 10 సంవత్సరాలకు ఒకసారి వచ్చే విధంగా వచ్చింది కాని నీరు మీరు కార్యక్రమం ద్వారా వచ్చిన వర్షం కాదని మంత్రి గారు తెలుసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్:- అధ్యక్షా, ఈ మధ్య కాలంలో ప్రభుత్వం వారు చేపట్టిన చాలా తక్కువ మంచి పనులలో ఇది ఒకటి అని చెప్పక తప్పదు. నీరు మీరు కార్యక్రమాన్ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. దీనిని ప్రతిపక్షం వారు, స్వపక్షం వారు అని కాకుండా ఈ కర్యక్రమం అందరూ సద్వినియోగం చేసుకునేలా ఉంది. రైతులకు మంచి పథకం. వరంలాగ ఉంది. ప్రభుత్వం వారు చెప్పారు. గతంలో ఇటువంటి కార్యక్రమం ఎక్కడా లేదు అందరూ ఆమోదించాలి అన్న మాట చెప్పారు. నిజానికి

దేశానికి స్వతంత్రం రాకముందు నిజాం కాలంలో చెరువులు పూడికతీసే కార్యక్రమం ఉంది. కాని దీనికి కొత్తగా నీరు మీరు అని పేరు పెట్టారు. ఏది ఏమైనా ఇది మంచి కార్యక్రమం. మిత్రులు సూర్యనారాయణ గారు మాట్లాడుతూ మైండ్ సెట్ చేసుకోవాలి అన్నారు. చాలా సంతోషం. ప్రతిపక్షం వారు మాట్లాడితే కేవలం విమర్శలు కాకుండా మంచిని అభినందించే కార్యక్రమం కూడా మా దగ్గర ఉంది. కొన్ని సూచనలు మీ ద్వారా మంత్రి గారికి చెప్పదలచుకున్నాను. మంచి ఉద్దేశ్యంతోనే చెబుతున్నాను. ఇందులో నీరు మీరు కార్యక్రమం లో డీసిల్ట్ చేస్తున్నారు. ఆ కార్యక్రమం ఒక చక్కటి కార్యక్రమమే. అందులో వచ్చే మట్టి రైతులకు అక్కరకు వస్తుంది. అందులో పూడికి తీసిన మట్టి రైతులు ఎరువుగా వాడుకుంటారు. అలా వాడుకోలేని చోట ప్రభుత్వం ముందుకు వచ్చి మట్టిని తీసే కార్యక్రమం చేయాలి. ప్రభుత్వానికి ఆర్థికంగా పెద్ద ఇబ్బంది లేదు. బరువు పడడం లేదు. కేవలం 10 శాతం ప్రొక్లయిన్స్, ఇతర పరికరాలు వాడడానికి ఉంటుంది. ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్, ట్రాక్టర్స్ రైతులు పెట్టుకుంటున్నారు. అవి కూడా అన్‌ఈవెన్‌గా తవ్వుతున్నారు. అందువల్ల చెరువులు అక్కరకు రాకుండా పోతున్నాయి. దీని వల్ల ఆయకట్ పెరగడం లేదు. నీరు సరఫరా లేకుండా 100 ఎకరాలకు పారే నీరు 50 ఎకరాలకు వస్తున్నది. డీ సిల్ట్ చేసే కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం కాబట్టి 100 కు 100 ఎకరాలు పారే లాగా చర్యలు తీసుకోవాలి. డీ సిల్టింగ్ వల్ల ట్యాంకుల కెపాసిటీ పెరుగుతుంది. కాబట్టి బండ్స్ కెపాసిటీ కూడా పెరుగుతుంది.

(బెల్)

నేను పనికి వచ్చే విషయాలు మాత్రమే చెబుతున్నాను. విమర్శించడం లేదు. సజెషన్స్ ఇస్తున్నాను. డీసిల్ట్ చేసిన తరువాత ట్యాంక్ కెపాసిటీ పెరుగుతుంది కాబట్టి ఫీడర్ ఛానల్స్‌కూడా చేయవలసిన అవసరం ఉంది. బండ్స్ కెపాసిటీ పెంచకపోతే చెరువులు పూడుకుపోయే పరిస్థితి ఉంది. మొన్న వర్షాలు వచ్చినప్పుడు వరదలకు చెరువులు పూడుకు పోయాయి. దయచేసి వాటిని దృష్టిలో పెట్టుకుని చేయాలి. కాబట్టి చెరువులకు జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమం పెట్టలేదు. దీని వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. జంగిల్ క్లియరెన్స్ పెట్టనందువల్ల చెరువులో ఉండే తుమ్మ చెట్లు తీయాలంటే ఇబ్బంది వస్తున్నది. వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌ను ఫారెస్టు వారు ప్రాసిక్యూట్ చేస్తున్నారు. దాని వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. దయచేసి దానిని దృష్టిలోపెట్టుకుని ట్యాంక్ పోర్షన్‌లో ఉన్న చెట్లు క్లియరెన్స్ చేయడానికి సమగ్రమైన చట్టాలు పెట్టవలసిన అవసరం ఉంటుంది. సైన్స్ అండ్ టెక్నాలజీ చాలా ఇంప్రూవ్ అయింది. ఇది ప్లాన్ చేసి బడ్జెటులో పెట్టండి. వారు ఇచ్చిన స్టాటిస్టిక్స్ ప్రకారం 20 శాతం వాటర్ స్టోరేజ్ కోసం చేస్తున్నాము. 40 శాతం రనాఫ్ అవుతున్నది. దానికి ఏమి చేస్తారు? ఈ రనాఫ్ అయ్యే ప్రాజెక్టులు కాని, కొత్త బ్రిడ్జిలు కాని ట్యాంక్స్ కాని వాటర్ షెడ్ ప్రోగ్రామ్ కాని తీసుకోండి. వాటర్ ఎవాపరేట్ అవుతున్నది. విజన్ 2020 పెట్టుకుని మనం వచ్చే 20 సంవత్సరాల గురించి మాట్లాడుకుంటున్నాము. ఇవ్వాళ నీరు ఎవాపరేట్ కాకుండా ఎట్లా కాపాడుతామో దానిని ఆలోచించి 80 శాతం వాటర్ ప్రొటెక్ట్ చేయాలి. గ్రౌండ్ వాటర్ 9 శాతం మాయిశ్చరైజర్‌గా వాడుతున్నాము. 20 శాతం ఎక్స్ పెండిచర్ చూపిస్తున్నాము. దీని వల్ల ఉపయోగం ఉంటుంది కాని ఏదైతే ఎక్స్‌పెక్ట్ చేస్తున్నామో అంత లేదు. ఈ 80 శాతం వేస్టేజ్ వాటర్ గురించి ఏమి ఆలోచన చేస్తున్నారు? ఇప్పుడు 9 ఏజెన్సీస్ ఫిక్స్ చేశారు. ఇందులో ఎండో మెంట్స్ ఎందుకు ఫిక్స్ చేశారు? నాకు అర్థం కాలేదు. ఒకవేళ 8 డిపార్టుమెంట్స్ ఫెయిల్ అయితే దేవుడికి దణ్ణం పెట్టాలని పెట్టారా? వారు ఏమి చేస్తారో నాకు అర్థం కావడం లేదు.
మ. 12.50

వాళ్లు చేసే పని సక్రమంగా చేయడం లేదు. ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌ను డిలీట్ చేయండి. మిగతా ఏజన్సీస్‌ను పెడితే బాగుంటుంది. డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి బ్రాకిష్ వాటర్ వున్నచోట, ఫ్లోరైడ్ కంటెంట్ వున్న వాటర్ వున్న చోట, ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ చేయవలసి వుండగా '' నీరు–మీరు '' క్రింద ఆ విధంగా చేయలేదు. ఇది మంచి కార్యక్రమమే కానీ కార్యక్రమం

కోసం కంటే కూడా ప్రచారం కోసం ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. అందువల్ల కార్యక్రమం కోసం ఖర్చు చేయండి. సెలెక్ట్ కమిటీలో నేను కూడా సభ్యుడిని. మేము సూచనలు సరిగా యిస్తున్నామో, లేదో మీకు తెలుసు.

శ్రీ కె. జయరాం: అధ్యక్షా, ' నీరు –మీరు' కార్యక్రమం ప్రచారం కోసమని యిప్పుడే మాట్లాడిన మిత్రుడు అంటున్నాడు. అనంతపురం జిల్లా గురించి, ఈ కార్యక్రమం ఉపయోగం గురించి అప్పల సూర్య నారాయణగారు చెప్పారు. మా జిల్లాకు ఈ కార్యక్రమం వల్ల చాలా లాభం వుంది. ఇందులో ఏమాత్రం అనుమానం లేదు. కరువు సమయంలో ఈ కార్యక్రమాన్ని గనుక చేపట్టకపోయి వుంటే, గతంలోని పరిస్థితులే గనుక వుండి వుంటే అనంతపురం జిల్లాలో ఈపాటికే త్రాగునీటి ఎద్దడి ఏర్పడి వుండేది. ఈ కార్యక్రమం చేపట్టడం వల్ల ఈరోజే కాదు, వచ్చే సంవత్సరం తరువాత కూడా త్రాగునీటి సమస్య రాదనే ధైర్యంతో వుంటున్నాము. ఇది చాలా మంచి కార్యక్రమం . అనంతపురం జిల్లాలో వర్షాలు పెరగడానికి చెట్ల పెంపకం కార్యక్రమం ఉపయోగపడుతుందనేది మా దృఢ నమ్మకం . ఈయొక్క మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, ఈ కార్యక్రమాన్ని అనంతపురం జిల్లాలో కొనసాగించవలసిందిగా కోరుతున్నాను. ఈ కార్యక్రమం క్రింద అనంతపురం జిల్లాకు ఇంకా డబ్బు కేటాయించి , ఆదుకోవడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, '' నీరు – మీరు '' కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలను వెలికి తీయాలని చెబుతున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ నీరు వెలికి తేవడం కోసం వాగులకు అడ్డంగా, అడవుల్లో వాలు వున్న చోట అడ్డంగా చెక్‌డ్యామ్స్ కట్టుబడి చేయడానికి చర్యలు తీసుకుంటున్నారా, లేదా? తప్పకుండా తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ కార్యక్రమానికి సంబంధించి కొన్ని ప్రాంతాల్లో అవినీతి జరుగుతోంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని ఒక ప్రాంతంలో చెక్ డ్యామ్ కట్టుబడి కాకుండానే వియస్‌యస్ పేరుతో డబ్బు చెల్లించే చర్యలు తీసుకుంటున్నారు. అటువంటివి నిరోధించే చర్యలు తీసుకుంటారా? పూడిక తీయడం కోసం 630 ప్రొక్లయిన్స్ వాడారు. అందువల్ల వ్యవసాయ కార్మికుల పని పోయే ప్రమాదం వుంది. మట్టితో, సిమెంట్‌తో చేసే పనుల్లో వ్యవసాయ కార్మికులకు ఉపాధి దొరుకుతుంది. ఎక్కువ నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారా? అనేక జిల్లాలలో జరుగుతున్న అవకతవకలకు సంబంధించి విచారణ చేస్తున్నారా?

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా , గౌరవసభ్యులు వివేకానందరెడ్డిగారు నెల్లూరు జిల్లాలో ఫేజ్ 1 నుండి ఫేజ్ 3 వరకు చేపట్టిన పనులకు సంబంధించి వున్న పెండింగ్ బిల్స్ గురించి చెప్పారు. తక్షణమే వివరాలు తెప్పించుకొని ఏడిపార్ట్‌మెంట్ ద్వారా పనులు చేపట్టారో, ఎంత పేమెంట్ చేయవలసి వుందో తెలుసుకొని చెల్లించే ఏర్పాటు చేస్తాము. గౌరవ సభ్యులు నారాయణరెడ్డిగారు చెప్పిన అంశాలకు సంబంధించి వారు డిడిఆర్‌సి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. చెక్ డ్యామ్‌ను మంజూరు లేకుండా కట్టిన విషయం కూడా వారు చెప్పారు. ఆ విషయం కూడా సార్టవుట్ చేస్తాము. బొమ్మా వెంకటేశ్వర్ గారు చక్కటి సలహాలు యిచ్చారు. డిసిల్టింగ్ ఆఫ్ ట్యాంక్స్ విషయంలో అన్‌ఈవెన్‌గా తవ్వుతున్నారని, అందువల్ల ట్యాంక్ సామర్థ్యం పెరిగినప్పటికీ ఖర్చు ఎక్కువగా అవుతోందని చెప్పారు. పంచాయతీరాజ్ ట్యాంక్స్, యిరిగేషన్ ట్యాంక్స్ విషయంలో డిసిల్టింగ్ చేస్తున్నప్పుడు బండ్ ***టో*** నుండి 10 మీటర్ల అవతల నుండి తవ్వండని అన్నాము. బండ్ వెంబడే తవ్వితే ఎగ్జిస్టింగ్ బండ్‌కు ప్రమాద పరిస్థితి వస్తుంది. అది రాకుండా వుండాలనే వుద్దేశంతో బండ్ టో నుండి 10 మీటర్ల యివతల డిసిల్టింగ్ చేయండని అన్నాము. సిల్టింగ్ చేసేటప్పుడు స్లూయిసెస్ సిల్ లెవెల్ కంటే క్రిందికి వెళ్లవద్దని అన్నాము. స్లూయిసెస్ వరకు వున్న వాటర్ మాత్రమే యుటిలైజ్ అవుతుంది. ఆలెవెల్‌కు క్రింద వున్న వాటర్ గ్రౌండ్ వాటర్ రిఛార్జ్ కావడానికి ఉపయోగపడుతుందే తప్ప వాడుకోవడానికి ఉపయోగపడదు. అందువల్ల సిల్ లెవెల్ కంటే క్రిందికి తీయవద్దని స్పష్టంగా ఆదేశాలు యిచ్చాము. స్ట్రెంగ్తెనింగ్ ఆఫ్ బండ్‌కు సంబంధించి పిఆర్ డిపార్ట్‌మెంట్‌లో నీరు –మీరు క్రింద , గౌరవ ముఖ్యమంత్రిగారు సిఫార్స్ చేయడం వల్ల రు. 100 కోట్లు పిఆర్ ట్యాంక్స్‌కు మొట్టమొదటిసారిగా రిపెయిర్స్ కొరకు యిచ్చాము. 972 ట్యాంక్స్ బ్రీచ్ ఫిల్లింగ్స్ వున్నాయి.

మిగతా **ట్యాంక్స్** స్ట్రెంగ్తెన్ చేయవలసి వుంది. రాష్ట్రంలో పిఆర్ ట్యాంక్స్ 70,000 వుండగా, ఫంక్షనింగ్ ట్యాంక్స్ 61,000 వున్నాయి. వీటిని అంచెలంచెలుగా నీరు – మీరు ప్రోగ్రామ్ క్రింద తీసుకోవాలని, మొదటి విడత మొత్తం 4590 ట్యాంక్స్‌కుగాను 972 బ్రీచ్ ఫిల్లింగ్స్ పోను మిగతా ట్యాంక్స్ స్ట్రెంగ్తెనింగ్ చేయడానికి కావలసిన ఆదేశాలు యిచ్చాము. జిల్లాల వారీగా ఎస్టిమేట్స్‌ను కలెక్టర్స్ చేశారు. రు. 100 కోట్లనుండి రు. 51 కోట్లు విలువచేసే కార్యక్రమాలను, అంటే 50 శాతం పనులను చేపట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. అదే విధంగా జంగిల్ క్లియరెన్స్ గురించి చెప్పారు. అధికారులకు ఆదేశాలు యిచ్చాము. ప్రత్యేకంగా ఎక్కడయితే ట్యాంక్స్ ఫంక్షన్ చేయడం లేదో అక్కడ ఈ సమస్య వుంది. ప్రతి సంవత్సరం వర్షాధారం అయిన జిల్లాలలో జంగిల్ ఎక్కువ వుండదు. వర్షాభావం వల్ల చెరువులో నీరు రాకుండా 5, 10 సంవత్సరాలు వుండి ఆ తరువాత చెరువు నిండిన ప్రాంతంలో అప్ స్ట్రీమ్‌లో జంగిల్ , డౌన్ స్ట్రీమ్‌లో జంగిల్ వుంటుంది. వరదలు వచ్చినప్పుడు పెరిగిన చెట్ల వల్ల ఉధృతంగా వచ్చిన వరదలకు వియర్ లెవెల్ నుండి చెట్లు పెరగడం వల్ల , వియర్ లెవెల్ నుండి అప్ స్ట్రీమ్‌లో చెట్లు ఒక దాని పక్క ఒకటి పెరగడం వల్ల చెత్తా చెదారం పేరుకుపోయి వియర్ కంటే అప్పర్ లెవెల్ ఎక్కువై బండ్ బ్రీచ్ అవుతుంది. ప్రమాద నివారణకు జంగిల్ క్లియరెన్స్, అప్ స్ట్రీమ్ ఆఫ్ ది వియర్, డౌన్ స్ట్రీమ్ ఆఫ్‌ది వియర్ కావలసి వుంటుంది. డౌన్ స్ట్రీమ్ ఆఫ్ ది వియర్ బై వాష్ అవుతే వేయాలి. ఫాల్ అవుతే వేయనక్కరలేదు. నేచురల్‌గా వున్న వియర్స్‌కు సంబంధించి అప్ స్ట్రీమ్, డౌన్ స్ట్రీమ్ కూడా తీయండని అన్నాను. రాబోయే ప్రమాదాలు పొంచి వున్నందున జంగిల్ క్లియరెన్స్ యివ్వవలసిన అవసరం వుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. రూరల్ వాటర్ సప్లయ్ విషయంలో రోజు రోజుకు భూగర్భ జలాలను పెలికి తీయడంవల్ల ఫ్లోరైడ్ కంటెంట్ పెరుగుతోంది. భూగర్భ జలాలు తగ్గుతున్నాయి. 9,10 డిపార్ట్‌మెంట్స్‌లో ఆర్‌డబ్ల్యుయస్ డిపార్ట్‌మెంట్ కూడా యిన్‌వాల్వ్ అయి వుంది. పియంజెవై క్రింద ఒకసారి రు. 5 కోట్ల 32 లక్షలు,రెండవసారి సుమారు రు.5 కోట్లు యిచ్చాము. ఈ డబ్బుతో రూరల్ వాటర్ సప్లయ్ డిపార్ట్‌మెంట్ వారు ఫ్లోరైడ్ ఎక్కువున్న ప్రాంతాలను గుర్తించి చెక్ డ్యామ్స్, పర్కొలేషన్ ట్యాంక్స్ మొదలైనవి కట్టండని చెప్పాము. రు. 11 కోట్లు అన్ని జిల్లాలకు కలిపి యివ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. అనంతపురం జిల్లాకు సంబంధించి జయరాం గారు చెప్పారు. ఇందులో కూడా డిడిపి ప్రోగ్రామ్ వుంది. 11 జిల్లాలలో డిపిఎపి ప్రోగ్రామ్ వుండగా అనంతపురం జిల్లాలో ప్రత్యేకంగా డిడిపి ప్రోగ్రామ్ వుంది. భారతదేశం మొత్తంలో 5 జిల్లాలు ఈ పథకం క్రింద వుండగా అనంతపురం జిల్లా అందులో ఒకటని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. డిడిపి క్రింద నీరు– మీరు పనులు చేపట్టడానికి నిధుల కొరత లేదు. ప్రత్యేకంగా డబ్బు వుంది. ఆ డబ్బు ఖర్చు చేసుకొని అనంతపురం జిల్లాను అనావృష్టి జిల్లా నుండి అతివృష్టి జిల్లాగా ఈ పథకం ద్వారా మార్చడానికి చక్కటి అవకాశం వుంది. రాజయ్యగారు మాట్లాడుతూ వాగులకు కన్‌స్ట్రక్షన్ ఆఫ్ చెక్ డ్యామ్స్ గురించి చెప్పారు. చెక్ డ్యామ్స్‌కు సంబంధించి లీకేజెస్ వస్తున్నందువల్ల చెక్ డ్యామ్ కన్‌స్ట్రక్ట్ చేస్తున్నప్పుడు సిసివోకి వెళ్లండని చెప్పాము. రిపెయిర్స్ లేకుండా ఎక్కువ సంవత్సరాలు యుటిలైజేషన్‌లో వుంటుందనే వుద్దేశంతో సిసివో అని చెప్పాము అధ్యక్షా. డిసిల్టింగ్ ఆఫ్ ట్యాంక్స్ గురించి చెప్పారు. నీరు –మీరు పథకం క్రింద ఫేజ్ 1 నుండి ఫేజ్ 3 వరకు జరిగిన పనులకు సంబంధించి లేబర్ వస్తే వద్దనలేదు. వచ్చిన లేబర్‌ను ఎంగేజ్ చేస్తూనే కార్యక్రమాలు చేపట్టాము. లేబర్‌కు ఉపాధి కల్పిస్తూనే , రాని పరిస్థితుల్లో నీరు – మీరు క్రింద ప్రొక్లయిన్స్ వాడాము. లేబర్‌ను కాదని ప్రొక్లయిన్స్ వాడలేదు. ఈ కార్యక్రమం గురించి సభ్యులు మంచి సూచనలు యిచ్చారు. ఈ రాష్ట్రంలో శాశ్వతంగా కరువు రాకుండా వుండాలంటే నీరు–మీరు మాత్రమే ఏకైక మార్గం . సూచనలను పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుంది. సర్‌ఫేస్ వాటర్ యూసేజ్ తగ్గించేందుకు ప్రాజెక్టులు కట్టవలసిందిగా కూడా సూచించారు. అన్నింటినీ పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుంది. ఎవాపరేషన్ లాసెస్, సాయిల్ మాయిశ్చర్ మొదలైనవన్నీ పరిగణనలోనికి తీసుకొని నీరు–మీరు కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడం జరుగుతుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.00

## 2. రాష్ట్రంలో విద్యార్థులకు సాంఘిక సంక్షేమ శాఖ స్కాలర్‌షిప్పుల చెల్లింపు గురించి

శ్రీ కె. సత్యనారాయణ : అధ్యక్షా, రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్స్ పంపిణీలో అనేక అవకతవకలు జరుగుతున్నట్లు అనేక వార్తలు వార్తాపత్రికల ద్వారానూ, గతంలో శాసనసభ సమావేశాల సందర్భంగా జరిగిన చర్చల సందర్భంగానూ ప్రభుత్వ దృష్టికి రావడం జరిగింది. దాని మీద ఏ రకమైన చర్యలు తీసుకొన్నారో ప్రభుత్వం చెప్పవలసిందిగా కోరుతున్నాను. బీద విద్యార్థులకిచ్చే ఈ స్కాలర్‌షిప్స్‌ను సకాలంలో చెల్లించక, ఆలస్యం చేస్తున్నారు. సమయానికి వారికి అందించకపోవడం వల్ల అనేక విధాలుగా నష్టపోతున్నారు. ఎక్కడ చూసినా కంప్యూటరీకరణ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో పేద విద్యార్థులకు ఉద్దేశించిన స్కాలర్‌షిప్స్ పంపిణీలో మాత్రం తీవ్ర జాప్యం జరగడం శోచనీయం . పేద విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్స్‌ను సకాలంలో చెల్లించి, వారు తమ విద్యను కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవలసిన కనీస బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపించి, లోతుగా పరిశీలించి ఎప్పటికప్పుడు ఎస్.సి, ఎస్.టి., బి.సి. విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందేటట్లు అధికారులను ఆదేశించవలసిందిగా కోరుతున్నాను. స్కాలర్‌షిప్స్ పంపిణీలో తీవ్ర జాప్యం జరగడం వల్ల ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులు సరిగ్గా చదువుకోలేకపోవడం వల్ల, ప్రస్తుతం చదువులో నెలకొని ఉన్న తీవ్ర పోటి ప్రపంచంలో, వారు ఇతర విద్యార్థులతో పోటీ పడలేకపోతున్నారు. అందువల్ల రిజల్ట్స్ పర్సేంటేజ్ గతంలో కంటే చాల తక్కువగా వస్తున్నది.

అదే విధంగా హాస్టల్స్ విషయానికి వస్తే, హాస్టల్స్‌లో ఎల్లప్పుడూ విద్యార్థులకు అందుబాటులో ఉండవలసిన వార్డన్లు ఎప్పుడూ హాస్టల్స్‌లో ఉండక, కంప్లీట్‌గా బయట ఉండటం వల్ల విద్యార్థులకు సరైన విద్య బోధించే పరిస్థితులు ఉండటం లేదు. వార్డన్లు హాస్టల్స్‌లోనే ఉండి విద్యార్థులకు కనీస సదుపాయాలు అందుతున్నాయా లేదా పర్యవేక్షిస్తూ, వారికి చదువులో అన్ని విధాలుగా సహాయ పడినట్లయితే ఎస్.సి, ఎస్.టి., బి.సి. విద్యార్థులు కూడ చదువులో రాణించి, ఇతర విద్యార్థులతో పోటి పడి ఉన్నత చదువులు చదివి పైకి వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి హాస్టల్స్ వార్డన్స్ అందరూ హాస్టల్స్‌ల్లోనే ఉండేటట్లుగా ప్రభుత్వం అధికారులకు ఆదేశాలిచ్చి, ఆ దిశగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

స్వాతంత్ర్యం వచ్చిన ఈ 53 సంవత్సరాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థుల కొరకు అనేక కోట్ల రూపాయలు కేటాయించినప్పటికీ, అవన్నీ బినామీ పేర్లతో దుర్వినియోగం కాబడుతున్నాయి. ఈ దుర్వినియోగం, అవకతవకల మీద సమగ్రమైన దర్యాప్తు చేసి, అందుకు బాధ్యులైన అధికారుల మీద కఠిన చర్యలు తీసుకొని, తప్పకుండా అర్హులైన పేద విద్యార్థులకు అందేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియచేస్తున్నాను. అంతేకాకుండా విద్యార్థులకు చెల్లించవలసిన స్కాలర్‌షిప్స్ విషయంలో అనేక రకాల 'డ్యూస్ ' ఉన్నాయి. పేద విద్యార్థులకు ఉద్దేశించిన స్కాలర్‌షిప్స్ పంపిణీలో తాత్సారం చేయడం చాల దారుణమైన విషయం . పేద విద్యార్థులకు సంపూర్ణంగా సహాయం చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ పంపిణీ చేసే విషయంలో కూడ చాల డ్యూస్ ఉన్నాయి. వాటిని వెంటనే ప్రభుత్వం క్లియర్ చేయవలసిన అవసరం ఉంది. స్కాలర్‌షిప్స్ పంపిణీలో జరిగిన అనేక కుంభకోణాలు గతంలో కూడ ప్రభుత్వ దృష్టికి వచ్చాయి. వాటి మీద ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకున్నదో చెప్పాలి. పేద విద్యార్థులకు చెల్లించవలసిన డబ్బును దుర్వినియోగం చేసి తమ బొక్కసాలను నింపుకున్న అధికారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రస్తుత సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారికి గతంలో కూడ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఆ వర్గానికి చెందిన వారినే నియమిస్తూ ఉన్నారు. ఎందుకంటే ఆ వర్గానికి న్యాయం జరుగుతుందనే ఉద్దేశ్యంతో . కాబట్టి మంత్రిగారు ఆ అవకాశాన్ని ఉపయోగించుకొని, ఆ వర్గ సంక్షేమం కొరకు, అభ్యున్నతి కొరకు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అదే విధంగా హాస్టల్స్‌ను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ, హాస్టల్స్‌లో జరుగుతున్న అవకతవకలను కంట్రోల్ చేయాలని కోరుతున్నాను. లేకపోయినట్లయితే, తాము ఏమి చేసినా పట్టించుకొనే వారు లేరనే అహంభావం వార్డన్స్‌ల్లో నెలకొనే

ప్రమాదం ఉంది. దానిని తొలగించవలసిన బాధ్యత మన మీద ఉంది. నేను అనేక హాస్టల్స్‌ను తనిఖీ చేసినపుడు విద్యార్థులకు ఇవ్వవలసిన కనీసం ఆహారాన్ని కూడ అందించడం లేదనే విషయం నా దృష్టికి వచ్చింది. అనేక హాస్టల్స్‌కు కాంపౌండ్ వాల్స్ లేకపోవడం వల్ల హాస్టల్స్ గదుల్లోకి పాములు వచ్చిన సందర్భాలు కూడ గతంలో ఉన్నాయి. హాస్టల్ విద్యార్థులకు ఇవ్వవలసిన సబ్బు, నూనె వంటి కనీస సదుపాయాల్ని కూడ వార్డన్స్ విద్యార్థులకు ఇవ్వకుండా తమ స్వంతానికి వాడుకొంటున్నారు. కనీసం వేసుకోవడానికి బట్టలు కూడ ఇవ్వకుండా వారిని వేధిస్తూ ఉన్నారు. వాస్తవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో కొన్ని కోట్ల రూపాయలను కేటాయిస్తున్నప్పటికీ, అవి విద్యార్థులకు చేరక, దుర్వినియోగం అవుతున్నాయి. నేను ఇటీవలనే నా నియోజకవర్గమైన సంగారెడ్డి పరిధిలోని చింతపల్లి లో గల ఎస్.సి. హాస్టల్‌ను తనిఖీ చేయగా, అక్కడ ఉన్న మరుగు దొడ్డి మొత్తం బ్లాక్ అయిపోయింది. దానిని ఏ విధంగా తొలిగించాలో తెలియక అట్లాగే ఉంచి వేయడం వల్ల విద్యార్థులకు తీవ్ర అసౌకర్యంగా ఉంది. దాని వల్ల విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. అదే విధంగా డాక్టర్స్ హాస్టల్స్‌ను విజిట్ చేయడం లేదు. నెలకు కనీసం ఒకసారైనా విజిట్ చేయడం లేదు. కేంద్రం నుండి వచ్చే నిధులకు రాష్ట్ర ప్రభుత్వం కూడ తన వంతు నిధుల్ని జోడించి ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకు సకాలంలో చెల్లించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ప్రస్తుతం పెరిగిపోతున్న కాస్ట్ ఆఫ్ లీవింగ్‌ను దృష్టిలో ఉంచుకొని అయినా విద్యార్థులకు చెల్లించవలసిన స్కాలర్‌షిప్స్ మొత్తాల్ని పెంచి, సకాలంలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రస్తుతం ఇస్తున్న మొత్తాలు చాల తక్కువ. కాబట్టి స్కాలర్‌షిప్స్ మొత్తాల్ని పెంచేందుకు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

మ.1.10

అంతే కాకుండా హాస్టల్సు పరిస్థితి పూర్తిగా మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలి. గతంలో జరిగిన కుంభకోణాల గురించి, ఇక్కడ చర్చ జరిగిన తర్వాత వాటి మీద ఆర్డర్సు ఇష్యూ చేశాక ముఖ్యమంత్రి గారి ఆర్డర్సు మీద ఏం యాక్షను తీసుకున్నారు? ఏదో కొంతమంది అధికారులను సస్పెండు చేయడం కాదు. టోటల్‌గా ఏ విద్యాసంస్థలు ఈ విధమైన అక్రమాలకు పాల్పడ్డాయో, బినామీ పేర్లు రాసి, డబ్బు గడిస్తున్నారో వాళ్లను శిక్షించాలి. వాళ్ల మీద యాక్షను తీసుకోవాలి. డబ్బు రికవరీ చేయడం కాదు క్రిమినల్ కేసులు పెట్టాలి. పేదవాళ్ల పట్ల అక్రమాలు చేస్తే జైళ్ల పాలవుతామనే భయం వాళ్లకు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ :- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు సత్యనారాయణ గారు మాట్లాడుతూ అనేక అంశాలు ప్రస్తావించారు. హాస్టళ్ల పని తీరు, ప్రీమెట్రిక్ స్కాలరుషిప్పులు, పోస్టు మెట్రిక్ స్కాలరుషిప్పులు తదితర అంశాలను ప్రస్తావించారు.

నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2210 హాస్టళ్లను నిర్వహించడం జరుగుతోంది. ఈ 2210 హాస్టళ్లలో 2,36,000 మంది బోర్డర్సు ఈవేళ ఉంటూ చదువుకుంటున్నారు. దాని కోసం రూ.167.49 కోట్లు ఈ రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తోంది. ఈ హాస్టల్సులో ఉండే విద్యార్థులకు సంబంధించి సమస్యలేం లేవు. ప్రత్యేకమైన శ్రద్ధ ఈనాడు అధికారులు తీసుకోవడం వల్ల గత సంవత్సరం ఉన్న ఎస్ఎస్‌సి రిజల్ట్సు చూస్తే స్టేట్ యావరేజ్ 65.1 శాతం ఉంటే, ఈనాడు సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్సులో అది 66.6 శాతానికి పెరిగింది. హాస్టల్సులో అది1.5 శాతం ఉంటే, రెసిడెన్షియల్ స్కూల్సులో 87 శాతంగా ఉంది. అంటే ఈనాడు సాంఘిక సంక్షేమ హాస్టల్సులో సత్ఫలితాలు వస్తున్నాయి. ఇంకా మెరుగైన ఫలితాలు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్సులో వస్తున్నాయి. ప్రీ మెట్రిక్ స్కాలరుషిప్పులకు సంబంధించి, ఈనాడు 3 నుంచి 8వ తరగతి వరకూ చదివే పిల్లలకు రూ.45 చొప్పున, 9 , 10 క్లాసులు చదివే పిల్లలకు రూ.85 చొప్పున దాదాపు రూ.4 లక్షల 80 వేలు ప్రీ మెట్రిక్ స్కాలరుషిప్పులుగా చెల్లిస్తున్నామని గమనించాలి. అదే మాదిరిగా పోస్టు మెట్రిక్ స్కాలరుషిప్పు

ఇంటర్మీడియెట్, డిగ్రీ, పిజి మరియు ఇతర ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులకు ఇస్తున్నాము. ఈనాడు ఇంటర్మీడియెట్, డిగ్రీ వరకు రూ.400 చొప్పున నెలకు ఇస్తున్నాము. పిజి గాని, ప్రొఫెషనల్ కోర్సు గాని చదివే వారికి రూ.525 చొప్పున స్కాలరు షిప్పులు ఇస్తున్నాము. స్టూడెంట్ మేనేజ్డ్ హాస్టలు పిల్లలకు రూ.200 ఇస్తున్నాము. దానితోబాటు డే స్కాలరు పిల్లలకు నెలకు వారు చదివే కోర్సులను బట్టి రూ.115 నుంచి రూ. 240 వరకూ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ద్వారా స్కాలరుషిప్పులు ఇస్తున్నాము.

ఈ వార్షిక సంవత్సరం విషయానికి వస్తే 2001-2002 సంవత్సరానికి పోస్టు మెట్రిక్ స్కాలరుషిప్పుల పద్దు రూ.133.79 కోట్లు అవసరం ఉంది. ఈనాడు బడ్జెటులో ప్రొవిజన్ నాన్ ప్లాను కింద రూ.62.51 కోట్లు, ప్లాను కింద రూ.10.68 కోట్లు, సెంట్రల్ స్పెషల్ అసిస్టెన్సు కింద రూ.35.11 కోట్లు వెరసి రూ.108.30 కోట్లు . అంటే కావలసింది రూ.133.79 కోట్లు అయితే మనం బడ్జెటులో రూ.108.30 కోట్లు పెట్టుకున్న నేపధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, ఫైనాన్సు మినిస్టరు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మూడు రోజుల క్రితం జరిగిన సమావేశంలో స్పెషల్ ప్యాకేజీ కింద పిజి విద్యార్థులకు స్కాలరుషిప్పుల కోసం రూ.35 కోట్లు అదనంగా మనం మంజూరు చేయడం జరిగింది. అంటే కావలసిన మొత్తం కంటే కూడా రూ.10 కోట్లు అదనంగా ఈ ప్రభుత్వం నిధులు సమకూర్చడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఏమిటంటే, గత ఆర్థిక సంవత్సరం 2000-2001 నాటికి దాదాపు రూ.35 కోట్లు బకాయిలు ఉన్నాయి. వాటిని ప్రభుత్వం పూర్తిగా చెల్లించింది. గత సంవత్సరం బకాయిలు చెల్లించడమే కాకుండా, ఈ సంవత్సరం రెన్యువల్సు అక్టోబరు వరకూ చెల్లించడం జరిగింది. ఫ్రెష్ అప్లికేషన్సు అన్నింటినీ ప్రాసెస్ చేసి స్క్రూటనైజ్ చేయడం జరిగింది. ఈ నెలాఖరుకు గాని, జనవరి నుంచి గాని మొదలు పెట్టి ఈ రాష్ట్రంలో ఉన్న చిట్టచివరి విద్యార్థి వరకూ స్కాలరుషిప్పులు ఇవ్వడం జరుగుతుంది. దళిత వర్గాలకు చెందినవారికి ఉన్నత ప్రమాణాలు గల విద్యను అందించాలనేది ఈ ప్రభుత్వ ధ్యేయం.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ రకంగా ఇస్తున్నాయో చెప్పడం జరిగింది. గ్రూపు – ఎ హాస్టల్సు లో ఉన్న వారికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రు.425 ఇస్తూ వుంటే మన రాష్ట్ర ప్రభుత్వం దానిని పెంచి రూ.525 ఇవ్వడం జరుగుతోంది. గ్రూపు–బి హాస్టల్సులో వారికి రూ.290 కేంద్రం ఇస్తే మనం రూ.525 ఇస్తున్నాము. గ్రూపు –సి వారికి రూ.290 కేంద్ర ప్రభుత్వం ఇవ్వమంటే రూ.400 ఇస్తున్నాము. గ్రూపు– డి వారికి రూ.230 నిర్దేశిస్తే రూ.400 మనం ఇస్తున్నాము. గ్రూపు –ఇ కి రూ.150 ఇవ్వాలంటే మనం రూ.400 ఇస్తున్నాము. అదే కాకుండా స్టూడెంట్ మేనేజ్డ్ హాస్టల్సుకు రూ.200 నెలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. డే స్కాలర్సుకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూ.190 ఇవ్వమంటే రూ.240 ఇస్తున్నాము. గ్రూపు– డి వారికి రూ.120కి రూ.150 చొప్పున, గ్రూపు –ఇ వారికి రూ.90 నుంచి రూ.115 ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోంది. పేద విద్యార్థులను ఆదుకోవాలని, ఇది భారం అయినప్పటికీ అదనపు ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది.

దీనితో బాటు జరిగిన అవకతవకలను కూడా ప్రస్తావిస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో జరిగిన అవకతవకల మీద ఏం చర్య తీసుకున్నారని అడిగేరు. నేను క్వశ్చనవరులోనే చెప్పాను. తూర్పుగోదావరి జిల్లాలో డెప్యూటీ డైరెక్టరు, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు, సూపరింటెండెంట్, జూనియర్ అసిస్టెంట్, వాచ్‌మన్ కుమ్మక్కయి నిధులే కాకుండా, ఈ స్కాలరుషిప్పుల ఎమౌంటు కూడా స్వాహా చేసినట్లు మా దృష్టికి వచ్చిన నేపధ్యంలో డిడితో సహా అందరినీ సస్పెండు చేయడం జరిగింది. అలాగే నల్గొండ జిల్లా సూర్యాపేటలో 2 కాలేజీలు రత్నా జూనియర్ కాలేజీ, లిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజీలలో 50 శాతం బోగస్ సర్టిఫికెట్సు ప్రొడ్యూస్ చేయడం జరిగింది. వాటి మీద చర్య తీసుకుంటూ సోషల్ వెల్ఫేర్ అసిస్టెంటు, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లను సస్పెండు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

వాళ్లందరి మీద క్రిమినల్ కేసులు బుక్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను . అదేవిధంగా స్పెసిఫిక్ కేసులు ఇప్పుడు చెప్పడం జరిగింది . సంగారెడ్డి నియోజకవర్గంలో చింతలపల్లి గ్రామంలో మరుగుదొడ్లు లేవు, ప్రాథమిక అవసరాలు సరిగా లేవని చెప్పడం జరిగింది . వాటిని మరమ్మతు చేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు సభాముఖంగా తెలియజేస్తున్నాను . ఈ రాష్ట్రంలో వున్న దళితవర్గాల ప్రజల కోసం వారికి సామాజిక న్యాయం చేకూర్చడమే కాకుండా అవిద్యను, దారిద్ర్యాన్ని పోగొట్టి సామాజిక న్యాయం చేకూర్చడం ఈ ప్రభుతధ్యేయం కాబట్టి వార్షిక బడ్జెట్‌లో సాంఘిక సంక్షేమ శాఖకు రు 597 కోట్లు కేటాయించడమే కాకుండా ప్రత్యేక ప్యాకేజి క్రింద రు 75 కోట్లు అదనంగా ఈ ప్రభుత్వం వెచ్చిస్తుందని తెలియజేస్తూ, ఇంకా సభ్యులు సూచనలు ఇస్తే వాటిని సక్రమంగా రెక్టిఫై చేసుకోవడం జరుగుతుందని తెలియజేస్తు, ముగిస్తున్నాను .

శ్రీ డి శ్రీధర్‌బాబు : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు వారు చెప్పిన సమాధానంలో స్కాలర్‌షిప్స్ ఇప్పటివరకు 4 లక్షల 20 వేలమంది విద్యార్థులకు ప్రొవైడ్ చేశామని చెప్పడం జరిగింది . కానీ రాష్ట్రంలో ఎంతమంది అర్హులైనవారు ఉన్నారని వారు డాటా ఇవ్వకపోవడం దురదృష్టకరం . చాలామంది ఎలిజిబుల్ విద్యార్థులు, స్కాలర్‌షిప్స్ రానివారు మన రాష్ట్రంలో వున్నారు . కాబట్టి మంత్రిగారు దీనిని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను . స్కాలర్‌షిప్స్ రీఇంబర్స్‌మెంట్ కావడంలేదు . దీనిని ఎప్పటిలోగా చేస్తారు ? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను . రామంతాపూర్ పబ్లిక్ స్కూల్‌లో ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు స్కాలర్‌షిప్స్ రీ ఇంబర్స్ కానందుకు స్కూలు నుండి తొలగించబడ్డారు . ఇది ప్రభుత్వదృష్టికి వచ్చిందా లేదా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను . వారు చెప్పినదాని ప్రకారం ఇప్పటివరకు స్కాలర్‌షిప్స్ చాలా మీగర్‌గా ఉంది . దీనిని పెంచే ప్రతిపాదన ఉందా తెలియజేయాలని కోరుతున్నాను . కాంగ్రెసు ప్రభుత్వంలో బోర్డర్లకు, నాన్ బోర్డర్లకు చెక్కుల ద్వారా స్కాలర్‌షిప్స్ ఇచ్చే ప్రక్రియ ప్రారంభించారు . చాలామంది హాస్టల్ వసతి ఉపయోగించుకోకుండా, ఇంటివద్దనే ఉండి చదువుకునే వారికి చెక్ ప్రక్రియ ద్వారా స్కాలర్‌షిప్ ఇచ్చే విషయాన్ని తప్పకుండా పరగణనలోకి తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను . గౌరవ మంత్రిగారు రు 597 కోట్లు సాంఘిక సంక్షేమం మీద ఖర్చుచేస్తున్నామని చెబుతున్నారు . కరీంనగర్ జిల్లా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ చూస్తున్నాము . చాలావరకు కరప్షన్ , ఫ్రాడ్ dishonesty. It is not the amount that we spent, but how effectively and qualitatively are we spending is most important. Rs, 597 crores is not a small amount దీనిని పరిగణనలోకి తీసుకుని సభాముఖంగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు ఎంతో కొంత సేవ చేయాలనే తపన ఉన్నవారు కాబట్టి అనేక లెక్కలు చెప్పారు కాబట్టి ఒక్క నిముషంలో కొన్ని క్లారిఫికేషన్లు అడుగుతాను . 200, 400, 300 ఎన్‌హ్యాన్స్ చేశామని అన్నారు . గత సంవత్సరం ఎస్‌సి విద్యార్థులు 1 లక్ష 90 వేల మంది అప్లయి చేసుకున్నారు . ఈ సంవత్సరం 2 లక్షల 10 వేల మంది అప్లయి చేసుకున్నా బడ్జెట్ మాత్రం రు 69 .17 కోట్లు కేటాయించి గత సంవత్సరం రు 68 . 44 కోట్లు ఖర్చుచేశాము . సంవత్సరం రు 62 .51 కోట్లు బడ్జెట్‌లో ఎలొకేషన్ ఉంది . జనం ఎక్కువ అయ్యారు . ఎస్‌టి విద్యార్థులు గత సంవత్సరం 53 వేల మంది , ఈ సంవత్సరం కూడా 53 వేల మంది ఉన్నారు . వారికి రు 53 కోట్లు కావాలి . ఈ సంవత్సరం బడ్జెట్ ఎలొకేషన్‌లో ఇచ్చింది రు 18 కోట్లు అని నాకు అనిపిస్తుంది . ఈ పరిస్థితిని ఎట్లా అధిగమిస్తారు ? పిండి లేకుండా రొట్టెలు చేద్దామని ఆలోచిస్తున్నారా ? లేక అదనంగా కేటాయింపులు చేస్తారా ? దీనిని క్లారిఫై చేయండి . గత సంవత్సరం రెసిడెన్షియల్ స్కూల్స్‌కు 40 శాతం కోత విధించాము . దీనివలన ఎంసెట్ పరీక్షల బెనిఫిట్స్ కూడా విద్యార్థులకు తగ్గించడం వలన నష్టం జరిగింది . ఈ విషయాన్ని ఏ రకంగా ఆలోచిస్తున్నారో ఒకసారి చెప్పాలి . మంత్రిగారు

స్పోర్టివ్‌గా తీసుకుని ఎఫెక్టివ్‌గా పనిచేయాలి . దళితజాతి అవమాన పడే పరిస్థితి ఏమిటంటే, విశాఖపట్టణం అరకు ఏజెన్సీ ఏరియా సోమలగూడెం ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ బాలికలు గర్భవతులయ్యారు . ఇవన్నీ పత్రికలలో వచ్చాయి . నేను చెప్పింది ఇంకొకరు చెప్పింది కాదు . కడప జిల్లా రైల్వేకోడూరు హాస్టలులో బాలిక గర్భవతి అయింది , కాస్మెటిక్ చార్జీలు ఇవ్వనందున చాలా ఇబ్బంది పడుతున్నారు . మీరు చెప్పింది నేను తప్పు పట్టదలచలేదు . నాకు తెలిసినంతవరకు చాలా ఎఫిషియెంట్‌గా పనిచేయాలనే తపన ఉన్న మంత్రిగారు దీనికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు ? ఆలోచించండి . నేను నా జిల్లాకు సంబంధించి నల్గొండ బిసి స్కాలర్‌షిప్స్ అనుభవంతో చెబుతున్నాను . వారికి డబ్బు బ్యాంకు చెక్కుల ద్వారా ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నాము . మీరు కొన్ని పేర్లు చదివారు కాబట్టి చెప్పాల్సి వచ్చింది . ఎం ఆర్ వో ఐడెంటిఫికేషన్ తో బ్యాంకు చెక్ ద్వారా ఇవ్వండి . కర్చ్ చేశారు అన్నప్పుడు ఏదో వారిపై చర్య తీసుకుని వదిలివేస్తారు . ప్రభుత్వం సొమ్ము నాలుకమీద పెట్టుకోగానే అది స్వీట్ లాంటిది . మింగకుండా వుంటే ఆనెస్ట్‌గా ఉంటారు . నాలుకమీద పెట్టుకోకుండా ఉండాలంటే మన విధానాలు కూడా అందుకు తగినవిధంగా ఉండాలి . త్రూ చెక్ ఇవ్వండి . మైనర్ అయితే గార్డియన్ పేరుతో ఇవ్వండి . ఆ విధంగా చేయకపోతే చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకుంటే ఏమి ప్రయోజనం ? ఈ విషయం ఆలోచించాలని తమరిద్వారా మనవిచేస్తున్నాను .

మ. 1.30

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్ : అధ్యక్షా, సోదరులు శ్రీధర్‌బాబుగారు చెప్పినట్లు బడ్జెట్‌లో ఆ విషయం ప్రస్తావన చేసారు. డిఫరెంట్ హెడ్స్ క్రింద రు.597.87 కోట్లు ఇవ్వడం మాత్రమే కాకుండా స్పెషల్ ప్యాకేజెస్ క్రింద రు.77.00 కోట్లు కేటాయిస్తూ, ఆ రు.77.00 కోట్లలో కూడా 3 రోజుల క్రిందట ఫైనాన్స్ మినిస్టర్‌గారితో, సి.ఎం.గారితో మీటింగ్ పెట్టి, అందులొ రు.35.00 కోట్లను ఆల్‌రెడీ రిలీజ్ చేయడం జరిగిందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదే విధంగా వారు సంఖ్య గురించి అడిగారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో వున్న బోర్డర్లు 2.36 లక్షల మంది. 230 రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో 1.00 లక్ష మంది పిల్లలు వున్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు 4.20 లక్షల మంది పొందుతుంటే, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు 2,17,212 మంది పొందడం జరుగుతోందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

నరసింహయ్య గారు సాంఘిక సంక్షేమం కంటె గిరిజన సంక్షేమం, బి.సి. సంక్షేమం గురించే ఎక్కువగా ప్రస్తావించారు. I am strictly confined to Social Welfare...... అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

విశాఖపట్నంలో ఒక గిరిజన స్త్రీ అత్యాచారానికి గురైన సంఘటన గురించి కూడా వారు ప్రస్తావించారు. ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్ ఆన్ ఎస్.సి. అండ్ ఎస్.టి. చట్టం క్రింద దోషులపై చర్య తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా ఎక్కడైనా అవకతవకలు జరిగితే వాటి అన్నిటి మీదా ప్రాంప్ట్‌గా యాక్షన్ తీసుకోవడమే కాకుండా కఠినంగా శిక్షించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

CHAIRMAN : Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow.

( The House then adjourned at 1-38 PM to meet again at 8-30 AM on Saturday, the 22nd of December 2001)